తెలుగు సాహిత్యంపై చెరగని సంతకం శ్రీశ్రీ కవిత్వం

- 'మహాప్రస్థానం' వార్షిక సభలో వక్తలు

2

PRAJASAKTI Regd.No. 15795/68 సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 31 | విజయవాడ, సోమవారం 1 సెప్టెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Monday 1 September 2025 | Rs

హాకీలో ఇండియా ముందంజ

- 3-2తో జపాన్‌పై గెలుపు

8

చైనాలోని తియాంజిన్‌లో నిర్వహించిన ఎస్‌సిఒ సమ్మిట్ - 2025కు హాజరైన నరేంద్ర మోడీ, జిన్‌పింగ్, పుతిన్ ఇతర దేశాధినేతలు

శాంతి, అభివృద్ధికి దోహదం

ఎస్‌సిఒ సమావేశంలో జిన్‌పింగ్

తియాంజిన్ : ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, వివిధ దేశాల అభివృద్ధిని పెంపొందించేందుకు షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) గురుతర బాధ్యతలను నెరవేరుస్తుందని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలో అనిశ్చితి, వేగవంతమైన మార్పులు పెరుగుతున్న నేపథ్యంలో ఎస్‌సిఒ పాత్ర మరింత పెరిగిందని చెప్పారు. చైనాలోని ఓడరేవు నగరమైన తియాంజిన్‌లో ఆదివారం ప్రారంభమైన ఎస్‌సిఒ సమ్మిట్ 2025 సోమవారం వరకూ రెండురోజులపాటు కొనసాగనుంది. ఇక్కడికి వచ్చిన ప్రపంచ దేశాల అతిథులను స్వాగతిస్తూ, ఆదివారం నిర్వహించిన విందు సమావేశంలో జిన్‌పింగ్ మాట్లాడారు. అన్ని పక్షాల సమిష్టి ప్రయత్నాలతో, కృషితో ఈ శిఖరాగ్ర సమావేశం సంపూర్ణంగా విజయవంతమవుతుందని చెప్పారు. ఎస్‌సిఒ కచ్చితంగా మరింత ఎక్కువ పాత్రను పోషిస్తుందని, గొప్ప పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్లోబల్ సౌత్ శక్తిసామర్థ్యాలను ఐక్యం చేయడంలో, మానవ నాగరికత మరింత పురోగతికి దోహదపడటంలో గణనీయమైన కృషి చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సదస్సులో ప్రధాని నరేంద్రమోడీ వివిధ దేశాల అధినేతలతో సమావేశమయ్యారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తోపాటు వియత్నాం ప్రధాని పామ్ మిన్హ్ చిన్హ్‌తోపాటు మయన్మార్ జనరల్, లావోస్ పిడిఆర్ అధ్యక్షుడు, తుర్క్‌మెనిస్థన్ అధ్యక్షుడు, ఆర్మేనియన్ ప్రధాని, కజకిస్థాన్, తజకిస్తాన్, బెలారస్ అధ్యక్షులతోపాటు, మాల్దీవులు, ఈజిప్టు ప్రధాన మంత్రులతో వివిధ అంశాలపై చర్చలు జరిపారు.

ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాం

- జిన్‌పింగ్‌తో మోడీ

తియాంజిన్ : పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా చైనాతో సంబంధాలను పెంచుకునేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉన్నదని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) నేతల సదస్సుకు ముందు ఆయన ఆదివారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. కజన్‌లో గత సంవత్సరం జరిగిన సమావేశంలో ఫలప్రదమైన చర్చలు జరిపామని, ద్వైపాక్షిక సంబంధాలకు అవి సానుకూల దిశను అందించాయని జిన్‌పింగ్‌కు తెలిపారు. మోడీ అభిప్రాయంతో జిన్‌పింగ్ ఏకీభవించారు. 'గత సంవత్సరం కజన్‌లో విజయవంతంగా జరిగిన సమావేశం కారణంగా భారత్ - చైనా సంబంధాలు పున్నప్రారంభమయ్యాయి. రెండు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి, సహకారం కొనసాగుతు న్నాయి' అని ఆయన చెప్పారు. గత సంవత్సరం అక్టోబర్ 23న కజన్‌లో జరిగిన బ్రిక్స్ నేతల సదస్సు మిగతా 7లో

భారత్ - చైనా సంబంధాల పురోగతిని స్వాగతిస్తున్నాం

- ఎంఎ బేబీ

న్యూఢిల్లీ : భారతదేశం, చైనా మధ్య సంబంధాలలో పురోగతిని స్వాగతిస్తున్నట్లు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన ఆదివారం పోస్టు చేశారు. భారతదేశం-చైనా సంబంధాలలో పురోగతిని, సరిహద్దు నిర్వహణపై ఒప్పందాలు చేసుకోవడాన్ని, కైలాష్ మానస సరోవర్ యాత్ర పున్నప్రారంభం, ఇరుదేశాల మధ్య నేరుగా విమానాల రాకపోకలు ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమై 75వ వార్షికోత్సవం చేసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంలో ప్రపంచంలోని అత్యంత జనాభా కలిగిన రెండు దేశాలు, పురాతన నాగరికతల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, సహకారాన్ని బలోపేతం చేసుకోవడం చాలా సానుకూల పరిణామమని తెలిపారు. మన భవిష్యత్తు పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంపై నిర్మించబడాలని ఇరువైపులా పునరుద్ఘాటించడం ముఖ్యమైన అంశమని వివరించారు. గ్లోబల్ సౌత్‌లో కీలక సభ్యులుగా భారతదేశం, చైనా, బహుపాక్షికతను నిలబెట్టడానికి, సామ్రాజ్యవాద ఒత్తిళ్లను నిరోధించడానికి, బహుళ ధ్రువ ప్రపంచ క్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి చారిత్రాత్మక బాధ్యతను కలిగి ఉన్నాయని గుర్తు చేశారు. ఇరు దేశాల మధ్య సంఘీభావాన్ని బలోపేతం చేయడం మన ప్రజల శ్రేయస్సుకు మాత్రమే కాకుండా, మొత్తం మానవాళి శాంతికి, పురోగతికి కూడా ఉపకరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రతిపాదనల వద్దే ఆగిన 'బుడమేరు'

- తాత్కాలిక పనులతో సరి
- విజయవాడ వరద విలయానికి ఏడాది
- బాధితులకు నేటికీ దక్కని పరిహారం

ఎన్‌టిఆర్ జిల్లా కొండపల్లి సమీపాన వెలగలేరు రెగ్యులేటర్ వద్ద జరుగుతున్న మరమ్మతు పనులు (ఫైల్)

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బుడమేరు వరదతో విజయవాడ మునిగి నేటికి ఏడాది పూర్తయింది. మునిగిన ప్రజలూ, ఇళ్లూ యథాతథం. ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కనిపించడం లేదు. బుడమేరు ఛానలైజ్ అవలేదు. నష్టపోయినవారిలో చాలామందికి ఇప్పటికీ పరిహారం అందలేదు. శాశ్వత పరిష్కారం చేస్తామని చెప్పిన మంత్రులూ వరద గురించి మాట్లాడటం లేదు. ఆ సమయంలో పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేంద్రం నుండి రావాల్సిన నిధులు వీలైనంత త్వరగా ఇప్పిస్తామని, సాయం చేస్తామనీ ప్రకటించారు. ఏడాది అయ్యింది. రూపాయి రాలేదు. పరిశీలనకు అధికారులతో ఒక కమిటీ, మంత్రులతో వేరొక కమిటీ వేశారు. వాటి నివేదికలు కూడా బయటకు రాలేదు. చేసిందేమిటో ప్రభుత్వమూ చెప్పలేదు. ముంపు జరిగినంతకాలం ముఖ్యమంత్రి విజయవాడలోనే బస ఏర్పాటు చేసుకుని ప్రతిరోజూ బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. నిరంతరం సమీక్షించారు. ముంపునకు కారణాలు తెలుసుకుని భవిష్యత్‌లో తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. మంత్రి నారాయణ నగరంలో తిరిగితే, నిమ్మల రామానాయుడు బుడమేరు గండిని పూడ్చే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. 'ఆపరేషన్ బుడమేరు' అంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగించారు. కానీ ఏడాది తర్వాత చూస్తే..తాత్కాలిక పనులు మినహా శాశ్వత పరిష్కారానికి చేపట్టిన చర్యలు ఏమీ లేవని బాధితులు వాపోతున్నారు.

గండ్లు తాత్కాలికంగా పూడ్చాం

ఆపరేషన్ బుడమేరులో భాగంగా ఇప్పటి వరకు జరిగిన పనులు గురించి అధికారులను ఆరా తీయగా..కేవలం గండ్లను మాత్రమే తాత్కాలికంగా పూడ్చివేసినట్లు తెలిపారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ (బిడిసి)లో మైలవరం నుంచి రెగ్యులేటర్ వరకు 72 గండ్లు పడ్డాయని, వీటిని తాత్కాలికంగా పూడ్చామని జలవనరుల శాఖ విజయవాడ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఆర్ మోహన్‌రావు మీడియాకు తెలిపారు. కాగా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు టెండర్లను పిలిచామని, త్వరలోనే పూర్తిస్థాయి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఆపరేషన్ బుడమేరకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డిపిఆర్)ను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి తమ శాఖ అందజేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా మూడు ప్రతిపాదనలు పంపామన్నారు. వాటిలో ఒకటి..వెలగలేరు రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు అండర్ టన్నెల్ వరకు కొత్తగా బుడమేరు ఛానల్ నిర్మించాలని, దీనివల్ల వరద నీళ్లు విజయవాడలోకి రాకుండా ఉంటుందన్నారు. ఇందుకోసం భూసేకరణకు రూ.3,289 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. రెండోది..ఎనికేపాడు అండర్ టన్నెల్ నుంచి కొల్లేరు వరకు ఆ తర్వాత ఉప్పుటేరు మీదుగా సముద్రం వైపు ప్రస్తుతమున్న బుడమేరు డ్రైన్‌ను మరింత విస్తరించి పటిష్టం మిగతా 7లో

ప్రజాగ్రహానికి దిగొచ్చిన ఇండోనేషియా సర్కారు

జకార్తా : ఇండోనేషియా ప్రభుత్వం ప్రజాగ్రహానికి దిగొచ్చింది. పేదల సంక్షేమానికి కోత పెడుతూ.. పార్లమెంట్ సభ్యులకు అధిక జీతాలు, ఇంటి అద్దెలు పెంచడంపై దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు పెల్లుబుకుతున్నాయి. ఆదివారం ఆర్థిక మంత్రి ముల్యాని ఇంద్రావతి ఇంటిని కొందరు ఆందోళనకారులు లూటీ చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీల వేతనాల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ఇండోనేషియా అధ్యక్షులు ప్రబొవో సుబియాంతో ప్రకటించారు. దేశంలో పరిస్థితుల రీత్యా చైనా పర్యటనను రద్దు చేసుకున్నట్లు ప్రకటించారు.

ఆగ్నేయాసియా దేశాల్లో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన దేశం ఇండోనేషియా. గత అక్టోబర్‌లో అధికారం చేపట్టిన ప్రబోవో సబియాంటో ఆర్థికవ్యవస్థ కుదేలైందని ప్రకటించారు. పేదల సంక్షేమానికి కోత పెడుతూ.. మరోవైపు 580 మంది ఎంపీల గృహ అలవెన్సులను రూ.35 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఎంపీల నెలవారీ జీతం రూ.కోటికి ఇది అదనం. దీంతో ఆగస్టు 25 నుంచి దేశవ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. ఈ నిరసనల నేపథ్యంలో జరిగిన ఘర్షణల్లో ఐదుగురు మృతి చెందారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం దిగొచ్చి అలవెన్సుల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు

- తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ఆమోదం



ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలోని మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధించిన సీలింగ్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వీలుగా మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టాలను సవరిస్తూ తీసుకొచ్చిన బిల్లులను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆదివారం అసెంబ్లీ ప్రారంభం కాగానే శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పీకర్ అనుమతితో సంబంధిత బిల్లులను సభలో ప్రవేశ పెట్టారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు రాజకీయంగా తగిన న్యాయం చేయాల్సి ఉందని, బిల్లులకు ఆమోదం తెలపాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్లపై బిజెపి తమ వైఖరిని స్పష్టం చేయాలని శ్రీధర్‌బాబు కోరారు. బిఆర్ఎస్ సభ్యులు గంగుల కమలాకర్ మాట్లాడుతూ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్లను పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ విద్య, ఉద్యోగ అవకాశాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం గవర్నర్ ఆమోదం కోసం పంపిన రెండు బిల్లులను గత ఐదు నెలలుగా తొక్కిపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను కూడా గవర్నర్... రాష్ట్రపతి పరిశీలనకు పంపారన్నారు. ఈ విషయంలో ప్రధాని మోడీని కలిసేందుకు ఐదుసార్లు అపాయింట్‌మెంట్ అడిగినా ఇవ్వలేదని, గత్యంతరంలేక ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ విషయంలో తమకు బిఆర్ఎస్ ఎంపిలు మద్దతివ్వలేదని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం స్పష్టం చేశారు.

భయపెడుతున్న గోదావరి

- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- ముంపులో పోలవరం నిర్వాసిత గ్రామాలు
- గుట్టలపైకి, పునరావాస కేంద్రాలకు బాధితుల పరుగులు

ముంపులో ఉన్న అల్లూరి జిల్లా విఆర్.పురం మండలం శ్రీరామగిరి గ్రామం

ప్రజాశక్తి- యంత్రాంగం

గోదావరి వరద ఉధృతి మరింత పెరిగింది. ఎగువన కురుస్తున్న వర్షాలు, ప్రాజెక్టుల గేట్లు ఎత్తి కిందికి విడుదల చేస్తుండడంతో శనివారం అర్ధరాత్రి భద్రాచలం వద్ద 47.50 అడుగులు ఉన్న నీటిమట్టం ఆదివారం ఉదయం పది గంటలకు 48 అడుగులకు చేరుకోవడంతో అధికారులు 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాత్రి ఎనిమిది గంటలకు 48.10 అడుగులకు చేరుకుంది. వరద పెరుగుతుండడంతో పోలవరం ముంపు మండలాల ప్రజలు మరింత వణుకుతున్నారు. పలు గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలిపోయారు. ప్రభుత్వ సహాయక చర్యలు తూతూమంత్రంగా ఉన్నాయని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లూరి జిల్లా విఆర్.పురం, ఎటపాక, కూనవరం మండలాల్లోని పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. విఆర్.పురం మండలం శ్రీరామగిరి, వడ్డిగూడెం, వడ్డిగూడెం కాలనీ, జీడిగుప్ప, కల్తునూరు, పోచారం, ఇప్పూరు, కొటారుగొమ్ము, కొల్లూరు, తుమ్మిలేరు గ్రామాల్లోకి వరద నీరు చేరడంతో ఆయా గ్రామాల్లోని వారు ఎత్తైన గుట్టలపైకి, పునరావాస కేంద్రాలకు చేరుకున్నారు. కొంతమంది మండల కేంద్రమైన రేఖపల్లిలో తాత్కాలికంగా అద్దెకు ఇళ్లు తీసుకుని ఉంటున్నారు. గోదావరి, శబరి బ్యాక్ వాటర్‌తో రామవరం వాసులు భీతిల్లుతున్నారు. కూనవరం మండలం మురుమూరు వద్ద ప్రధాన రహదారిపైకి నీళ్లు రావడంతో భద్రాచలానికి రాకపోకలు బంద్ అయ్యాయి. ఉదయ భాస్కర్ కాలనీవాసులు పునరావాస కేంద్రాలకు వెళ్లిపోయారు. ఎటపాక మండలం మురుమూరు-వీరాయిగూడెం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై వరద నీరు చేరింది. రెండు రోజులుగా బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నామని, అధికారులు తమవైపు కన్నెత్తి మిగతా 7లో

వినాయక విగ్రహ ఊరేగింపుల్లో విషాదం

- వేర్వేరు ఘటనల్లో ఆరుగురు మృతి

ప్రజాశక్తి- యంత్రాంగం

వినాయక విగ్రహ ఊరేగింపుల్లో అపశృతులు చోటుచేసుకున్నాయి. వేర్వేరు ఘటనల్లో ఆరుగురు మృతి చెందారు. ఆదివారం రాత్రి చోటు చేసుకున్న ఈ విషాద ఘటనకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం... పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం తూర్పుతాళ్లు గ్రామంలోని ఈవనవారి మెరక ఏరియాలో ఆదివారం వినాయక విగ్రహం నిమజ్జనంలో భాగంగా ట్రాక్టర్‌పై విగ్రహాన్ని ఎక్కించి గ్రామంలో ఊరేగింపు కోసం సిద్ధం చేశారు. ట్రాక్టర్ ఎదురుగా సుమారు 20 మంది యువకులు, బాలురు డ్యాన్స్ చేస్తున్నారు. ట్రాక్టర్ అదుపుతప్పి వారిపైకి దూసుకెళ్లింది. రెప్పపాటులో జరిగిన ఈ దుర్ఘటనలో తిరుమల నరసింహమూర్తి (35), గురుజు మురళి (38), కడియం దినేష్ (9), ఈవన సూర్యనారాయణ (58) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు నరసాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కలెక్టర్ నాగరాణి నరసాపురం ప్రభుత్వాస్పత్రికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం చింతలవీధి జాతీయ రహదారిలో వినాయక నిమజ్జన ర్యాలీగా తీసుకెళ్తున్నారు. ఈ సమయంలో వస్తున్న స్కార్పియో వాహనం అదుపుతప్పి ఈ ర్యాలీపైకి తీసుకెళ్లింది. దీంతో, ర్యాలీలో ఉన్న ఆర్‌టిసి రిటైర్డ్ డ్రైవర్ సీతారాం, జి.కొండబాబు మృతి చెందారు. నలుగురు గాయపడ్డారు. వారిలో కె.విశ్వ, వి.దాలమ్మ పరిస్థితి విషమంగా ఉంది. వారిని జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ముఖ్యమంత్రి విచారం

ఈ విషాద ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంతోషంగా వేడుకలు జరుపుకుంటున్న వారు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. కాగా, ఈ ఘటనలపై వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఇఒఐలు రద్దు చేయండి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ మహాధర్నా
- ఉపాధి రక్షణ కోసం ఉద్యమం

మహాధర్నాలో మాట్లాడుతున్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి- ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో విభాగాలను ప్రైవేటుకు అప్పగించేందుకు యాజమాన్యం ప్రకటించిన ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ (ఇఒఐ)ను తక్షణం రద్దు చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ప్లాంట్‌లో ఉపాధి రక్షణకు ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ప్లాంట్‌ను ప్రైవేటీకరించేందుకు జరుగుతున్న కుట్రలను వ్యతిరేకిస్తూ పోరాట కమిటీ ఆధ్వర్యాన ఆదివారం కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ముఖద్వారం వద్ద మహాధర్నా నిర్వహించారు. పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ చరిత్ర పోరాటాలతో ముడిపడి ఉందని వివరించారు. పోరాట ఫలితంగానే నేడు దేశవ్యాప్తంగా పాలక, ప్రతిపక్ష నాయకులు ఈ ఉద్యమాన్ని గౌరవిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తు తరాలకు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అందించాలని వేలాది మంది కార్మికులు పోరాడుతుంటే, దీనిని కించపరుస్తూ కొందరు రాజకీయ నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. అలాంటి వారికి ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం, ఉక్కు యాజమాన్యం ప్రకటించిన ఇఒఐలను రద్దు చేయకపోతే ఉపాధి కోల్పోతున్న వారి ఆగ్రహాన్ని చవిచూడక తప్పదన్నారు. ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోయిందని కొందరు రాజకీయ నాయకులు చెబుతున్నారని, పార్లమెంట్‌లో నాలుగేళ్లుగా అడిగిన ప్రశ్నల సమయంలో ఒక్కసారైనా స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయబోమని కేంద్రం చెప్పిందా? అని ప్రశ్నించారు. అలాంటప్పుడు ప్లాంట్ ప్రైవేటుపరం జరగబోదని వారెలా చెబుతారని నిలదీశారు. వందల డిగ్రీల వేడిలో పనిచేస్తోన్న కార్మికులపై మరింత పని భారాన్ని పెంచుతూ ఉక్కు యాజమాన్యం చేపడుతున్న చర్యలు ప్రమాదకరమన్నారు. పెద్ద సంఖ్యలో కార్మికులను తొలగించడం దారుణమని తెలిపారు. కార్మికులకు ప్రతి నెలా పూర్తి జీతాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని టిడిపి, జనసేన నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన వాగ్దానాన్ని నేడు మిగతా 7లో

'ట్రంప్' భారాలతో ఆక్వా కుదేలు

- ఎకరాకు రూ.40 వేల వరకూ నష్టం

3

అందుబాటులో యూరియా

- 1.09 లక్షల మెట్రిక్ టన్నులు రాక
- వ్యవసాయశాఖ డైరెక్టర్

2

ఆస్ట్రేలియా ప్రభుత్వ స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌కు లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆహ్వానం పంపింది. ఆ దేశ ప్రభుత్వం నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని ప్రత్యేక ఆహ్వానం పంపినట్లు లోకేష్ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారని పేర్కొంది. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ద్వారా ఆస్ట్రేలియాలోని కీలక రాజకీయ నేతలు, విద్యారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, ప్రవాస భారతీయులతో సమావేశమయ్యే అవకాశం ఏర్పడుతుందని తెలిపింది. తద్వారా ఎపి అభివృద్ధి ప్రాధాన్యతలు, ముఖ్యంగా విద్యారంగం, నైపుణ్యాలు, పెట్టుబడులు, ఆక్వా కల్చర్, మౌలిక వసతులపై ఆస్ట్రేలియాతో చర్చించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుందని వెల్లడించింది.

ఎన్‌డిఎ అభ్యర్థికే మా మద్దతు

- వైఎస్ జగన్ స్పష్టీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ మద్దతు ఎన్‌డిఎ అభ్యర్థికేనని వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇండియా బ్లాక్ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఫోన్ చేసి ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని కోరినట్లు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇండియా బ్లాక్ అభ్యర్థి ప్రకటనకు ముందే ఎన్‌డిఎ నేతలు తమతో మాట్లాడారని, వారికి మాట ఇచ్చినట్లు సుదర్శన్‌రెడ్డికి జగన్ తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

అటవీ దళాధిపతిగా చలపతిరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర నూతన ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ (అటవీ దళాల అధిపతి)గా పివి చలపతిరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇందుకు సంబంధించిన జిఓ 1595ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదివారం విడుదల చేశారు. చలపతిరావు ప్రస్తుతం అటవీశాఖలో ఉత్పత్తి విభాగం, ఎర్రచందనం పిసిసిఎఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం అటవీ దళాల అధిపతిగా పనిచేస్తున్న అజయ్ నాయక్ ఉద్యోగ విరమణ పొందారు.

పవర్ ప్రాజెక్టు టన్నెల్స్‌లో వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండచరియలు

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో ధౌలిగంగా పవర్ ప్రాజెక్టుకు చెందిన రెండు టన్నల్స్‌పై కొండచరియలు విరిగిపడ్డంతో 19 మంది కార్మికులు కొన్ని గంటలపాటు చిక్కుకునిపోయారు. ఉత్తరాఖండ్‌లోని పిథోర్‌గఢ్ జిల్లాలోని ధార్చులాకు సమీపంలోని ఎలగాఢ్ ప్రాంతంలో ఈ హైడ్రో పవర్ ప్రాజెక్టు ఉంది. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు సాధారణ, ఎమెర్జెన్సీ టనెల్స్‌పై ఆదివారం కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఈ సొరంగాల్లోని పవర్ హౌస్‌లోని పని చేస్తున్న 19 మంది నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి) కార్మికులు చిక్కుకున్నారు. ముందుగా వీరిలో ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకుని వచ్చారు. తరువాత మిగిలిన వారిని కూడా తీసుకొచ్చారు. పవర్ హౌస్ నుంచి ఒక మనిషి కదలికలకు వీలుగా ఉన్న వెంటిలేషన్ షాఫ్ట్ ద్వారా బయటకు తెచ్చినట్లు పోలీస్ సూపరింటెండెంట్ రేఖా యాదవ్ తెలిపారు.

భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్‌లో వివిధ ప్రాంతాల్లో ఆదివారం కొండచరియలు విరిగిపడ్డాయి. చమోలి జిల్లాలోని బద్రీనాథ్ హైవేపైనే ఐదు చోట్ల కొండచరియలు పడి ట్రాఫిక్ నిలిచిపోయింది. అలాగే ఇదే జిల్లాలోని తమక్ నాలా ప్రాంతం వద్ద జ్యోతిర్మఠ్-మలారి హైవేపై ఒక వంతెన కొట్టుకునిపోయింది.

లౌకికతత్వం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి - నెల్లూరు

సభలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి 'విఠపు'

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలో పొందుపరచిన లౌకికతత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ నియంతృత్వం వైపు అడుగులేస్తోందని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న సెక్యులరిజాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు రాజకీయాలకతీతంగా అన్ని సంస్థలు, ప్రజా సంఘాలు మేధావులు ఐక్యం కావాలని పేర్కొన్నారు. నెల్లూరులోని డాక్టరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం రాజకీయ పార్టీలకతీతంగా 'లౌకిక ప్రజాతంత్ర వేదిక' ఆధ్వర్యాన సభ నిర్వహించారు. సభకు డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రజా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కులాలు మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడి స్వాతంత్రాన్ని సంపాదించుకున్నారని, ఆ స్వాతంత్రోద్యమ వారసత్వాన్ని బిజెపి కాలరాస్తోందని వివరించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తిలోదకాలిచ్చి మనువాద రాజ్యాంగాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగల నాగేంద్రసాయి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.రాంబాబు హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సభలో విశ్రాంత తహశీల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె.పరంధామయ్య, చలనం సామాజిక సంస్థ కార్యదర్శి చింతల జాషువా, రిటైర్డ్ పంచాయతీరాజ్ ఉద్యోగి ఎం.కృష్ణారావు, సంఘమిత్ర స్కూల్ కరస్పాండెంట్ కె.రవీంద్రారెడ్డి, ఐలు జిల్లా అధ్యక్షులు ఎస్.అంకయ్య, చైతన్య జ్యోతి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి విరగనబోయిన శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.

స్టీరింగ్ కమిటీ ఏర్పాటు

సభ అనంతరం విఠపు బాలసుబ్రమణ్యం కన్వీనర్‌గా 20 మందితో లౌకిక ప్రజాతంత్ర వేదిక తాత్కాలిక కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రజాసంఘాల నాయకులు ఎం.మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు, శంకర కిషోర్, ఎల్లంకి వెంకటేశ్వర్లు, ఆలూరు తిరుపాలు, మాదాల వెంకటకృష్ణ, రిటైర్డ్ కార్మిక శాఖ అధికారి డాక్టర్ రాచపాలెం రఘు, డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు, కె.జయరామిరెడ్డి పాల్గొన్నారు.

వర్షాలతో పుంజుకున్న జల విద్యుదుత్పత్తి

- గరిష్టంగా వినియోగించాలి
- సమీక్షలో సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వర్షాలతో రాష్ట్రంలో జల విద్యుదుత్పత్తి పుంజుకుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు, ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి చేకూరితో కలిసి విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి జెన్‌కోపై వర్చువల్‌గా ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతానికి రోజుకు సుమారు 22 మిలియన్ యూనిట్లు (ఎంయు) ఉత్పత్తి అవుతున్న జలవిద్యుత్‌ను పూర్తిస్థాయిలో వినియోగిస్తే రోజువారీ 26 ఎంయుల వరకు చేరుకోవచ్చని తెలిపారు. దీనివల్ల మార్కెట్ కొనుగోళ్లపై ఆధారాన్ని తగ్గించడంతోపాటు నాణ్యమైన విద్యుత్ అందించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో సెప్టెంబరు నెలలో విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వర్షాకాలం కారణంగా లభిస్తున్న జల విద్యుదుత్పత్తిని గరిష్టంగా వినియోగించాలని చెప్పారు. వ్యవసాయం, పరిశ్రమ, గృహాలకు రాబోయే పండగల సీజన్‌లో అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్యాంకింగ్ ద్వారా నిల్వ ఉంచిన విద్యుత్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసం విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ రంగంలో సామర్థ్యం పెంచాలని, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, సబ్‌స్టేషన్లు ఎల్లప్పుడూ సజావుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దేశీయంగా తయారైన ఎనర్జీ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఇపిఎంఎస్) యాప్ అనే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను సోమవారం నుంచి ప్రయోగాత్మకంగా శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. తద్వారా తక్కువ ధరలతో విద్యుత్ కొనుగోళ్ల వ్యయాన్ని తగ్గించవచ్చని వెల్లడించారు. ఈ యాప్ విజయవంతమైతే విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఎపి ఎస్‌ఎల్‌డిసి డిమాండ్ అంచనా ప్రచారం సెప్టెంబర్ మొదటి వారంలో రోజువారీ విద్యుత్ అవసరం 210 నుంచి 225 ఎంయుల వరకు, పీక్ డిమాండ్ 10,200 నుంచి 10,500 మెగావాట్ల వరకు ఉండనుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఈ అవసరాలను తీర్చడానికి జెన్‌కోకు చెందిన జలవిద్యుత్, థర్మల్ విద్యుత్ కేంద్రాలు రోజుకు 100 ఎంయులకు పైగా కేంద్ర విద్యుదుత్పత్తి సంస్థలు 35-40 ఎంయుల వరకు, పునరుత్పాదక వనరులు 25-30 ఎంయుల వరకు ఉత్పత్తి చేస్తాయని తెలిపారు. దీనికి అదనంగా ఆగస్టులో నిల్వ (బ్యాంకు) చేసిన 326 ఎంయుల నిల్వను అవసరాల కోసం వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. మార్కెట్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు అవసరమైనంత మేరకు కొనుగోలు చేసుకోవచ్చని వెల్లడించారు. ఆగస్టు ముగిసే నాటికి జల విద్యుదుత్పత్తి 2 వేల మిలియన్ యూనిట్లు (ఎంయు) దాటిందని జెన్‌కో అధికారులు విజయానంద్‌కు వెల్లడించారు. గత దశాబ్ద కాలానికి పైగా ఉత్పత్తి చేసిన అత్యధిక స్థాయి రికార్డుగా నమోదైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డైరెక్టర్లు ఎకెవి భాస్కర్, జెవిరావు, ఎన్‌వి రమణమూర్తి, జెన్‌కో డైరెక్టర్లు ఎం సుజయ్‌కుమార్, పి అశోక్‌కుమార్ రెడ్డి, సిఇ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

63.61 లక్షల మందికి నేడు పెన్షన్ల పంపిణీ

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పథకంలో భాగంగా ఈ నెల ఒకటిన 63,61,380 మంది లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు, ఇందుకు రూ.2,746.52 కోట్లు విడుదల చేశామని గ్రామీణ పేదరిక నిర్మూలనశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా మంజూరైన 7,872 మంది స్పౌజ్ పెన్షన్ లబ్ధిదారులకు ఈ నెల నుంచి పెన్షన్ చెల్లిస్తామని, ఇందుకు రూ.3.15 కోట్లు విడుదల చేశామని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.32,143 కోట్లు బడ్జెట్ కేటాయించగా, ఇందులో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకూ రూ.16,366.80 కోట్లు విడుదలైనట్లు వెల్లడించారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల కోసం రూ.10 వేలకోట్లు మించి కేటాయించడం లేదన్నారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదారుల ఇంటి వద్దే పంపిణీ చేయడంతోపాటు జియో కో-ఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తామని పేర్కొన్నారు.

తెలుగు సాహిత్యంపై చెరగని సంతకం శ్రీశ్రీ కవిత్వం

- మహాప్రస్థానం వార్షిక సభలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

వ్యాసరచన విజేతలతో పాపినేని శివశంకర్, కెఎస్ లక్ష్మణరావు, సాహితీవేత్తలు

దోపిడీ, పీడలనలపై శ్రీశ్రీ తన కవిత్వం ద్వారా ధిక్కార స్వరం వినిపించాడని కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు. జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా బ్రాడీపేటలోని విజ్ఞాన కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన మహాప్రస్థానం 75వ వార్షికోత్సవ సభ శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా పాపినేని శివశంకర్ మాట్లాడుతూ సమానత్వపు పరిమళాలు గుబాళించేలా, మానవత్వం విరాజిల్లేలా మహాకవి శ్రీశ్రీ కవిత్వం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు. తెలుగు సాహిత్యంలో శ్రీశ్రీ కవిత్వానికి, ముఖ్యంగా మహాప్రస్థానానికి ప్రత్యేక స్థానం ఉందని వివరించారు. సమాజంలో నెలకొన్న పేదరికం, నిరుద్యోగం, ఆకలి వంటి సమస్యలపై అత్యంత ఆవేదనకు గురైన శ్రీశ్రీ తన కవిత్వపు బావుటాను ఎగుర వేశారని అన్నారు. 'మరో ప్రపంచం పిలిచింది', 'నేను సైతం ప్రపంచానికి సమిధనొక్కటి ఆహుతినిచ్చాను' అంటూ తన రచనా సంపుటాలతో ఆయన గర్జించారని గుర్తు చేశారు. తనదైన శైలిలో అభ్యుదయ భావనలను నింపి అత్యంత సులువైన, సున్నితమైన సాహిత్యంతో నవ సమాజపు నిర్మాణం వైపు కొత్త ఆశలు చిగురింపచేశారని పేర్కొన్నారు. విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఒక పక్క ఆయన కవిత్వం, వ్యాసాలు సాహిత్యాన్ని రంజింపచేయగా, మరో వైపు ఆయన సినీ సాహిత్యం ముఖ్యంగా అభ్యుదయ పాటలు సాహిత్య ప్రియుల్ని, ప్రేక్షకులను అలరించాయని వెల్లడించారు. ఆయన కవిత్వాన్ని యువత అధ్యయనం చేయాలని సూచించారు. 'శ్రీశ్రీ సాహిత్యం - నేటి ప్రాధాన్యత' అనే అంశంపై నగరంలోని వివిధ కళాశాలల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించి, విజేతలకు సభలో అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ బహుమతులను అందజేశారు. ఎంవిఎస్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు శ్రీశ్రీ మహా ప్రస్థానంలోని పలు స్ఫూర్తిదాయక కవితలు వినిపించారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల కమిటీ కన్వీనర్ ఎన్ భావన్నారాయణ, కాపు శ్రీనివాస్, ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, ఎం హనుమంతరావు, ఎల్ఎస్ భారవి, అవధానుల హరి, వివికె సురేష్, ఎం ఉదయ భాస్కర్, వి సదాశివరావు, జి వెంకట్రావు, కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనసేనతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

- మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

11 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో జనసేన పార్టీ, దాని అధినేత పవన్‌కల్యాణ్ వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని వైసిపి కృష్ణా జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన అవసరానికి అనుగుణంగా రాజకీయాల్లో స్టాండ్ మార్చే పవన్‌కల్యాణ్ ఐడియాలజీ ఆయన్ను నమ్మి పార్టీలో చేరిన వారికే అర్థం కావడం లేదన్నారు. లెఫ్టిజం, రైటిజం, సెంట్రలిజం అన్ని కలిపి పవనిజం అని పేర్కొన్నారు. 2017లో సుగాలి ప్రీతి హత్య జరిగితే, జగన్ ప్రభుత్వంలో ఆధారాలు ఎలా తారుమారు అవుతాయని ప్రశ్నించారు. ప్రధాని మోడీ, అమిత్ షా తనకు అత్యంత సన్నిహితులని చెప్పుకుంటున్న పవన్ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై వారిని ఎందుకు ఒప్పించడం లేదన్నారు. కేంద్రం ప్రత్యేక ప్యాకేజీలో భాగంగా ఇచ్చిన రూ.11,400 కోట్లు ఒక జేబులో నుంచి తీసి మరో జేబులో పెట్టుకున్న చందంగా ఉందన్నారు. స్టీల్ ప్లాంట్‌లో 14 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులుంటే, కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం 4 వేల మందికి ఉద్వాసన పలికిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

త్వరలో మరో 2 వేల మందిని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు స్టీల్ ప్లాంట్‌కు భూములిచ్చిన వారిలో ఉద్యోగాలు లభించని 8 వేల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు వారికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్లాంటుకు చెందిన కీలకమైన విభాగాల్లో 32 విభాగాల ప్రైవేటీకరణకు టెండర్లు ఆహ్వానించారని, ఇవి కూటమి ప్రభుత్వ నిర్ణయాలేనని ఆరోపించారు.

తిరుపతిలో కత్తిపోట్లు ..యువకుడు మృతి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ:

తిరుపతిలో యువకుల మధ్య చోటు చేసుకున్న గొడవ, ఓ వ్యక్తి ప్రాణాలను బలితీసుకుంది. వినాయక నిమజ్జనం ముందు రోజు శనివారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన నగరంలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు.. తిరుపతి నగరం కొర్లగుంటలో నివాసముంటున్న ఆటో డ్రైవర్ అశోక్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హేమంత్ మధ్య గత కొంతకాలంగా పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొర్లగుంట రోడ్డులో వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొని రోడ్డుపై ఒంటరిగా వస్తున్న అశోక్‌పై హేమంత్ ఆయన స్నేహితులు సుధాకర్, చందు (25) కత్తితో దాడి చేశారు. అప్రమత్తమైన అశోక్.. తనపై దాడికి పాల్పడిన వారి వద్ద నుంచి కత్తిని లాక్కొని వారిపై దాడికి దిగాడు. ఈ దాడిలో తీవ్ర కత్తిపోట్లకు గురైన చందు అక్కడికక్కడే మృతి చెందారు. హేమంత్, సుధాకర్‌కు గాయాలయ్యాయి. అశోక్ అక్కడి నుంచి పారిపోయాడు. గమనించిన స్థానికులు గాయాలపాలైన హేమంత్, సుధాకర్‌ను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆస్పపత్రికి తరలించి, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అశోక్, హేమంత్‌లకు మధ్య ఉన్న గొడవకి అసలు కారణం పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

'స్టీల్' ప్రైవేటీకరణపై ఉద్యమం ఉధృతం

- ఆమ్ ఆద్మీ పార్టీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కో-ఆర్డినేటర్ ఎన్ ఉమామహేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ కుట్రలో భాగస్వాములుగా ఉన్నాయని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని వైసిపి ప్రకటించడాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర సంపదను కార్పొరేట్లకు అప్పగించే ప్రభుత్వాల చర్యలను ప్రజలు ఆస్తులపై దాడిగా ఆప్ పరిగణిస్తుందని వెల్లడించారు.

ప్రమాదవశాత్తూ కాలువలో పడి హెడ్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం

సుబ్బారావు (ఫైల్)

బైక్‌పై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ ప్రమాదవశాత్తూ కాలువలో పడి మృతి చెందారు. ఈ ఘటన ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలంలో చోటు చేసుకుంది. జంగారెడ్డిగూడెం డిఎస్‌పి రవిచంద్ర తెలిపిన వివరాల ప్రకారం... బుట్టాయగూడెం మండలానికి చెందిన బుడుపుల సుబ్బారావు (55) జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలోని టి.నరసాపురం, తడికలపూడి మండలాల్లో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి టి.నర్సాపురం మండలంలోని మధ్యాహ్నపువారిగూడెం, అప్పలరాజుగూడెం ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు.

రాత్రి పది గంటల సమయంలో బైక్‌పై వెళ్తూ అప్పలరాజుగూడెం చిన్న వంతెన వద్ద ప్రవహించే ఎర్రకాలువ ఉధృతంగా ఉన్నట్లు అంచనా వేయలేకపోవడంతో ప్రమాదవశాత్తు ఆయన కాలువలో కొట్టుకుపోయారు. శుక్రవారం రాత్రి ఇంటికి రాకపోయేసరికి ఆయన కుమారుడు రాజ్‌కుమార్ శనివారం ఉదయం తడికలపూడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జంగారెడ్డిగూడెం డిఎస్‌పి ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి సుబ్బారావు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం జంగారెడ్డిగూడెం మండలం ఎ.పోలవరం ప్రాంతంలో సుబ్బారావు మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించి అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య పద్మమాలిని, కుమారుడు రాజ్‌కుమార్, కుమార్తె ఉన్నారు.

బుడమేరు ముంపు నివారణకు శాశ్వత చర్యలేవీ?

- ప్రభుత్వానికి సిహెచ్. బాబూరావు లేఖ

ప్రజాశక్తి - విజయవాడ

బుడమేరు ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని, ఇంకా సహాయం అందని బాధితులకు న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. బుడమేరు వరద బీభత్సానికి ఏడాది పూర్తైన సందర్భంగా బాధితుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ఓ లేఖ విడుదల చేశారు. 'అధికార సమాచారం ప్రకారం విజయవాడలో 63,174 ఇళ్లు, అదనంగా పై అంతస్తులోని 25,486 కుటుంబాలు నీట మునిగాయి. 179 సచివాలయాల పరిధిలో నగరంలోని 32 డివిజన్లు వరద ముంపునకు గురయ్యాయి. జిల్లాలో 19 మండలాల్లో 109 గ్రామాలపై వరద ప్రభావం పడింది. మొత్తం 6,54,473 మంది వరద ముంపునకు గురయ్యారు. 4,581 ఆటోలు, 44,285 మోటార్ సైకిల్ మునిగిపోయి, దెబ్బతిన్నాయి. దాదాపు ఏడు రోజుల నుండి పది రోజుల వరకు ఇళ్లలో నుండి నీరు పోలేదు. అధికార లెక్కలకు మించి రెట్టింపు నష్టం జరిగింది. సంవత్సరం గడిచినా శాశ్వత చర్యలు లేవు. వరద సహాయం అందరికీ అందలేదు అని పేర్కొన్నారు. వరద ముంపు నివారణకు ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది? బడ్జెట్‌లో నిధులు ఎంత కేటాయించారు? ఇప్పటికీ ఎంత ఖర్చు పెట్టారు? కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన రూ.6,880 కోట్లలో ఎంత నిధులు వచ్చాయి? అని ప్రశ్నించారు. ఈ ఏడాది మార్చి 18న శాసనసభలో మంత్రి ప్రకటించిన విధంగా ముంపు నివారణకు నిర్దేశించిన ప్రణాళిక ఎంతవరకు అమలైంది? 25 కిలోమీటర్ల పొడవున సమాంతరంగా మరొక కాలువ నిర్మించాలనే ప్రతిపాదనకు పరిపాలనాపరమైన అనుమతులిచ్చారా? టెండర్లు పిలిచారా? నిధులు కేటాయించారా? కృష్ణా నది తరహాలోనే బుడమేరుకు రక్షణ గోడలు (రిటైనింగ్ వాల్) నిర్మాణానికి అనుమతులిచ్చారా? అని ప్రశ్నించారు. వెలగలేరు రెగ్యులేటర్ సామర్థ్యం పెంపు ప్రతిపాదనలు ఏ దశలో ఉన్నాయి? కృష్ణా నదిలో కలిసే బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యం 15 వేల క్యూసెక్కుల నుండి 37,500 క్యూసెక్కులకు పెంపెంచేందుకు, వెలగలేరు రెగ్యులేటర్‌కు ఎగువున అదనంగా నాలుగు రిజర్వాయర్ల నిర్మాణానికి, ఎనికేపాడు అండర్ టన్నెల్ వద్ద సామర్థ్యం పెంచడానికి, కొల్లేరు వరకు బుడమేరు సామర్థ్యం పెంచడానికి, ఉప్పుటేరు ద్వారా సముద్రంలో కలవడానికి ఏ చర్యలు తీసుకున్నారో తెలపాలని ఈ లేఖలో డిమాండ్ చేశారు. వివిధ ప్రాంతాల్లో 16 చోట్ల గండ్లు పడితే ఎన్ని చోట్ల పూడ్చారు? కొండపల్లి శాంతినగర్ వద్ద గండి పూడ్చడం తప్ప 64 కిలోమీటర్ల పొడవున ఉన్న ఛానల్‌కు రక్షణ గోడల నిర్మాణం ఎక్కడైనా జరిగిందా? వరద సహాయం అందలేదని నివాస గృహాలు, వ్యాపారులు, ఆటో ఇతర బాధితులు ప్రభుత్వ కార్యాలయాలలో ఎంతమంది దరఖాస్తులు పెట్టారనే విషయాలు పరిశీలించారో తెలపాలని కోరారు. ఆన్‌లైన్‌లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? విచారించి ఎంతమందికి సహాయం అందించారు? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని బాబూరావు డిమాండ్ చేశారు.

శ్రీశైలానికి పెరిగిన వరద

- 10 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

కృష్ణ ఎగువ పరివాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. ఆదివారం జూరాల నుండి 1,97440 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 62,580 క్యూసెక్కులు కలిపి మొత్తం 2,60,020 క్యూసెక్కుల నీళ్లు శ్రీశైల జలాశయానికి చేరుతున్నాయి. సాయంత్రం ఆరు గంటల సమయానికి జలాశయ నీటిమట్టం 881.60 అడుగులుగా, నీటి నిల్వ సామర్థ్యం 202.5056 టిఎంసిలుగా నమోదైంది. జలాశయం పది గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్‌కు 2,69,730 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 27 వేల క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 2,824 క్యూసెక్కులు విడిచిపెడుతున్నారు. తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో గడచిన 24 గంటల్లో 16.854 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి, కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 15.281 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ దిగువ సాగర్‌కు 65,552 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నోషనల్ ఇంక్రిమెంట్లు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి కార్యాచరణ

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు సెప్టెంబరు నెల చివరి నాటికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని అలా చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి కార్యాచరణ ప్రకటించాల్సి ఉంటుందని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఛైర్మన్ ఎమ్‌డి జానిపాషా, సెక్రటరీ జనరల్ విప్పర్తి నిఖిల్ కృష్ణ, కన్వీనరు షేక్ అబ్దుల్ రజాక్ పేర్కొన్నారు. ఈ మేరకు ఐక్యవేదిక ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. సచివాలయ ఉద్యోగుల సర్వీస్ 2025 అక్టోబరు ఒకటి నాటికి ఆరేళ్లు పూర్తవుతున్నా, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయలేదని, నోషనల్‌తోపాటు ఒక కేడర్‌లో ఆరేళ్లు సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీమ్ ద్వారా స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాల్సి ఉందని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలశాఖ సర్వేల శాఖగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అందుబాటులో యూరియా

- 1.09 లక్షల మెట్రిక్ టన్నుల రాక
- వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రస్తుతం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, ప్రారంభ నిల్వతో కలిపి 6.57 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ ఏజెన్సీల నుంచి రైతులకు అందుబాటులో ఉంచగా, 5.48 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇప్పటి వరకూ విక్రయించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీ గోదాముల్లో 4,880 మెట్రిక్ టన్నులు, హోల్ సేల్ వ్యాపారుల వద్ద 2,774 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ గోదాముల్లో 25,523 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు రిటైలర్స్ వద్ద 27,595 మెట్రిక్ టన్నులు, పిఎసిఎస్‌ల వద్ద 7,815 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 18,082 మెట్రిక్ టన్నులు, రవాణాలో 22,083 మెట్రిక్ టన్నులు చొప్పున మొత్తంగా 1,08,652 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత సీజన్‌లో 84,526 మెట్రిక్ టన్నుల యూరియా అధనంగా రాష్ట్రానికి కేటాయించినట్లు తెలిపారు. ఆగస్టుకు 1.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను 83 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి సరఫరా చేశారని, ఇంకా 82 వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కరైకల్ ఓడరేవు నుంచి 8,100 మెట్రిక్ టన్నులు కేటాయించగా, కృష్ణా, ఏలూరు, ఎన్‌టిఆర్, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 7 వరకూ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

ధంమ్ర ఓడ రేవు నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, ఎఎస్ఆర్ కాకినాడ జిల్లాలకు ఆగస్టు 31 నుంచి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. గంగవరం ఓడ రేవు నుంచి 10,350 మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించగా, కర్నూలు, గుంటూరు, బాపట్ల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఈ నెల 2 నుంచి 9వ తేదీ వరకూ సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు.

'ట్రంప్' భారాలతో ఆక్వా కుదేలు

ఎకరాకు రూ.40 వేల వరకూ నష్టం

ప్రజాశక్తి- అమలాపురం
(డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వేసిన ఎగుమతి సుంకాలతో ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం పడింది. గతంలో మూడు శాతం ఉన్న సుంకం ఉండేది. ఆగస్టు ఒకటి నుంచి 25 శాతం, ఆగస్టు 27 నుంచి 50 శాతం పెరిగింది. దీంతో, వ్యాపారులు ధర తగ్గించేయడంతో ఆక్వా రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రస్తుతం తగ్గిన ధరల నేపథ్యంలో ఎకరాకు రూ.40 వేల వరకూ నష్టపోయారు. 50 శాతం సుంకం అమలులోకి వచ్చాక నాలుగు రోజుల్లోనే 30 కౌంట్‌పై రూ.60, వంద కౌంట్‌పై రూ.50 ధర పడిపోయింది. 40, 50, 60, 70, 80, 90 కౌంట్లపై రూ.20 ధర తగ్గింది. ధర మరింత తగ్గితే నష్టం తీవ్రంగా నష్టపోతామని ఆక్వా రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అధికారికంగా 60 వేల ఎకరాల్లో, అనధికారికంగా 20 వేల ఎకరాల్లో మొత్తంగా 80 వేల ఎకరాల్లో ఆక్వా సాగవుతోంది. ఆక్వా చెరువులకు అనుసంధానంగా సముద్ర తీర ప్రాంతంలో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, హేచరీలు, కోల్డ్ స్టోరీజీలు ఉన్నాయి. వీటన్నింటిపైనా ట్రంపు సుంకాల భారం కనిపిస్తోంది. జిల్లా నుంచి ఎక్కువగా అమెరికా, చైనాలకు రొయ్యల ఎగుమతులు జరుగుతున్నాయి. ఇందులో 60 శాతం వరకూ అమెరికాకే ఎగుమతి అవుతున్నాయి. 30 శాతం చైనాకు, మిగిలిన 10 శాతం ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నట్లు వ్యాపారులు చెప్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ఏటా మూడు లక్షల టన్నుల నుంచి నాలుగు లక్షల టన్నుల వరకూ రొయ్యల ఎగుమతి జరుగుతున్నాయి.

సన్న, చిన్నకారు రైతులకు రూ.2 లక్షల వరకూ నష్టం

ట్రంప్ సుంకాల పేరుతో వ్యాపారులు రొయ్యల ధరలను (అన్ని రకాల కౌంట్‌లకు సంబంధించి) రూ.30 నుంచి రూ.60 తగ్గించేశారు. దీనివల్ల రైతులకు ఎకరాకు రూ.40 వేల వరకూ నష్టం వాటిల్లుతోంది. జిల్లాలో కనిష్టంగా మూడు ఎకరాల నుంచి ఆక్వా సాగు చేస్తున్నారు. ఐదెకరాలలోపు పండించే రైతులు, కౌలు రైతులే ఎక్కువగా ఉన్నారు. పెరిగిన ఎగుమతి సుంకాల నేపథ్యంలో ప్రస్తుతం వీరు రూ.1.20 లక్షల నుంచి రూ.2 లక్షల వరకూ నష్టపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే తాము ఆక్వా సాగు చేయలేమని వారు చెబుతున్నారు. అమెరికాకు ప్రధానంగా 30 కౌంటు రొయ్యలను మాత్రమే ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి.

ఎగుమతికి పనికి రాని వంద కౌంట్ రొయ్య ధర కూడా వ్యాపారులు తగ్గించేశారని రైతులు వాపోతున్నారు. నెల క్రితం వంద కౌంట్ కేజీ ధర రూ.260 ఉండగా, ప్రస్తుతం రూ.200కే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఎకరాలో రొయ్యల సాగుకు రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షల వరకూ ఖర్చు అవుతోందని, ప్రస్తుత పరిస్థితుల్లో చేతికి రూ.5 లక్షలు రావడం కూడా గగనంగానే ఉందని వాపోతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

అమెరికాకు ఎగుమతయ్యే 30 కౌంట్ రొయ్యలపైనే కాకుండా అన్ని రకాల కౌంటులపైనా వ్యాపారులు ధర తగ్గించేశారు. ఆక్వా రైతులకు రూ.లక్షల్లో నష్టం వాటిల్లుతోంది. ప్రభుత్వం ఆదుకోవాలి. మేత, మందులు, విద్యుత్తు వంటి వాటిపై సబ్సిడీ ఇస్తేనే తర్వాత పంట వేయగలం. లేకుంటే ఆక్వా రైతులందరూ సాగుకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

టి.నాగభూషణం, ఆక్వా రైతు, చెయ్యేరు, కాట్రేనికోన మండలం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

రొయ్యల ధరలు (కేజీకి రూపాయల్లో)

కౌంటు	మూడు శాతం సుంకం	25 శాతం సుంకం	50 శాతం సుంకం
30	465	440	380
40	395	380	360
50	355	335	315
60	320	300	280
70	290	270	250
80	270	260	240
90	250	240	220
100	240	250	200

మాట్లాడుతున్న పెమ్మసాని, వేదికపై మంత్రి నాదెండ్ల, ఎమ్మెల్సీ ఆలపాటి

తొలిసారిగా క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులు పంపిణీ

- రాష్ట్రంలో 1.46 కోట్ల లబ్ధిదారులకు మేలు : పెమ్మసాని, నాదెండ్ల

ప్రజాశక్తి -తెనాలి (గుంటూరు జిల్లా)

గతంలో ఎన్నడూ లేని విధంగా టిడిపి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రేషన్ కార్డులు వినియోగంలోకి తేవడం పారదర్శకమైన పాలనకు నిదర్శనమని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తెనాలి నియోజకవర్గం నందివెలుగు గ్రామంలో ఆదివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక భద్రత పింఛన్లు రూ. నాలుగు వేలకు పెంచామని, తల్లికి వందనం పథకం ద్వారా రూ. పది వేల కోట్లను పంపిణీ చేశామని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.3,175 కోట్లను రైతులకు అందించామని చెప్పారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1.46 కోట్ల మంది లబ్ధిదారులకు స్మార్ట్ కార్డ్ సేవలు అందిస్తున్నామని, ఈ నెల 15 నాటికి ఈ కార్డుల పంపిణీ పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 29 వేల చౌక ధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులకు కందిపప్పు, పామాయిల్, గోధుమలు అందిస్తామని తెలిపారు. పోర్టబిలిటీ ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా లబ్ధిదారు సరుకులు పొందవచ్చునని, సమస్యలు ఏవైనా ఉంటే1967 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పవన్ కుమార్, సబ్ కలెక్టర్ సంజన సింహ, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, నాయకులు నన్నపనేని లింగారావు, టి వెంకటరమణారావు పాల్గొన్నారు.

టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు 4.03 కోట్లు విరాళం

ప్రజాశక్తి - తిరుమల:

తిరుమల శ్రీవారికి ఆదివారం రూ.4.03 కోట్లు భారీ విరాళం అందింది. ఆర్ఎస్‌బి రిటైల్ ఇండియా లిమిటెడ్ టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు సుమారు రూ.2.93 కోట్లు విరాళం ఇచ్చింది. ఆర్ఎస్ బ్రదర్స్ జ్యువెలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ బర్డ్ ట్రస్ట్‌కు రూ.1.10 కోట్లు విరాళం ఇచ్చింది. ఈ విరాళాలకు సంబంధించిన డిమాండ్ డ్రాఫ్ట్‌లను ఆయా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు పొట్టి వెంకటేశ్వర్లు, సీర్న రాజమౌళి, టి.ప్రసాదరావు, పొట్టి మాలతి లక్ష్మీకుమారి టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, అదనపు ఇఒ వెంకయ్య చౌదరిలకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అందజేశారు. ఈ భారీ విరాళాలు టిటిడి చేపడుతున్న సామాజిక, ధార్మిక కార్యక్రమాలకు, ముఖ్యంగా బర్డ్ ట్రస్ట్ ద్వారా పేదలకు అందించే వైద్య సేవలకు మరింత తోడ్పడనున్నాయి. గతంలో కూడా ఆర్ఎస్ బ్రదర్స్ సంస్థ టిటిడి ట్రస్టులకు పలుమార్లు భారీ విరాళాలు అందజేసింది.



టిటిడి చైర్మన్‌కు డిడిని అందిస్తున్న దాతలు

అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10 లక్షలు విరాళం

నరసరావుపేటకు చెందిన యాత్రికుడు రామాంజనేయులు శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళంగా సమర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళా కార్మికులు మృతి

- పదిమందికి గాయాలు

ప్రజాశక్తి - కొత్తచెరువు (అనంతపురం జిల్లా)

అనంతపురం జిల్లా కొత్తచెరువు మండలంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళా కార్మికులు మృతిచెందారు. పదిమంది కార్మికులు గాయపడ్డారు. కార్మికులతో వెళ్తున్న ఆటోను 407 వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారి పల్లి గ్రామానికి చెందిన కార్మికులు చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి గ్రామానికి వ్యవసాయ పనులకు ఆటోలో వెళ్తున్నారు. కొత్తచెరువు మండలం మైల సముద్రం గ్రామ సమీపంలోని రోడ్డు మలుపు వద్ద ఎదురుగా వస్తున్న 407 వాహనం ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న 12 మంది కార్మికులతో పాటు ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వీరిలో మల్లెల లక్ష్మమ్మ (50), వల్లెపు లక్ష్మీనరసమ్మ (70) కొత్తచెరువు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గంగమ్మ, మీనమ్మ, వెంకటమ్మ, లక్ష్మీదేవి, రాజేశ్వరితో పాటు ఆటో డ్రైవర్ గోపాల్ తీవ్రంగా గాయపడ్డాడు. మృతిచెందిన కార్మికులతో పాటు, గాయపడ్డ వారందరూ నిరుపేదలే. కుటుంబపోషణార్థం కూలి పనులకు వెళ్తూ ఇలా ప్రమాదానికి గురికావటంతో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది. సంఘటనా స్థలాన్ని సిఐ మారుతి శంకర్, పోలీసులు పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో

కరేడులో భూ సేకరణను వ్యతిరేకిస్తూ 3న రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - ఉలవపాడు

కరేడులో బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ సెప్టెంబరు 3న సాయంత్రం 3 గంటలకు కందుకూరులోని యుటిఎఫ్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని కరేడు రైతు ఉద్యమ నాయకుడు, 139 బిసి కులాల జెఎసి రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశంలో కరేడు భూపోరాట రైతులు, ప్రజలు పాల్గొనాలని కోరారు. బలవంతపు భూసేకరణను ఏ విధంగా అడ్డుకోవాలనే విషయంపై విస్తృతంగా చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతుల ఆమోదం లేకుండా బలవంతంగా భూములు తీసుకునేందుకు ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండించారు. మరోవైపు పోలీసులు ఆంక్షలు విధిస్తూ రైతులు ఉద్యమ బాట పట్టకుండా నెలల తరబడి 30వ యాక్టును విధిస్తూ పోలీస్ శాఖ నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, అభ్యుదయవాదులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని రైతు ఉద్యమానికి సహకరించాలని శ్రీనివాసరావు కోరారు.

GENERAL FORESTRY

ఎపిపిఎస్‌సి అటవీ పోస్టుల ప్రిపరేషన్ నిమిత్తం...

- జి. శ్యామ్
పోటీ పరీక్షల ప్రత్యేక నిపుణులు,
కాకినాడ,
సెల్ : 9848136254,
9848256254

1. Which of the following is NOT a characteristic of plants?
(1) Autotrophic nutrition
(2) Cell wall made of cellulose
(3) Lack of chlorophyll
(4) Multicellular structure

2. The study of plants is known as:
(1) Zoology (2) Mycology (3) Botany (4) cology

3. Which pigment is primarily responsible for photosynthesis in plants?
(1) Chlorophyll (2) Carotene
(3) Xanthophyll (4) Anthocyanin

4. Which kingdom of plants belongs to?
(1) Fungi (2) Protista(3) Plantae (4) Animalia

5. Which plant group is considered the most primitive?
(1) Angiosperms (2) Gymnosperms
(3) Bryophytes (4) Pteridophytes

6. Which gas is absorbed by plants during photosynthesis?
(1) Oxygen (2) Nitrogen
(3) Carbon Dioxide (4) Hydrogen

7. What is the primary source of energy for plants?
(1) Soil nutrients (2) Water
(3) Sunlight (4) Oxygen

8. Which of the following is a vascular plant?
(1) Moss (2) Fern (3) Liverwort (4) Algae

9. What role does stomata play in plants?
(1) Photosynthesis (2) Absorption of nutrients
(3) Gas exchange (4) Reproduction

10. Which plant tissue is responsible for transporting water?
(1) Phloem (2) Cambium (3) Xylem (4) Cortex

11. Which part of the plant is responsible for anchoring it to the soil?
(1) Leaf (2) Root (3) Stem (4) Flower

12. What type of root system is found in monocots?
(1) Taproot (2) Fibrous root
(3) Adventitious root (4) None

13. The outer protective layer of a plant is called:
(1) Xylem(2) Cortex (3) Epidermis (4) Phloem

14. Which part of the plant conducts photosynthesis?
(1) Stems (2) Roots (3) Flowers (4) Leaves

15. The transport of sugars in plants occurs through:
(1) Xylem (2) Phloem (3) Cambium (4) Cortex

16. The stem of a plant is primarily involved in:
(1) Nutrient absorption (2) Reproduction
(3) Transport and support (4) Photosynthesis

17. Which plant organ contains the reproductive structures?
(1) Root (2) Leaf (3) Flower (4) Stem

18. Which of the following tissues is meristematic (actively dividing)?
(1) Xylem (2) Phloem
(3) Parenchyma (4) Apical meristem

19. Vascular bundles in a dicot stem are:
(1) Scattered (2) Arranged in a ring
(3) Absent (4) In the center only

20. Which plant cell type is dead at maturity and provides support?
(1) Parenchyma (2) Collenchyma
(3) Sclerenchyma (4) Xylem parenchyma

21.Which of the following is the correct sequence of plant classification from primitive to advanced?
(1) Angiosperms ® Bryophytes ® Gymnosperms ® Algae
(2) Algae ® Bryophytes ® Pteridophytes ® Gymnosperms ® Angiosperms
(3) Pteridophytes ® Algae ® Angiosperms ® Gymnosperms
(4) Bryophytes ® Algae ® Angiosperms ® Pteridophytes

22. Which group of plants lacks vascular tissues?
(1) Pteridophytes (2) Bryophytes
(3) Gymnosperms (4) Angiosperms

23. Which of the following division includes flowering plants?
(1) Bryophyta (2) Pteridophyta
(3) Gymnospermae (4) Angiospermae

24. Mosses and liverworts belong to which plant division?
(1) Thallophyta (2) Pteridophyta
(3) Bryophyta (4) Gymnospermae

25. Which of the following is a seedless vascular plant?
(1) Fern (2) Pine (3) Rose (4) Moss

26. Gymnosperms differ from angiosperms in such a way that they:
(1) Do not produce seeds (2) Lack vascular tissue
(3) Produce naked seeds (4) Have flowers

27. The plant kingdom is classified under which domain?
(1) Archaea(2) Bacteria (3) Eukarya (4) Protista

28. Which plant group is known as "amphibians of the plant kingdom"?
(1) Algae (2) Bryophytes
(3) Gymnosperms (4) Angiosperms

29. Which of the following is NOT a feature of Pteridophytes?
(1) Presence of xylem and phloem
(2) Production of seeds
(3) Spores for reproduction
4) Well-developed root and shoot system

30. Algae are classified under which group?
(1) Thallophyta (2) Bryophyta
(3) Pteridophyta (4) Gymnospermae

31.Which morphological feature is most often used in the classification of flowering plants?
(1) Leaf color (2) Root type
(3) Flower structure (4) Plant height

32.Which of the following is an anatomical feature used in plant classification?
(1) Presence of thorns (2) Seed shape
(3) Type of vascular tissue(4) Number of petals

33. Which classification system is based on evolutionary relationships?
(1) Artificial system (2) Natural system
(3) Phylogenetic system (4) Binomial system

34. A plant with parallel venation, fibrous roots, and one cotyledon is most likely a:
(1) Dicot (2) Monocot
(3) Gymnosperm (4) Pteridophyte

35. The basis of natural classification of plants includes:



(1) Flower color and scent
(2) Root and leaf size only
(3) All observable morphological features
(4) Only reproductive structures

36. Which type of classification uses both genetic and morphological data?
(1) Artificial (2) Natural (3) Phylogenetic (4) Binomial

37. Reproductive characteristics are considered more reliable in classification because:
(1) They are easier to observe
(2) They are less influenced by the environment
(3) They vary widely among species
(4) They grow faster

38. Which scientist is known for a natural system of classification based on plant morphology?
(1) Linnaeus (2) Darwin
(3) Bentham and Hooker (4) Aristotle

39. What is the major reproductive feature used to classify angiosperms?
(1) Type of stem (2) Shape of leaves
(3) Number of cotyledons (4) Type of root system

40. Anatomical classification would focus on:
(1) Flower color (2) Vascular bundle arrangement
(3) Seed texture (4) Leaf size

41. Which of the following is the primary site of photosynthesis in plants?
(1) Root hairs (2) Stomata (3) Leaves (4) Xylem

42.What are the end products of photosynthesis?
(1) Oxygen and carbon dioxide (2) Glucose and oxygen
(3) Water and oxygen (4) Carbon dioxide and glucose

43. Which pigment is essential for the absorption of light during photosynthesis?
(1) Xanthophyll (2) Carotene
(3) Chlorophyll (4) Anthocyanin

44. Photosynthesis occurs in which part of the plant cell?
(1) Mitochondria (2) Cytoplasm (3) Nucleus (4) Chloroplast

45.In which stage of photosynthesis is oxygen released?
(1) Calvin cycle (2) Light-dependent reaction
(3) Glycolysis (4) Krebs cycle

46. The light-independent reactions of photosynthesis are also known as:
(1) Hill reaction (2) Calvin cycle
(3) Krebs cycle (4) Photophosphorylation

47. Which gas is emerged during photosynthesis?
(1) O_2 (2) CO_2 (3) N_2 (4) H_2

48. Which factor does NOT directly affect the rate of photosynthesis?
(1) Light intensity (2) Soil pH
(3) Carbon dioxide concentration (4) Temperature

49. The first stable product of C3 photosynthesis is:
(1) Oxaloacetate (2) Malate
(3) Phosphoglyceric acid (PGA) (4) Pyruvate

50. C4 plants differ from C3 plants in such a way that they:
(1) Require more water (2) Use photorespiration
(3) Fix CO_2 in mesophyll and bundle sheath cells
(4) Lack chlorophyll

51. The site of cellular respiration in plant cells is the:
(1) Chloroplast (2) Mitochondrion
(3) Nucleus (4) Ribosome

52. Which of the following is the first step in aerobic respiration?
(1) Krebs cycle (2) Electron transport chain
(3) Glycolysis (4) Photolysis

53. The final electron acceptor in aerobic respiration is:
(1) CO_2 (2) NAD^+ (3) Oxygen (4) ATP

54. In anaerobic respiration, glucose is converted into:
(1) Water only (2) Lactic acid or ethanol and CO_2
(3) Oxygen (4) ATP and glucose

55. The process that produces the most ATP in respiration is:
(1) Glycolysis (2) Krebs cycle
(3) Electron transport chain (4) Fermentation

56. Which gas is released during aerobic respiration?
(1) Oxygen (2) Hydrogen
(3) Carbon dioxide (4) Nitrogen

57. Which stage of respiration does not require oxygen?
(1) Krebs cycle (2) Electron transport chain
(3) Glycolysis (4) Oxidative phosphorylation

58. Respiration in plants occurs:
(1) Only during the day (2) Only at night
(3) All the time (4) Only in the presence of sunlight

59. Which molecule acts as the main energy currency in cells?
(1) DNA (2) Glucose (3) ATP (4) RNA

60. The Krebs cycle takes place in the:
(1) Cytoplasm (2) Chloroplast
(3) Nucleus (4) Mitochondrial matrix

61. Which of the following is a macronutrient for plants?
(1) Zinc (2) Boron (3) Nitrogen (4) Manganese

62. Micronutrients are required in:
(1) Gram quantities
(2) Milligram or microgram quantities
(3) Kilogram quantities (4) Liters per day

63. Chlorosis (yellowing of leaves) is commonly caused by deficiency of:
(1) Phosphorus (2) Magnesium (3) Iron (4) Calcium

64. Which macronutrient is essential for ATP and nucleic acid formation?
(1) Potassium (2) Nitrogen (3) Calcium (4) Phosphorus

65. Which of the following is NOT a micronutrient?
(1) Copper (2) Molybdenum (3) Calcium (4) Boron

66. Potassium in plants mainly helps in:
(1) Formation of chlorophyll
(2) Enzyme activation and osmoregulation
(3) Protein synthesis (4) DNA replication

67. Which nutrient deficiency causes stunted growth and poor flowering?
(1) Nitrogen (2) Zinc (3) Iron (4) Sulfur

68. Boron is required for:
(1) Chlorophyll synthesis
(2) Cell wall formation and pollen germination
(3) ATP synthesis (4) Protein structure

69. Which nutrient plays a key role in cell division and elongation?
(1) Iron (2) Calcium (3) Manganese (4) Sulfur

70. Sulfur is an essential component of:
(1) Nucleic acids (2) Some amino acids and vitamins
(3) Chlorophyll (4) Cellulose

Answers :
(1) 3 (2) 3 (3) 1 (4) 3 (5) 3 (6) 3 (7) 3 (8) 2
(9) 3 (10) 3 (11) 2 (12) 2 (13) 3 (14) 4 (15) 2
(16) 3 (17) 3 (18) 4 (19) 2 (20) 3 (21) 2 (22) 2
(23) 4 (24) 3 (25) 1 (26) 3 (27) 3 (28) 2 (29) 2
(30) 1 (31) 3 (32) 3 (33) 3 (34) 2 (35) 3 (36) 3
(37) 2 (38) 3 (39) 3 (40) 2 (41) 3 (42) 2 (43) 3
(44) 4 (45) 2 (46) 2 (47) 2 (48) 2 (49) 3 (50) 3
(51) 2 (52) 3 (53) 3 (54) 2 (55) 3 (56) 3 (57) 3
(58)3 (59) 3 (60) 4 (61) 3 (62) 2 (63) 3 (64) 4
(65) 3 (66) 2 (67) 1 (68) 2 (69) 2 (70) 2



"వాయువెల్లవారికి నెట్లు స్వాధీనమైయున్నదో- జ్ఞానము కూడా అట్లు స్వాధీనము కావలయును. ఉదకమెల్లవారికి నెట్లు సేవ్యమైయున్నదో- జ్ఞానము అట్లు సేవ్యమై ఉండవలెను. సూర్యచంద్ర మండలముల తేజస్సు ఎల్లవారికి ఎట్లు సౌఖ్యప్రదముగనున్నదో- జ్ఞానమును అట్లు సౌఖ్యప్రదముగ నుండవలయును"

- చిలకమర్తి లక్ష్మీ నరసింహం



తదనంతరం

ఒకానొకరోజు
ఏదో ఒక క్షణంలో శరీరం నిర్జీవమౌతుంది
దేహాన్ని కదిపి చూస్తారు కదలిక ఉండదు
పిలిచి చూస్తారు స్పందనుండదు

అర్థమయ్యి కానట్టు ఆలోచనేదో రేగి
వాస్తవమేనా అన్న సందిగ్ధతలో ఔననిపించే కంగారులో
నిర్ధారణ చేసుకోవాలన్న భ్రమలో
ప్రియమైన వాళ్ళ గుండెల్లోంచి వేదన
కళ్ళలోకి పాకి ప్రవహిస్తూ రోదన
తలుపు తోసుకు వస్తూ
ఏ ఆలోచనా చేయనివ్వదు!

పుడమి వడిలో సేద తీరే సమయం అసన్నమైనప్పుడు
చూసి చింతించకండి.
వాస్తవాన్ని అంగీకరించి
పెదవి పూసే పువ్వుల్ని వాడనివ్వకండి

వీలైతే నాకు చెందిన అక్షరాల్ని
కాస్త హాయిగా ఉండే సంగీతాన్ని
చుట్టూ పరచండి
మీ హృదయం నిండా నవ్వులు
నిండి ఉండాలనే స్వార్థం నాది.
వీలుంటే నా నవ్వుని మాత్రమే గుర్తు చేసుకోండి
ఆనందపడతాను

కేవలం
దేహ ప్రయాణం ముగిసిందని అర్థం చేసుకుని
ఎక్కడో దూరాన ఉన్న వాళ్ళు రాలేదని చింతించి
కాలయాపన చేయకుండా
శరీరాన్ని పరిశోధనకిచ్చేయండి

చివరి చూపు ఆఖరి చూపంటూ ఏం లేదు
నేననేది తెలిసిన వాళ్ళకీ
నన్ను నన్నుగా ప్రేమించిన వాళ్ళకీ
వాళ్ళ హృదయంలో ఎప్పటికీ నేను నేనుగానే
వారి స్మరణలో నిలచుంటాను.

దశ దిన కర్మల తదనంతర ఆర్భాటాలెందుగ్గానీ
కూటికి లేని వారికి పూట ముద్ద'నవ్వ'గలిగినా,
కప్పుకోవడానికి కంబళి'నవ్వ'గలిగినా
అంతకు మించి ఆనందమెక్కడుంది?

గుర్తులూ, జ్ఞాపకాలు ఉండాల్సింది హృదిలో
పంచిపెట్టే వస్తువుల్లో కాదని అర్థం చేసుకోండి.
చిత్రం మీదో, ముందో పూలు పరవద్దు
అవి చెట్టునుంటే బావుంటుంది.
కుదిరితే ఓ మొక్క నాటి
రెండు కళ్ళనీ ఒక్క క్షణం మూసి ఉంచి
హృదయాన్ని తెరచి పెట్టి
మీ చిన్న చిరునవ్వుని నా కోసం ఇవ్వండి
మీ నవ్వుల్లో..
ఆ ప్రతి క్షణంలో.. నే 'స'జీవమే!

– కోడే యామినీ దేవి
94928 06520

విరోధాభాస

ఇప్పుడీ దేశం స్వయం పాలిత!
రాష్ట్ర పాలకులు దేశ రాజధానిలో...
దేశాధినేత విదేశాలలో...!

రాకపోకలతోనే రాజ్యం వెలిగిపోతున్నది
మనం వట్టి ప్రేక్షకులమే
నిత్యం నలిగిపోవడం దండుగే!
మనకు కావలసింది వాళ్లకి తెలియదు
అడిగి కడిగేద్దామనుకుంటే
అంతరం ఐదేండ్ల కాలం!

మేనిఫెస్టోలతో తలుపులు తట్టినప్పుడు
బహిరంగ సభలకు ఎగేసుకుపోతాం
చేతులు కాలాక ఆకులు పట్టుకుంటాం!

గద్దలు మేలు కదా, చచ్చాక పీక్కు తింటాయి
మన పాలకులు బతికుండంగానే– మరీ దారుణం!

సొమ్ముంతా మనదే సోకంతా వాళ్లదే
మనం అడుక్కోవడం ఉంది చూడు
అతి పెద్ద ప్రజాస్వామ్య విరోధాబాస!

– కోట్ల వెంకటేశ్వర రెడ్డి
94402 33261

ఈ రాత్రంతా దీపం ఆర్పేయకు

బాధలు, కష్టాలు ఎప్పుడూ వుంటాయి
అవి ఉంటే వుండనీ, మనతో పాటే వుంటాయి
స్వప్నాలు కేవలం చూడడానికి మాత్రమే పనికొస్తాయి,
మనం అక్కడే వుండి పోవడానికి కాదు!

సమస్యలు లేకపోతే
ఇబ్బందులు రాకపోతే
మనకు ఇంకా పనేముంటుంది?
వాటిలో కలిసిపోయి గెలవాలి

శత్రువుని ఓడించడానికి
కలెబడి కొట్టుకోనక్కరలేదు
చేయి కలిపి, కౌగిలించుకుంటే చాలు
వద్దని చెప్పినా మనసులో కలిసిపోతాడు

ఈ రాత్రంతా దీపం ఆర్పేయకు
గాయానికి కట్టు కట్టుకోవాలి
తెల్లవారగానే ప్రయాణం చేయాలి!

– ఆశారాజు
93923 02245

లలిత గీతాకాశంలో 'వేగుచుక్క'

సందర్భం

రకరకాల పరిమళాలు వెదజల్లే పూల మొక్కలను ఏర్చి కూర్చి మన అభిరుచులకు అనుగుణంగా తీర్చిదిద్దుకున్న ఉద్యానవనమే లలిత సంగీతం అన్నారు పాలగుమ్మి విశ్వనాథం. శాస్త్రీయ సంగీతాన్ని ఒక మహా సముద్రంగా, లలిత సంగీతాన్ని మన అవసరాల కోసం నిర్మించుకున్న ఒక తామర కొలనుగా అభివర్ణించారు. గురజాడ దేశభక్తి గీతం ఆ కొలనులో విరిసిన తొలి పూవు. 'దేశమును ప్రేమించుమన్నా' (1910) తొలి లలిత గీతమని తేల్చారు ఆధునికాంధ్ర కవిత్వంపై పరిశోధన చేసిన డాక్టర్ సి.నారాయణరెడ్డి. తదనంతరం కాల్పనికోద్యమ ప్రభావంతో వెలువడిన భావగీతాలు వైయక్తికమైనవి. నవ్యత శ్రావ్యత కారణంగా అవి యువతను ఆకర్షించాయి. భావ కవులపై గురజాడ ప్రభావమూ వుందన్నారు దేవులపల్లి కృష్ణశాస్త్రి. 'ఆ కొత్త రోజుల్లో యువకుల హృదయాలకు ఆనంద పక్షాలు తొడిగి, గూటి దాటి యెరుగనివాడికి కొండంత జీవితాకాశాన్ని' చూపిన కవిగా గురజాడను గుర్తు చేసుకున్నారాయన.

రచనలోని లాలిత్యం వల్ల భావగీతాలు లలిత గీతాలయ్యాయి. ప్రబోధం, ప్రణయం, వియోగం, దేశభక్తి, భక్తి, ప్రకృతి, కార్మిక కర్షక గీతాలతో లలిత గీత భాండాగారం విస్తృతమైంది. ఆకాశవాణి లలిత సంగీతానికి చిరునామా అయ్యింది. గరిమెళ్ల సత్యనారాయణ 'మాకొద్దీ తెల్లదొరతనము' సహా స్వాతంత్ర్యోద్యకారులకు ఉత్తేజమిచ్చిన పలు గీతాల్ని రికార్డు చేసి ప్రచారం చేసింది. స్ఫూర్తిదాయక పోరాట ఘట్టాలు, చరిత్రపై తమదైన ముద్ర వేసిన వ్యక్తుల గురించి వెలువడిన గీతాలెన్నో. వాటిని పరిశీలిస్తున్న వేళ దొరికింది కింది పాట.

తూరుపు దిక్కున అదిగో/ తూరుపు దిక్కున అదిగో
చూడు/ పొడిచె వేగు చుక్క
సత్యాహింసల సూర్యోదయమై
నిత్యము శాంతి నిత్యము కాంతి
దేశ దేశ ప్రజ సంతోషించే
వార్తను తెచ్చిన చుక్క/ పొడిచె వేగు చుక్క

తరతరాలుగా మానవోత్తములు
పురుషోత్తములు బుద్ధుడు క్రీస్తు
నరజాతికి చూపించిన త్రోవ
తిరిగి చూపే చుక్క/ ఒకే ఒక్క చుక్క
పొడిచె వేగు చుక్క.

ఈ పాట రాసింది ఆరుద్ర. రచనా కాలం 1953 లేదా 1954. శాంతినీ కాంతినీ సుసాధ్యం చేయగల సామ్యవాద రాజ్యాల స్థాపన ఈ రచనకు పురిగొల్పినట్టనిపించింది. బుద్ధుడూ క్రీస్తూ శాంతి ప్రవచించిన మానవీయ మూర్తులు. కాబట్టి వాళ్లనీ పాటలోకి తీసుకొచ్చారు. 20వ దశకం పూర్వార్ధ ప్రాపంచిక పరిణామాలపై అవగాహన వున్నవారు పాట అంతరార్థం పట్టుకోగలుగుతారు. మిగిలిన వారికి ఈ పాట మరోలా అర్థం కావచ్చు. 'చైనా యుద్ధ సమయంలో యుద్ధ మేఘాలు తొలగి శాంతి బావుటా ఎగురుతున్న వేళ' ఆరుద్ర ఈ పాట రాశారని వ్యాఖ్యానించారు ఓ యూట్యూబర్. బుద్ధుడు, క్రీస్తు ఆచరించిన సత్యాహింసల మార్గాన్ని తిరిగి చూపేందుకు వేగుచుక్క పొడిచిందనేది ఒక సంగీకారుని వ్యాఖ్య.

1953లోనో, 54లోనే ఈ పాటను ఘంటసాల మద్రాసు కేంద్రం నుంచి పాడినట్టు లలిత సంగీతానికి తన జీవితాన్ని ధారవోసిన మా గురువు గారు మహాభాష్యం చిత్తరంజన్ తన 'లలిత సంగీతం' గ్రంథంలో రాశారు. ఘంటసాల హిందూస్తానీ రాగమైన గుణక్రియలో స్వరపరచి అనేక వేదికలపై పాడిన సంగతి గుర్తు చేసుకున్నారు. ఈ పాటను మరింత మందికి చేరువ చేశారాయన. తర్వాత కాలంలో, పట్రాయని సంగీతరావు భూపాలరాగంలో ఈ పాటను స్వరపరచి వేదికలపై పాడారు. 'తూరుపు' గీతంలో వెలిగిన ప్రగతిశీలత గురించి ఆలోచిస్తున్నప్పుడు.. ఖడ్గవీరుడు సినిమా (1968) పాట ఒకటి స్ఫురణకొచ్చింది. పోటీ వివాదం లేనట్టి ఒక పుణ్య నవలోకం కుసుమించాలంటే బుద్ధదేవుని బాటలో జీవించాలంటారు ఆ పాటలో.

'వర్ణభేధములు చాలించి/ కలహాలు పగలు విడనాడి
ఓర్మి బాటపై పోదామోయ్/ ఒకే జాతిగా వుందామోయ్'

వంటి ఆరుద్ర వాక్కులు నేటి దేశకాల పరిస్థితుల్లో గుర్తు చేసుకోదగినవి. పాట ఏదైనప్పటికీ, అభ్యుదయం చొప్పించేందుకు, ప్రత్యామ్నాయ ఆలోచనలు రేకెత్తించేందుకు లభించిన ఎంతటి చిన్న అవకాశాన్ని అయనా ఆయన వదులుకోలేదని ఈ పాటలు మనకు చెబుతాయి. 1969లో ఇందిరాగాంధీ స్థాపించిన కాంగ్రెస్ (ఆర్) కోసం రాసిన పాట కూడా ఇలాంటిదే.

నిజం తెలుసుకోండయా/ బుజం కలుపరండయా
ప్రజాస్వామ్య శక్తులకు/ బలం చేకూర్చరండయా పల్లవితో ఎన్నికల పాట (1971 – ఘంటసాల) రాశారు ఆరుద్ర. తొలి చరణంలో 'రాజులు బూజులు దులిపి/ రైతుల హక్కులు నిలిపి/ సామ్యవాద మార్గంలో శ్రమజీవులు నడవాలి' అనే ప్రబోధం. మలి చరణంలో.. నవ కాంగ్రెస్సు నెహ్రూ ఇందిరలు చేసిన 'సామ్యవాద ప్రబోధం.. శ్రమజీవుల నినాదం' గురించిన వాక్యం.

ఆవేశం కంటే ఆలోచనకు పెద్దపీట వేశారు ఆరుద్ర. అవసరాన్ని బట్టి కాసింత చమత్కారం అద్దారు. ప్రభూ.. నీ చిరునామా ఏమి? గీతం అలాంటిదే. ఘంటసాల గాత్రంలో ఇది వినసొంపుగా వుంటుంది.

జ్ఞానులు తెలిపిరి నీ విలాసం/
వారిని నమ్మిన జరిగెను మోసం
రాసిన జాబులు వాపసు వచ్చెను/
ఈ సంగతి నీకేవిధి తెలియును .. అని ప్రశ్నిస్తారు తొలి చరణంలో. ఓ యూట్యూబ్ చానల్‌లో ఈ పాటపై శ్రోతలు భారీ సంఖ్యలో స్పందించారు. ఒకరు ఆరుద్రలో భక్తిభావం చూస్తే, మరొకరు అంతా స్వామివారి లీలగా తేల్చేశారు. భగవంతుడు ఇందుగలడందు లేడను సందేహము వలదని ప్రహ్లాదుని గుర్తు చేసుకున్న వారూ వున్నారు. ఇలాంటి పాటలు కూడా వుంటాయని ఇప్పుడే గ్రహించానన్నారు ఇంకొకరు. 'తూరుపు' గీతం లాగే ఈ పాట కూడా శ్రోతలకు పరిపరి విధాలుగా అర్థమైంది.

వసంత రుతుశోభను వర్ణించే గీతాలు కోకొల్లలు. హృదయాల తోటలు పూసినట్టు ఊహించుకోవడం.. తనను తాను కోయిలగానో పూవుగానో తావిగానో భావించుకోవడం.. తీయని ఊహల్లో తేలిపోవడం.. ప్రకృతి పాఠాలను ఆదర్శీకరించడం వంటి భావనలు ఆయా గీతాల్లో పరిమళిస్తుంటాయి. బహుశా ఇలాంటి గీతాలు ఆరుద్ర కూడా రాసే వుంటారు. అలాగే, ఆమనికి కొత్త అర్థం చెప్పే పాట కూడా ఒకటి రాశారు. మధుర క్షణాలూ తలపులూ వంటివి ఆస్వాదించగలిగితే ఆదే ఆమని అంటారు ఈ పాటలో. సాహిత్య పరిచయం లేని శ్రోతలు సైతం ఇది విన్నప్పుడు జీవితంలోని కొన్ని సందర్భాల్ని గుర్తు చేసుకోగలుగుతారు. ఆనందం గురించిన ఆలోచనల పరిధిని విస్తతం చేసే ఆ పాట పల్లవీ ఒక చరణమూ ఇలా వుంటాయి..

ఆనందం కలిగినపుడు అదే ఆమని
అయిన వాళ్లు నవ్వినపుడు అదే ఆమని
వేయిడోలలొక్కసారి ఊగినట్లుగా
తీయనైన లోకాలను తేలినట్లుగా
దోరవయసు తోటవోలె విరిసినట్లుగా
తోచినపుడు ఎపుడైనా అదే ఆమని

ఆత్మీయులు మురిసినపుడో, తీయని తలపులు ముసిరినపుడో కమ్ముకునే ఆనందమే ఆమని. ఆలోచిస్తే రోజువారి జీవితంలో అలాంటి విషయాలు కొన్ని వుంటాయి మనకి. నిన్నటి కంటే నేడు మెరుగ్గా జీవించడం, మనసుకు నచ్చే పనులు చేయడం వల్ల పొందగలిగే ఆనందమూ అనుభవంలోకి తెచ్చుకోవచ్చు. ఆషాడమేఘం తొంగి చూసిన వేళ.. పాషాణ హృదిలో పాట పొంగులెత్తినట్టు, శ్రావణంలో.. కావురు మబ్బుల బూజర వానకు జీవనరాగం మోగినట్టు ఆరుద్ర ఓ రుతుగీతంలో చెబుతారు. ఇలాంటి భావనల్లో పూచే ఆనందాన్ని ఆస్వాదించగలిగితే జీవితం నిత్య వసంతమే కదా.. జీవించే కళలో ఇది కూడా ఒక అంశ కదా..

'ఎవరేమన్నా ఏమనుకున్నా చంద్రా ఆగకు/
నీ మదిలో నమ్మినదానిని నీవు చేయుట మానకు..' ఇది ఆరుద్ర గీతాల్లో బహుళ ప్రచారమందింది.

తారాసతి మది దొంగిలించితే మునులూ దేవతలూ
నేరాన్నేదో చేశావని నిను నిందించారోయీ
హాలాహలమును మ్రింగిన శివునికి చలువ కూర్చగానే
చాలా యోగ్యుడవని వారే నిన్ను సమ్మతించిరోయీ

.. పురాణ గాథల్లోంచి ఓ పాఠం నేర్పే ప్రయత్నమిది. జీవితంలో సుఖదుఃఖాలు పక్కపక్కనే వుంటాయి. ప్రశంసలతో పాటు విమర్శలూ వుంటాయి. ఒక్కోసారి నిందలు కూడా భరించాల్సి వస్తుంది. అయినా ఆగవద్దనే ప్రబోధం. మల్లిక్ పాడిన ఈ గేయం ఎంతో జనాదరణ పొందింది. ఇప్పటికీ వినపడుతోంది.

లలిత గీతాల్లో పురుషులపరంగా వచ్చిన వియోగగీతాలు అరుదే. అలాంటి వాటిలో ఒకటి 'నీ చేయి నా చేయిపై వేసి' పాట. 1954లో 'తెలుగు స్వతంత్ర'లో అచ్చయిన ఈ పాట ఆర్ద్రంగా సాగుతుంది ఘంటసాల గొంతులో. బాణీ కట్టిందీ ఆయనే. ఇది ఓ ప్రేమికుడి దుఃఖగీతం. అతడు కన్నీటి గోదారి అవుతాడు. **'నా మేను నీ మ్రోల పడవేసి/ నా బ్రతుకు నీ బ్రతుకు ముడివేసి'** ముందుకు సాగుతానని చెప్పాలనుకుంటాడు. ఈ పాటలో ప్రేమికునితో **'ఉన్నాది ఆశపై కొన ఊపిరి/ కన్నీరు కాదిది గోదావరి' అనిపించడం.. మరో పాటలో ప్రేయసితో 'ఘుమ ఘుమలాడింది కొమ్మ మీద పూవు/ గుసగుసలాడింది కొమ్మలోని వలపు/ పిలిచినా వలచినా పెడమోమగు మనసూ ఒక మనసేనా'** అని ధైర్యంగా ప్రశ్న వేయించడం ఆరుద్రకే చెల్లింది. ఆయన పాటల్లో స్త్రీ చొరవగా తన భావాలను వ్యక్తం చేయడం కనిపిస్తుంది.

'వేదంలా గోదావరి ప్రవహిస్తోందే' (గానం– సంగీతం : ఘంటసాల) 'చలిగాలి వీచింది', 'నడిరేయి దాటింది' (బాలసరస్వతి) 'ఎందుకింత సంతోషమో యీ తెలుగువాళ్ళకి' 'తెలుగు పాటకు నేడు కొత్త పల్లవి పాడుతూ – తెలుగు వాకిట కొత్త రంగవల్లిక చూడుమా', 'ఆకాశవీధిలో ఎన్ని తారకలో అణగారె మనసులో అన్ని కోరికలు' 'నిరంతరం మా హృదయాంతరంలో నిండి వెలుగుజ్యోతి.. అంజలి చేకొనుమా బాపూ' మొదలైన పాటలను మంచాళ జగన్నాథరావు స్వరపరచారని, తెలుగువారిని అమితంగా ఆకట్టుకున్నాయని చిత్తరంజన్ చెప్పారు.

పరిమితులు అధిగమించి పాట కట్టడం, అవసరమైతే తాను చెప్పే విషయాన్ని బలపరిచే క్రీస్తునో బుద్ధుడినో రాముడినో నెహ్రూజీనో కలుపుకుపోవడం, ఆ దిశగా ప్రయోగాలు చేయడంలో ఆయనకు ఆయనే సాటి అనిపిస్తుంది ఆరుద్ర పాటల్ని పరిశీలించినపుడు. మంచిని పెంచడానికి ఇలాంటి విశాల దృష్టి అవసరమని కూడా అనిపిస్తుంది.

'మానవ చరిత్ర కరతలామలకమాయె' అన్న స్థితికి రచయిత చేరుకోవాలని ఆరుద్ర ఆకాంక్షించారు. 'మార్క్సిజమొక్కటే మానవాళికి మహత్తర శాస్త్రం' అని ప్రకటించారు. శ్రమైక జీవన సౌందర్యం గురించి మాట్లాడారు. ఆ సౌందర్యం చందమామ కన్నా అందమైనదన్నారు. 'దేశంలోని కష్టజీవులందరికీ కండపుష్టి కలిగే సమాజం కోసం ఆలోచనలు చేసే' వాళ్ల గురించి ఎంతో మాట్లాడిన ఆ కవి పరిశోధకునికి వినమ్రపూర్వక నివాళి.

– ఉదయలక్ష్మి వడ్లమూడి
98664 20288

'తలకోన'లో ఏం జరుగుతుందో ...

పుస్తకం

'సార్ ఉండండి!' అని గట్టిగా అరిచింది యంకమ్మ. వారు మరోసారి ఆశ్చర్యపోయి ఆమె వైపు చూశారు. అప్పటికే పాలిస్తున్న బిడ్డను భుజానికెత్తి పట్టుకుని పైకి లేచి వస్తోంది. రవికెకు ముడి కూడా వేయలేదు. శవం పోలీసుల చేతిలోనుంచి తిరిగి నేలపైకి దిగింది.

ఆమె ఎడమ భుజంపైన వున్న బిడ్డను గట్టిగా పట్టుకొని కుడిచేత్తో శవం ఎడమ చేతిని తట్టి చూసింది. ఆ చేతి పైన నల్లటి జర్రుల్లా రింగురింగులుగా కనిపిస్తున్నాయి నాలుగు అక్షరాలు. చిన్నప్పుడెప్పుడో అతను పచ్చబొట్టుతో పొడిపించుకొన్న అక్షరాలు అవి. అవే 'పుసకడు' అన్న నాలుగు అక్షరాలు. యంకమ్మకు చదువు రాదు. కానీ, అక్షరాలను గుర్తు పట్టింది. 'పుసకా' అంటూ అరచి శవం పైన తలపెట్టి గట్టిగా ఏడవ సాగింది.

ఈ వాక్యాలు వి.ఆర్.రాసాని రాసిన 'రక్తచందనం' నవల లోనివి. ఈ నవల ఇతివృత్తం శేషాచలం అడవుల్లో విస్తృతంగా పెరిగే ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించింది. ఇక్కడ పెరిగే ఎర్రచందనం చెట్లకు విదేశాల్లో ఎంతో ధర ఉంది. అందువల్ల ఈ ఎర్ర చందనాన్ని అక్రమంగా నరికి, వేరే చోటికి ఎగుమతి చేసే కరుడుగట్టిన నేరస్తుల సామ్రాజ్యమిది. ఈ నేరస్తులతో రాజకీయ నాయకులు, పోలీసులు కుమ్మక్కై ఉండటం వల్ల ఇది ఎప్పటికప్పుడు మూడు పువ్వులు, ఆరు కాయలుగా పరిఢవిల్లుతుంటుంది.

అయితే, ఈ నవల కేవలం ఈ నేర సామ్రాజ్య వికృత క్రీడల గురించే కాదు; ఈ కొండల్లో జీవించే గిరిజన జాతులు, వారి చేతివృత్తులు, అక్కడ పెరిగే వృక్ష కీటక జాతులు, సర్పాలు, అక్కడ లభించే తేనే పట్లు, రకరకాల తేనెటీగల గురించి కథలో అంతర్భాగంగా చర్చిస్తూ, సాగుతుంది. ఇందులో భాష చాలా క్లిష్టంగా ఉంటుంది. ఇక్కడుండే జాతుల్లో ప్రధానమైన వారు యానాదులు. వారి భాష, పలుకుబడులు, రాతలో అచ్చులు, హల్లులు కలిసిపోయి ఏర్పడే పదాలను పలుకుతూ, వాటి అర్థాలను సందర్భోచితంగా కలుపుకొంటూ చదువుకోవలసి ఉండటం కాస్త కష్టంగా ఉంటుంది.

ఇక కథలోకి వస్తే ... తలకోన అడవి ఎర్ర చందనం లభించే ప్రసిద్ధ స్థలం. అక్కడ ఉండే యానాది జాతుల్లో ఒకరైన మచ్చు కత్తోడు ఒక మచ్చు కత్తి చేత బుచ్చుకొని, బుట్ట ఒకటి నెత్తిన పెట్టుకొని తేనెపట్టులు కొట్టి, తేనె పట్టుకు రావడం కోసం, ఆ అడవి దారి వెంట పోతుంటాడు. దారిలో సిద్ధేశ్వరాలయం, రామ లక్ష్మణుల చెట్లు, నెలకోన సెలయేర్లను వివరిస్తూ, ఒకింత వర్ణిస్తూ సాగి పోతాడు. ఆ అడవిలో ఉండే ప్రమాదకర పాములు, నాగులు, మిన్నాగులను, కోతులను, ఇతర జాతి జంతువులను వివరిస్తాడు. ఒక సందర్శకుల గుంపులో ఉండే ఒక వ్యక్తికి నాగుపాము కరిస్తే, పసరు వైద్యం చేసి, తీగెతో కట్టు కడతాడు. వాడిని పడుకోవద్దని చెప్పి ముందుకు వెళ్తాడు. దారిలో ఒక 'వై' ఆకారంలో ఉండే 'తమరకట్టే' ఒకటి తయారు చేసుకొంటాడు. అలా ప్రయాణిస్తూ చివరకు బండపేట్లు దగ్గరకి చేరుతాడు. అక్కడ తేనెపట్లను పట్టేందుకు సిద్ధమవుతుండగా, దగ్గరలో ఉన్న ఎర్ర చందనం అడవుల్లోంచి ఏవో శబ్దాలు, ఎవరో ఎవరినో తరుముతున్న శబ్దాలు వినిపిస్తాయి మచ్చు కత్తోడికి. హఠాత్తుగా ఆ వైపు తిరిగి చూస్తాడు. అక్కడ రచయిత కావాలనే ఏం జరిగిందో పూర్తిగా వివరించకుండా ముందుకు సాగుతాడు.

ఆ మర్నాడు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఒక ప్రకటన చేస్తూ పోలీస్ జీపు గిరికీలు కొడుతోంది. ఎర్రచందనం దొంగలతో పోలీసులకు జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి చనిపోయాడని, ఆ వ్యక్తి ఎవరి వాడైనా వచ్చి గుర్తుపడితే పోలీస్ తదుపరి చర్యలు తీసుకొంటుందన్నది ఆ ప్రకటన సారాంశం. ఆ ప్రకటనకు స్పందించి సెల్వి అనే ఒక స్త్రీ, మరి కొంతమంది వ్యక్తులు వచ్చి శవాన్ని చూసి తమ వాళ్ళది కాదని చెప్పారు. అయినా వాళ్ళ మీద పోలీసుకు ఉండే సహజ అనుమానంతో వాళ్ళను భాకరా పేట అడవి శాఖ ఆఫీస్ పక్కనే ఉన్న ఠాణాకు రమ్మని తీసుకుపోతారు. శవం దగ్గర ఇద్దరు కానిస్టేబుళ్లను కాపలా ఉంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పరమేష్ నాయక్ ఎప్పటికప్పుడు జరిగిన విషయాలను ఎస్పి నాగప్ప పి.ఏ.రంగనాథంకు తెలియచేస్తుంటాడు.

ఇదిలా ఉండగా, రచయిత ఇందులో మరో మలుపు వెలుగులోకి తెస్తాడు. ఈ పి.ఏ. రంగనాథంకు శివకుమార్ అనే రచయితతో సన్నిహిత సంబంధాలు ఉంటాయి. శ్యామ్ సుందర్ అనే ఒక వ్యక్తి శివకుమార్‌కు డబ్బులిచ్చి తను రాసినట్టుగా కథలు, కవితలు శివకుమార్‌తో రాయించి, సంఘంలోని మేధావి, ఉన్నత తరగతుల వారికి దగ్గరై వారిద్వారా తన వ్యాపారాలు నడిపించుకొంటూ డబ్బులు సంపాదిస్తుంటాడు. కూటికొరకు కోటి విద్యలన్న సామెతకు సరిగ్గా సరిపోతాడు శ్యామ్ సుందర్.

శివకుమార్‌కు వివాహం కాలేదు. అప్పుడప్పుడు వ్యభిచార గృహాలకు వెళ్తుంటాడు. అలా పరిచయమైన ఆడవాళ్లను సిఐ పరమేష్ నాయక్, ఎస్పి పి.ఏ. రంగనాథాల దగ్గరకు కూడా పంపిస్తుంటాడు. అలా వీళ్ళదో ముఠా. చందనం దోపిడి అంతా ఇన్‌స్పెక్టర్ జనరల్, ఎస్పి కనుసన్నల్లోనే జరుగుతుందని, వీరికి మద్దతుగా ఆ ప్రాంతం మంత్రి ఒకరు ఉన్నారని రచయిత చెప్పేస్తాడు. ఈ ఎర్రచందనం అక్రమ రవాణా ద్వారా సంపాదించిన డబ్బులను విదేశాల్లో వ్యాపారాలలో, విలాసవంతమైన భవనాలలో పెడతారని కూడా రచయిత వివరిస్తాడు. అంతకు మించి నవలలో ఎక్కడా ప్రత్యక్షంగా వాళ్ళ పాత్ర కనిపించదు.

కాగా, ఒకామె తన భర్త తేనె తెస్తానని అడవికి పోయి, రెండు రోజులైంది. ఇంకా రాలేదెందుకో అని అనుమానపడి, భయపడి, బిడ్డనెత్తుకొని ఆ ఘటన జరిగిన చోటుకు అడ్డదోవలో పోతుంది. అక్కడ పోలీసులని అడిగి ఆ శవాన్ని చూపమంటుంది. అప్పటికే ఆ ఘటన జరిగి రెండు రోజులవటంతో, శవం వాసన వస్తుండటంతో వాళ్ళు ఇక శరీరాన్ని పూడ్చి పెట్టాలని చూస్తున్నట్టు చెబుతారు ఆవిడకు. చివరకు, ఆమె ఆ చనిపోయిన వ్యక్తి ముంజేతి మీద వేసి ఉన్న పచ్చబొట్టును బట్టి చనిపోయింది తన భర్త 'పుసకడు' అని గుర్తిస్తుంది. 'పుసకడి' అసలు పేరు ఎర్రయ్య. కానీ, ఎలుకల్ని పుసుక్కని పట్టేస్తాడు కాబట్టి అతనికి 'పుసకయ్య' అని బిరుదు పెట్టారు. తన భర్త ఎర్ర చందనం దొంగ కాదని, అడవిలో ఎలుకలు, పాములు బడతాడని, తేనే పట్లను తెంచి, మంచి తేనె తీస్తాడని, అతనిని నిష్కారణంగా పోలీస్ ఎన్‌కౌంటర్ చేశారని ఏడుస్తుంది. ఆ ఏడుపునకు పోలీసు వారి గుండె కరిగిపోతాయి.

చివరకు ఆమె అనుమతితో ఆ శవాన్ని అక్కడే పూడ్చి, ఆమెని ఎర్రవారిపాలెం ఇంటి దగ్గర దిగబెడతారు. ఎస్పికి చెప్పి, ఆమెకి ఎస్పి గారింట్లోనే పనికి కుదురుస్తారు. ఆ తరువాత కొద్దిరోజులకు మళ్ళీ ఎర్రచందనం అడవుల్లోకి దొంగలు వచ్చారన్న కబురుతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాయక్, పుసకడిని కాల్చి చంపిన (పొరపాటుగా నైనా) కానిస్టేబుల్ రమణయ్య, రెడ్డయ్యలతో, ఇంకా కొందరు పోలీస్ వారితో అడవిలోకి వెళ్తారు. ఈ సారి దొంగలకు, పోలీసులకు నిజంగా జరిగే దాడిలో రమణయ్య చనిపోతాడు. అలా పై అధికారులూ, దొంగ చాటుగా అక్రమ రవాణా చేసి డబ్బులు సంపాదించుకొనే రాజకీయ నాయకులు బాగానే ఉన్నారు. మధ్యలో అమాయకులు, పోలీసులు చనిపోతుంటారని చెబుతారు రచయిత.

అడవిలో నివసించే జాతుల భాష, అక్కడి వారి జీవితవిధానం నవలకు బలం చేకూరుస్తుంది. అక్కడక్కడా రచయిత నాగరిక భాష, యానాది భాషా రెండూ కలగలపటం కనిపిస్తుంది. కొన్ని యానాది భాషా పలుకుబడులు ఆసక్తికరంగా ఉంటాయి. 'అబ్బునంతలావు', 'వట్టికాలు లావు', 'ఎలుగొడ్లు', 'నక్కవరుళ్లు', 'తమర కట్టే', 'తీంద్ర పొద', 'మోసుకొమ్మ', 'సమరాల చెట్టు', 'బిన్నె మన పని కానిచ్చుకొని', 'పొద్దు గూకే గుందికి' ... వంటివి ఆసక్తికరంగా ఉంటాయి. ఇవన్నీ తక్కువ విద్యావంతులైన యానాది జాతివారి వాడుకలో వచ్చిన పదాలు అయి ఉండవచ్చు. లోతుగా అధ్యయనం చేస్తేగాని ఈ పదాల అసలు రూపం, వాడుకలో ఎలా మారిందో తెలియదు. రెండు రోజులైంది అనడానికి 'రెండు రోజులైపూడిసిందట' అన్న ప్రయోగం కనిపిస్తుంది. భాషా శాస్త్రవేత్తలకు, ఈ రంగంలో కథలు, నవలలు రాద్దామనుకొనే ఔత్సాహిక రచయితలకు కొంతకాలం ఈ జాతి మనుషుల మధ్య, వారి ఆవాసాల్లోఉండటం తప్ప వేరే ప్రామాణిక మార్గం లేదు.

– డా. కొప్పరపు నారాయణ మూర్తి
76719 09759

సింగిల్ పేజీ కథల పోటీ

వంశీ ఆర్ట్ థియేటర్స్, సాహితీకిరణం మాసపత్రిక ఆధ్వర్యాన రామరాజు వేంకట సుబ్బారావు– లక్ష్మీనరసమ్మ స్మారక అంతర్జాతీయ స్థాయి సింగిల్ పేజీ కథల పోటీకి రచనలకు ఆహ్వానం. ప్రథమ బహుమతి రూ. 5000, ద్వితీయ బహుమతి రూ.3000, తృతీయ బహుమతి రూ.2000, 10 ప్రత్యేక బహుమతులు రూ.1000 చొప్పున ఉంటాయి. కథలు సామాజిక అంశాలను స్పృశించే విధంగా ఉండాలి. డిటిపిలో ఒక ఎ4 పేజీకి మించరాదు. బహుమతి కథలతో సహా ఎంపిక చేసిన మరో 41 కథలు అంటే మొత్తం 54 కథలతో వంశీ ఆర్ట్ థియేటర్స్ ఒక సంకలనం ప్రచురిస్తుంది. కథలను 30.09.2025లోగా **'ఎడిటర్ సాహితీకిరణం, 11-13-154, అలకాపురి, రోడ్ నెం.3,హైదరాబాద్ - 500102' చిరునామాకు పంపాలి.**

– పొత్తూరి సుబ్బారావు

గురజాడ స్మారక నాటిక రచనల పోటీ- 2025

గురజాడ ఫౌండేషన్ (అమెరికా–భారత్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక రచనల పోటీకి ఆహ్వానం. మొదటి బహుమతి: రూ: 10000, రెండవ బహుమతి: రూ: 8000, మూడవ బహుమతి: రూ: 5000. కొన్ని కన్సొలేషన్ బహుమతులు కూడా ఉంటాయి. రచనలు ప్రదర్శనకు అనుకూలంగా ఉండాలి. అనువాదాలూ, అనుసరణలూ, గత ప్రదర్శిత ఇతివృత్తాలూ కాని కొత్త నాటికలు కావాలి. ప్రదర్శనలో 40 – 50 నిముషాలు ఉండాలి. రాజకీయ, మత, కుల ప్రస్తావనలు లేకుండా సమకాలీన సామాజిక అంశాలపై రాయొచ్చు. సున్నితమైన హాస్యం అభిలషణీయం. రచనలను పిడిఎఫ్ చేసి **editor@prakasika.org** కి ఈమెయిల్ ద్వారా 02 అక్టోబర్ 2025లోగా పంపాలి. మరిన్ని వివరాలకు హేమాద్రి ప్రసాద్‌ని **whatsapp** ద్వారా (91 78932 74383), డాక్టర్ గోపాలకష్ణని **editor@prakasika.org** ద్వారా సంప్రదించవచ్చు.

– గురజాడ ఫౌండేషన్

ఎన్‌డిఎ ఓటమే లక్ష్యంగా సిపిఎం విస్తృత ప్రచారం

బీహార్‌లో 11 భారీ సమావేశాల నిర్వహణ

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

బీహార్‌లో బిజెపి, నితీష్‌కుమార్ నేతృత్వంలోని ఎన్‌డిఎ ఓటమే లక్ష్యంగా సిపిఎం బీహార్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. ఆగస్టు 12 నుంచి 29 వరకు ఎంపిక చేసిన పది జిల్లాల్లో 11 నియోజకవర్గ స్థాయి సమావేశాలను నిర్వహించింది. అదే సమయంలో ఆగస్టు 17 నుంచి 30 వరకు ఇండియా బ్లాక్ నిర్వహిస్తోన్న రాష్ట్రవ్యాప్త ఓటరు అధికార్ యాత్రలో కూడా పాల్గొంది. 11 సమావేశాల్లో 7,000 మందికి పైగా ప్రముఖ పార్టీ, ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. సిపిఎం సిట్టింగ్ సీట్లు విభూతిపూర్ (సమస్తిపూర్ జిల్లా), మాఝి (సరణ్ జిల్లా)లలో కూడా సమావేశాలు నిర్వహించినట్టు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే తెలిపారు. గతసారి తాము స్వల్ప తేడాతో కోల్పోయిన స్థానాలైన మతిహాని (బెగుసరాయ్ జిల్లా), పిప్రా (తూర్పు చంపారణ్ జిల్లా)లలో కూడా భారీ సమావేశాలను నిర్వహించామని చెప్పారు. ఈ నాలుగు స్థానాలు రాష్ట్ర కమిటీ మొదటి ప్రాధాన్యత జాబితాలోని ఉన్నాయని తెలిపారు.

రాష్ట్ర కమిటీ రెండో ప్రాధాన్యత జాబితాలో ఏడు సీట్లను గుర్తించిందని, వీటి కోసం సమావేశాలు పూర్ణియా (డిస్ట్ పూర్ణియా), బిస్ఫీ (మధుబని), పర్బట్టా (ఖగారియా), మెహసి (సహర్సా), బహదూర్‌పూర్ (దర్భంగా), నౌతాన్ (పశ్చిమ చంపారన్), మొహియుద్దీన్ నగర్ (సమస్తిపూర్)లలో జరిగాయని అన్నారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే ఎనిమిది సమావేశాల్లో పాల్గొనగా, మరో పొలిట్ బ్యూరో సభ్యులు ఎ.విజయ రాఘవన్ మూడు సమావేశాల్లో పాల్గొన్నారు. వీరితో పాటు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు, రాష్ట్ర కార్యదర్శి లాలన్ చౌదరి, కేంద్ర కమిటీ సభ్యుడు అవధేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అజయ్ కుమార్ (ఎమ్మెల్యే), రాజేంద్ర ప్రసాద్ సింగ్, ప్రభురాజ్ నారాయణరావు, వినోద్‌కుమార్, శ్యామ్‌భారతి, అహ్మద్ అలీ, రణధీర్ యాదవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు సత్యేంద్ర యాదవ్, ఎమ్మెల్యే రాజమంగళ్ ప్రసాద్ తదితరులు తమ సొంత జిల్లా సమావేశాల్లో పాల్గొన్నారు.

ఈ సమావేశాలన్నీ మంచి ప్రభావాన్ని చూపాయని అశోక్ ధావలే అన్నారు. ఎందుకంటే ఈ సమావేశాలు ఇండియా బ్లాక్‌ను బలోపేతం చేయడంతోపాటు బిజెపి - ఎన్‌డిఎను ఎలాగైనా ఓడించాలనే రాజకీయ దిశను, ఈ కీలకమైన ఎన్నికల్లో పార్టీని స్వతంత్రంగా బలోపేతం చేసే సంస్థాగత కర్తవ్యాన్ని స్పష్టం చేశాయని పేర్కొన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు, కార్పొరేట్ - మతతత్వ, నయా ఫాసిజం తీవ్రమైన ప్రమాదం, అవినీతి, నేరపూరిత బిజెపి - కేంద్ర ఎన్నికల సంఘం బంధంపై కూడా ఈ సమావేశాలు దృష్టి సారించాయని పేర్కొన్నారు. ఈ నెల 1న పాట్నాలో జరిగే ఇండియా బ్లాక్ .. ఓటరు అధికార్ యాత్ర ముగింపు ర్యాలీని విజయవంతం చేయాలని ఈ సమావేశాల్లో సిపిఎం పిలుపునిచ్చింది. ఈ ర్యాలీలో సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ కూడా ప్రసంగిస్తారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే

ఓటర్ అధికార్ యాత్రలో సిపిఎం నేతలు

బీహార్‌లో ఆగస్టు 17 నుంచి 30 వరకు జరిగిన ఇండియా బ్లాక్ రాష్ట్రవ్యాప్త భారీ ఓటర్ అధికార్ యాత్రలో సిపిఎం నేతలు పాల్గొన్నారు. కేంద్రంలోని మోడీ-షా నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వానికి, రాష్ట్రంలోని నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి వ్యతిరేకంగా "ఓటు చోర్, గడ్డి ఛోడ్" అనే ప్రధాన నినాదంతో ఇండియా బ్లాక్ పార్టీలు, ఇతరుల నేతృత్వంలో వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చారని అశోక్ ధావలే తెలిపారు. రెండు వారాల యాత్ర భారీ ప్రభావాన్ని చూపిందన్నారు. ఆగస్టు 17న ససారంలో జరిగిన ప్రారంభ సమావేశంలో సిపిఎం తరపున మాజీ పొలిట్ బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ ప్రసంగించారు. మాజీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అరుణ్ కుమార్ మిశ్రా, కేంద్ర కమిటీ సభ్యుడు అవధేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, ఎమ్మెల్యే అజయ్ కుమార్ యాత్రలో పాల్గొన్నారు. ఆగస్టు 30న భోజ్‌పూర్ జిల్లాలోని అరాలో జరిగిన చివరి భారీ బహిరంగ సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే ప్రసంగించారు.

లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడి

బ్యూఫోర్ట్ రిడ్జ్ : ఇజ్రాయిల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) ఆదివారం దక్షిణ లెబనాన్‌లోని బ్యూఫోర్ట్ రిడ్జ్ ప్రాంతంలో వైమానిక దాడులు చేశాయి. దాడి వల్ల అడవిలో మంటలు చెలరేగాయని, పలు ఇళ్లు ధ్వంసమయ్యాయని లెబనాన్ మీడియా వర్గాలు తెలిపాయి. హిజ్బుల్లా సైనిక కార్యకలాపాలు నిర్వహిస్తుందని ఇజ్రాయిల్ ఆరోపిస్తుంది. అక్కడ అటువంటివి జరుగుతున్నట్లు లెబనాన్ ధ్రువీకరించలేదు. 2024 నవంబర్‌లో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికి ఇజ్రాయిల్ ఉల్లఘిస్తుందని, హిజ్బుల్లా కార్యకలాపాల పేరుతో తమ భూభాగంపై దాడులకు తెగబడుతుందని లెబనాన్ విమర్శించింది. లెబనాన్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు, స్వతంత్ర సంస్థలు దాడి చేసిన ప్రాంతంలో హిజ్బుల్లా సైనిక కార్యకలాపాలు నిర్వహిస్తునట్లు ఆధారాలు లేవని పేర్కొన్నాయి.

మిలటరీ చీఫ్ మహమ్మద్ సిన్వర్ మృతిచెందినట్లు హమాస్ ధ్రువీకరణ

గాజా : తమ మిలటరీ చీఫ్ మహమ్మద్ సిన్వర్ ఇజ్రాయిల్ దాడిలో మరణించినట్లు హమాస్ ఆదివారం ధ్రువీకరించింది. వైమానిక దాడిలో హమాస్ చీఫ్ మరణించినట్లు ఇజ్రాయిల్ ప్రకటించిన మూడు నెలల తర్వాత ఈ ప్రకటన వెలువడింది. అమరవీరుల సైనిక కౌన్సిల్‌గా అభివర్ణిస్తూ .. శనివారం హమాస్ విడుదల చేసిన ఇతర రాజకీయ, సైనిక నేతల ఫొటోల్లో మహమ్మద్ సిన్వర్ ఫొటో కూడా ఉంది. 2023 అక్టోబర్ 7 ఇజ్రాయిల్‌పై దాడికి సూత్రధారిగా పేర్కొంటున్న యాహ్యా సిన్వర్ సోదరుడే మహమ్మద్ సిన్వర్. కమాండర్ మొహమ్మద్ దీఫ్ మృతి తర్వాత సిన్వర్ అల్ -కస్సామ్ బ్రిగేడ్స్ సైనిక మండలికి నేతృత్వం వహించినట్లు సమాచారం.

ఈ ఏడాది జూన్‌లో సెంట్రల్ గాజాలోని ఖాన్ యూనిస్‌లోని యూరోపియన్ ఆస్పత్రి కింద వున్న సొరంగంలో మహమ్మద్ సిన్వర్ మృతదేహాన్ని గుర్తించినట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. మే 13న అతనిని హతమార్చినట్లు సైన్యం తెలిపింది. ఇజ్రాయిల్ దాడుల్లో ఇప్పటివరకు సుమారు 63,371మంది పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

భారత సంతతివారే లక్ష్యం

- వలసలకు వ్యతిరేకంగా ఆస్ట్రేలియాలో నిరసనలు
- ఆందోళనలను ఖండించిన అక్కడి రాజకీయ నేతలు

సిడ్నీ : వలసదారులకు వ్యతిరేకంగా ఆస్ట్రేలియాలో ఆందోళనలు జరిగాయి. ఈ ర్యాలీలలో భారతీయ వలసదారును ఆందోళనకారులు లక్ష్యంగా చేసుకున్నారు. ఈ నిరసన ర్యాలీలను ఆస్ట్రేలియాలోని ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఖండించాయి. ఇవి ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయని తెలిపాయి. ఇవి 'నియో - నాజీ'లతో ముడిపడి ఉన్నాయని ఆరోపించాయి. 'మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా' పేరిట ఆస్ట్రేలియాలోని అన్ని ప్రధాన నగరాల్లో ఈ ర్యాలీలు జరిగాయి. సిడ్నీ, మెల్‌బోర్న్, కాన్‌బెర్రా, ఇతర నగరాలలో ఆందోళనకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా జనాభాలో భారత సంతతి జనాభా సంఖ్య మూడు శాతంగా ఉన్నది.

రాజకీయ వర్గాల నుంచి ఖండనలు

అక్కడి రాజకీయ వర్గాల నుంచి ఈ ర్యాలీలకు వ్యతిరేంగా గళం వినిపించింది. ఫెడరల్ లేబర్ మినిస్టర్ ముర్రే వాట్ ఆందోళనలను ఖండించారు. వీటిని నియో-నాజీ గ్రూపులు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. తమ దేశంలో విభజనకు అవకాశం లేదని ఆ దేశ హోం మంత్రి టోనీ బుర్కే అన్నారు. హింసకు, రేసిజమ్, బెదిరింపులకు ఇక్కడ స్థానం లేదని ప్రతిపక్ష నేత సుస్సాన్ లే ఓ వీడియోలో తెలిపారు.

భారతీయుల్లో ఆందోళన

తాజా నిరసన కార్యక్రమాలు ఆస్ట్రేలియాలోని భారతీయుల్లో ఆందోళన కలిగిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. చదువు, ఉద్యోగరీత్యా అక్కడికి వెళ్లాలనుకునే వారిపై తాజా పరిణామం ప్రభావం చూపే అవకాశమున్నదని అంచనా వేస్తున్నారు.

భారత్‌పై మీరూ ఆంక్షలు విధించండి

యూరప్ నేతలకు అమెరికా సలహా

వాషింగ్టన్ : భారత్‌పై ఇప్పటికే ఆంక్షలు విధించిన అమెరికా ఇప్పుడు యూరోపియన్ దేశాలు కూడా తన బాటలోనే నడవాలని సూచిస్తోంది. భారత్ నుంచి చమురు, సహజ వాయువు కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేయాలని సలహా ఇస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపని పక్షంలో భారత్‌పై ఆంక్షలు విధిస్తానని హెచ్చరించానని, అదే విధంగా యూరప్ కూడా సెకండరీ టారిఫ్‌లు విధించాలని ట్రంప్ ప్రభుత్వం కోరుతోంది. రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేస్తున్నందున అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాన్ని విధించడం పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. రష్యా చమురును అత్యధికంగా కొనుగోలు చేస్తున్నది చైనాయేనని, యూరప్ కూడా రష్యా నుంచి నిరంతరాయంగా ఇంధన ఉత్పత్తులు కొంటోందని గుర్తు చేసింది. చైనా, యూరప్ దేశాలు ట్రంప్ సుంకాల నుంచి తప్పించుకున్నాయని తెలిపింది. భారత్‌పై ట్రంప్ సుంకాలను సమర్థించడం కానీ, వ్యతిరేకించడం కానీ యూరోపియన్ దేశాలు చేయడం లేదు.

బీహార్ ఓటర్ల జాబితాలో చేర్చండి

33 వేల మందికి పైగా దరఖాస్తు

ఆర్‌టిఐ ప్రశ్నలకు సమాధానమివ్వని ఇసిఐ

89 లక్షల ఫిర్యాదులను తిరస్కరించారు : కాంగ్రెస్

పాట్నా : బీహార్‌లో కొనసాగుతున్న ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో క్లెయిమ్‌లు, అభ్యంతరాలను దాఖలు చేయడానికి గడువు ముగిసింది. భారత ఎన్నికల కమిషన్ (ఇసి) ఆదివారం (ఆగస్టు 31, 2025) 33,326 మంది ఓటర్ల జాబితాలో తిరిగి చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపింది.

ఆగస్టు 1న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 7.24 కోట్ల మంది ఉన్నారు, సర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ప్రచురించిన ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల పేర్లు తీసివేసింది. ఇసి చర్యపై ప్రతిపక్షాలు, ప్రజలు, సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. అనంతరం ఓటర్ల జాబితాలో చేర్చాలని 33,326 మంది దరఖాస్తులు దాఖలు చేశారని ఇసి తెలిపింది. ఇటీవల 18 ఏళ్లు నిండి ఓటు వేయడానికి అర్హత సాధించిన కొత్త ఓటర్ల సంఖ్య పెరిగింది. 15,32,438 దరఖాస్తులు వచ్చాయని ఎన్నికల సంఘం ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చబడిన పేర్లను సవాలు చేస్తూ 2,07,565 అభ్యంతరాలు దాఖలయ్యాయి.

సోమవారం (సెప్టెంబర్ 1, 2025), ముసాయిదా జాబితాపై వాదనలు, అభ్యంతరాలను దాఖలు చేయడానికి గడువును పొడిగించాలని కోరుతూ రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి), ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించనుంది.

ఆర్‌టిఐ ప్రశ్నలకు సమాధానం లేదు..

సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద అడిగిన ప్రశ్నలకు ప్రతిస్పందనగా, సర్ ప్రక్రియ ఆధారంగా నిర్వహించాలనే నిర్ణయం ఆధారంగా లేదా 2003లో చివరిగా ఇంటెన్సివ్ ఓటర్ల జాబితా సవరణ కోసం ఆర్డర్ కాపీని ఇవ్వటానికి ఇసి నిరాకరించింది.

పారదర్శకత కార్యకర్త అంజలి భరద్వాజ్ ఎన్నికల కమిషన్‌కు రెండు వేర్వేరు ఆటిఐలను దాఖలు చేశారు.

మొదటి ఆర్‌టిఐలో.. కార్యకర్త 2025లో దేశవ్యాప్తంగా సర్‌ను ప్రారంభించాలని ఈసీ నిర్ణయించిన ఏదైనా స్వతంత్ర మదింపు లేదా అధ్యయనం లేదా విశ్లేషణ ఇవ్వాలని కోరారు. సర్‌తో సంబంధం ఉన్న అన్ని ఫైళ్ల కాపీలను అందజేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు.

దాని ప్రతిస్పందనగా.. జూన్ 24 నాటి ఇసి మార్గదర్శకాన్ని సూచించాలని భరద్వాజ్‌ను కోరింది, ఇది లింక్‌ను అందిస్తూ దాని వెబ్‌సైట్‌లో "స్వీయ వివరణాత్మకమైనది . అందుబాటులో ఉంది" అని పేర్కొంది. "ఇంకా, కమిషన్‌లో ఎటువంటి (ఎస్‌ఐసి) సమాచారం అందుబాటులో లేదు" అని అది పేర్కొంది.

రెండవ ఆర్టీఐ దరఖాస్తులో.. 2003లో బీహార్‌లో ఓటర్ల జాబితాల ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించిన ఆర్డర్ లేదా నోటిఫికేషన్ కాపీని కోరారు. 2003లో ఆ ఇంటెన్సివ్ రివిజన్ కోసం జారీ చేసిన మార్గదర్శకాల కాపీని కూడా ఆమె కోరారు. కానీ, ఇసి నిరాకరించింది. జూన్ 24 నాటి ఆర్డర్‌కు లింక్‌ను మళ్లీ అందించింది. కేంద్రఎన్నికల సంఘం వ్యవహరించినతీరు బీహార్ ఎన్నికలు ఎంత వరకు పారదర్శకంగా జరుగుతాయన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

89 లక్షల ఫిర్యాదులు చేసిన కాంగ్రెస్ అన్నింటినీ తిరస్కరించిన ఇసి

ఎస్‌ఐఆర్‌లో అక్రమాలపై 89 లక్షల ఫిర్యాదులు చేశామని, అన్నింటినీ ఎన్నికల కమిషన్ తిరస్కరించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పవన్ ఖేరా ఆదివారం తెలిపారు. బీహార్‌లో ఎస్‌ఐఆర్‌ను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆదివారం పాట్నాలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలగించిన ఓట్లపై ఏ పార్టీ నుంచి ఫిర్యాదులు రావడం లేదని ఇసి చెబుతుందని, కానీ ఎస్‌ఐఆర్‌లో అవకతవకలకు సంబంధించి కాంగ్రెస్ 89 లక్షల ఫిర్యాదులను తమ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్‌ఎలు) ద్వారా చేశామని, వాటన్నింటినీ ఇసి తిరస్కరించిందని తెలిపారు. వ్యక్తుల ద్వారా మాత్రమే ఫిర్యాదులను స్వీకరిస్తామని, రాజకీయపార్టీల ద్వారా ఫిర్యాదులను స్వీకరించబోమని బిఎల్‌ఎలకు ఇసి స్పష్టంగా చెప్పిందని ఖేరా తెలిపారు. ఎన్నికల కమిషన్ తీరుపై సందేహాలున్నాయని, ఎస్‌ఐఆర్‌ను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీహార్‌లో 90,540 బూత్‌ల నుంచి 65 లక్షల మంది ఓటర్ల పేర్లను ముసాయిదా జాబితా నుంచి తొలగించారని చెప్పారు. 20,368 బూత్‌ల నుంచి 100 మంది కంటే ఎక్కువ పేర్లను తొలగించారని, 1,988 బూత్‌ల నుంచి 200 మంది కంటే ఎక్కువ పేర్లను తొలగించారని తెలిపారు. ఒకే ఓటరుకు రెండు ఇపిఐసి నంబర్లు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు.

ప్రతి ఓటరుకూ ఐడి ఉండాల్సిందే

- దీనిపై ఆదేశాలిస్తా : ట్రంప్

వాషింగ్టన్ : 2020 ఎన్నికల్లో తాను పరాజయం పొందడానికి ప్రస్తుత వ్యవస్థే కారణమని, దానిని ప్రక్షాళన చేస్తానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. ప్రతి ఓటరకూ గుర్తింపు కార్డు తప్పనిసరి చేస్తూ తాను త్వరలోనే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేస్తానని ఆదివారం తన ట్రూత్ సోషల్ వేదికలో తెలియజేశారు. ఇకపై ఓటింగ్‌లో మెయిల్ విధానమనేదే ఉండదని, తీవ్ర అనారోగ్యానికి గురైన వారికి, సైన్యంలో పనిచేస్తూ దూరంగా ఉన్న వారికి మాత్రమే ఆ వెసులుబాటు ఉంటుందని చెప్పారు. 2020 అధ్యక్ష ఎన్నికలలో పెద్ద ఎత్తున అవకతవకలు జరగడం వల్లే జో బైడెన్ చేతిలో ఓడిపోయానన్నది ట్రంప్ ఆరోపణ. అమెరికా పౌరులు కాని వారు భారీగా ఓటు వేశారని ట్రంప్, రిపబ్లికన్ భాగస్వాములు అప్పట్లో ఆరోపణలు చేశారు. ఇవిఎంల వినియోగాన్ని కూడా ట్రంప్ చాలా కాలంగా వ్యతిరేకిస్తున్నారు. వాటికి బదులు పేపర్ బ్యాలెట్‌ను ఉపయోగించి ఓట్లను లెక్కించాలని కోరుతున్నారు. ఫెడరల్ ఎన్నికలలో ఓటేయాలంటే పౌరసత్వాన్ని నిరూపించే పత్రాలు చూపాలని మార్చిలో జారీచేసిన కార్యనిర్వాహక ఆదేశాలలో ట్రంప్ స్పష్టం చేశారు. ఎన్నికల తేదీ నాటికి బ్యాలెట్లన్నీ చేరుకోవాల్సిందేనని ఆయన ఆ ఆదేశాలలో తెలిపారు.



అమెరికాకుమరిన్ని పోస్టల్ సేవలు బంద్

ప్రతీకార సుంకాలతో విరుచుకుపడుతున్న అమెరికాపై భారత్ సహా పలు దేశాలు పోస్టల్ సర్వీసులు నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారత తపాలాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా కస్టమ్స్ విభాగం జారీ చేసిన కొత్త నిబంధనల్లో స్పష్టత లేకపోవడంతో అన్ని రకాల పోస్టల్ సేవలను నిలిపివేస్తున్నట్టు ఇండియా పోస్ట్ వెల్లడించింది. 100 డాలర్ల వరకూ విలువవున్న బహుమతులు, లేఖలు, డాక్యుమెంట్ల సేవలు యథాతథంగా కొనసాగుతాయని ఇటీవల ప్రకటించగా.. తాజాగా అవి కూడా నిలిచిపోనున్నాయి. పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని, సాధ్యమైనంత త్వరగా వీటిని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇప్పటికే బుకింగ్ చేసిన పార్శిళ్లు చేరని పక్షంలో.. పోస్టల్ చార్జీలను కస్టమర్లకు తిరిగి చెల్లిస్తామని వెల్లడించింది. జులై 30వ తేదీన ట్రంప్ యంత్రాంగం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఆగస్టు 29వ తేదీ నుంచి 100 డాలర్లకుపైగా విలువున్న పార్శిళ్లపై అమెరికా కస్టమ్స్ సుంకాలు అమల్లోకి వచ్చాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం అంతర్జాతీయ పోస్టల్ నెట్‌వర్క్, అమెరికా కస్టమ్స్, సరిహద్దు రక్షణ (సిబిపి) విభాగం ఆమోదించిన 'క్వాలిఫైడ్ పార్టీ'ల ద్వారా వస్తువులను రవాణాచేసే సంస్థలే సుంకాలు వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకు ఎలాంటి విధానాన్ని అనుసరించాలన్న దానిపై పూర్తి స్థాయి స్పష్టత లేకపోవడంతో అమెరికాకు విమానాలను నడిపే సంస్థలు తపాలా పార్శిళ్లను స్వీకరించడానికి నిరాకరించాయి. దీంతో పార్శిళ్ల బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు తపాలాశాఖ ప్రకటించింది. ఇదే కారణంతో దాదాపు 25 దేశాలు కూడా అమెరికాకు పోస్టల్ సర్వీసులను నిలిపివేశాయి.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ కుటుంబ న్యాయస్థానం, విశాఖపట్నం
ఎఫ్.సి.ఓ.పీ: 226/2024

మధ్య:
టోలాపు శ్రీహర్షితా ...వాది
మరియు:
ఏటుకూరి సుకేష్ ...ప్రతివాది

ప్రతివాదికి నోటీసు

1. ఏటుకూరి సుకేష్, S/o. శ్రీ కృష్ణ, సుమారు 27 సంవత్సరాలు, F.NO. 502, 5వ అంతస్తు, దుర్గా హైట్స్, గరికపర్రు, విజయవాడ-65

ప్రత్యామ్నాయ నోటీసు

పైన పేర్కొన వాది మొదటి ప్రతివాది అయినా మీపై విడాకుల కేసు దాఖలు చేసి వున్నారు. మీ చిరునామాకు కోర్ట్ వారు నోటీసులు వంపిన మీరు కావాలని అందుకొనలేదు. అందువలన కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారం ప్రత్యామ్నాయ సర్వీస్ కింద మీ హాజరు కొరకు ఈ నోటీసు. పైన పేర్కొన గౌరవ కోర్ట్ వారు మీ హాజరు నిమిత్తము **తేది.13-09-2025కి వాయిదా** వేసి వున్నారు. కావున మీరు స్వయముగా కానీ మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గాని పైన పేర్కొన కోర్ట్‌లో **తేదీ.13-09-2025 ఉదయం 10.30 గంటలకు** హాజరు అయ్యి మీ యొక్క సమాధానము దాఖలు చేసికొనవలేను. మీరు గైర హాజరు అయినట్టు అయితే మీ పరోక్షమున కోర్టువారు తీర్మానించెదరు అని తెలియ పరచడమైనది.

// (గౌరవ కోర్టువారి ఉతర్వులమేరకు) //
సాకా రాజేంద్ర ప్రసాద్
బీ.జీ.చంద్రశేఖర్, తరుణ్ సాకా
పిటిషనర్ తరపు న్యాయవాది

విశాఖపట్నం
29-08-2025

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ రఘురామ్ మట్టా, తండ్రి: కాశీవిశ్వనాథరావు, డి.నెం. 2-15, రామాలయం దగ్గర మెయిన్ రోడ్, ...
[illegible]

తేది: 19.08.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఫారం నం. ఐఎన్‌సి-26
(కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 అనుసరించి)
కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసును ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రంనకు మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన
కేంద్ర ప్రభుత్వం, ఆగ్నేయ విభాగం, హైదరాబాద్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 యొక్క సబ్-రూల్ (5) విషయంలో
మరియు
జావికా సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, దీని రిజిస్టర్డు ఆఫీసు: నం.10/74, బలరామునిపేట, మచిలీపట్నం, శ్రీకాకుళం, కృష్ణా-521001, ఆం.ప్ర. విషయంలో
....పిటీషనర్

ఇందుమూలంగా సర్వజనులకు **ప్రకటన** ఇవ్వడమేమనగా, కంపెనీ దాని రిజిస్టర్డు ఆఫీసును **"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం"** నుండి **"తెలంగాణ"**కి మార్చుటకు కంపెనీకి వీలుగా **శుక్రవారం, 22 ఆగస్టు, 2025**న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశం వద్ద చేసిన ప్రత్యేక తీర్మాణం యొక్క నియమాలలో కంపెనీ యొక్క మెమోరండం ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు ఆమోదం కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వంనకు కంపెనీ దరఖాస్తుచేయ ప్రతిపాదిస్తుంది.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ఎవరైనా వ్యక్తికి ఏవేని ఆసక్తి కలిగియున్న వారు, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలు చూపుతూ, ఒక అఫిడవిట్ మద్దతు ద్వారా, దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దాని రిజిస్టర్డు ఆఫీసుకు ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు (14) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి అందజేయవచ్చును లేదా అందజేయుటలో కారకులు కాగలరు లేదా రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును.

జావికా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
శ్రీ మొరిశెట్టి శివరామ కృష్ణ,
డైరెక్టర్
డిఐఎన్: 0861861.

తేది: 30-08-2025
ప్రదేశం: మచిలీపట్నం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఉయ్యూరు బ్రాంచి (63960)
కాటూరు రోడ్డు, ఉయ్యూరు, కృష్ణాజిల్లా, ఏపి-521165.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Schedule-6) (Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఉయ్యూరు బ్రాంచి (63960)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **1. శ్రీ చమిడిశెట్టి ఆదిశేషయ్య,** తండ్రి: కాసయ్య, డి.నెం. 69-3-18, నల్లూరి సత్యానారాయణ నగర్, ఎన్.ఎస్.ఎం. పబ్లిక్ స్కూల్ దగ్గర, పటమట, విజయవాడ-520010. **2. శ్రీమతి చమిడిశెట్టి మల్లమ్మ,** భర్త: ఆదిశేషయ్య, డి.నెం. 69-3-18, నల్లూరి సత్యనారాయణ నగర్, ఎన్.ఎస్.ఎం. పబ్లిక్ స్కూల్ దగ్గర, పటమట, విజయవాడ-520010. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 50,81,461.91** (అక్షరాలా యాభై లక్షల ఎనభై ఒక్క వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఛార్జీలు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 19-05-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువుకోవల్సిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారము **తేదీ. 30-08-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 50,81,461.91** (అక్షరాలా యాభై లక్షల ఎనభై ఒక్క వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (నోటీసు జారీ చేసిన తర్వాత వసూలైన మొత్తం మినహాయించబడింది).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణాజిల్లా, విజయవాడ-520010, పటమట, నల్లూరి సత్యనారాయణ నగర్, పటమట జిల్లా సబ్-రిజిస్ట్రార్ ఫైల్, ఆర్.ఎస్.నెం. 63/15, పాత అసెస్‌మెంట్ నెం. 32779ఏ/2, కొత్త అసెస్‌మెంట్ నెం. 253918, పాత డోర్ నెం. 67-3-9/4-2, క్రొత్త డోర్ నెం. 69-3-1/3బిలో 121 చదరపు గజాల విస్తీర్ణం గల ఆర్.సి.సి. భవనంకు హద్దులు: **తూర్పు:** ముద్ద రమణ గారి ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** పాత డ్రైనేజీ మరియు కాలువ, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి.

తేది: 30.08.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: ఉయ్యూరు — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్ : U65923K12010PIC039179, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబై- 400093.

డిమాండ్ నోటీసు

[illegible]

తేది : 01.09.2025, ప్రదేశం : కృష్ణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: దోశ హౌస్, నెం 1, సి.ఎఫ్.ఐ., నెం 54 & 55, 4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032

స్వాధీనతా ప్రకటన (అనుబంధం-4) (రూల్ 8(1) క్రింద)

[illegible]

తేది: 28-08-2025
ప్రదేశం: ఎన్‌టిఆర్ జిల్లా — అధీకృత అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

'ఆఫ్‌షోర్' నిర్వాసితులకు తిప్పలు

- నిర్మాణానికి నోచుకోని మురుగు కాలువలు, సిసి రోడ్లు
- అసంపూర్తిగా భవన నిర్మాణాలు
- పనులు చేపట్టేందుకు ముందుకు రాని కాంట్రాక్టర్లు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

ప్రజాశక్తి- పలాస (శ్రీకాకుళం జిల్లా)

నివాసగృహాలతో పాటు ఆధారపడిన పంట భూములను త్యాగం చేసిన ఆఫ్‌షోర్ నిర్వాసితులకు తిప్పలు తప్పడం లేదు. నిర్వాసితుల కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. నిర్వాసిత కాలనీలో అభివృద్ధి పనులు ఎక్కడెక్కడ నిలిచిపోయాయి. దీంతో అవస్థలు పడుతున్నారు. నిర్వాసితుల కాలనీ అభివృద్ధికి కేటాయించిన నిధులు గత ప్రభుత్వం పక్కదారి పట్టించడంతో చేసిన పనులకు సంబంధించి ఒక్క రూపాయి చెల్లించకపోవడంతో ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నిలిచిపోయాయి.

పలాస మండలంలోని రేగులపాడు వద్ద నిర్మిస్తున్న ఆఫ్‌షోర్ రిజర్వాయరు పనులతో రేగులపాడు, నందిగాం, మెళియాపుట్టి మండలంలోని శారదాపురం, చిన్నగురువూరు, చీపురుపల్లి, దాసుపురం తదితర ప్రాంత ప్రజలు తమ పంట భూములతో పాటు నివాస గృహాలను ఖాళీ చేశారు. ప్రభుత్వం నిర్వాసితులకు డబ్బులతో పాటు స్థలాన్ని కేటాయించింది. అందులో భాగంగానే పలాస మండలం రామకృష్ణాపురం, గోపీవల్లభపురం, మెళియాపుట్టి మండలం దాసుపురం రెవెన్యూ పరిధిలో ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించింది. 250 ప్లాట్లు ఏర్పాటు చేసి నిర్వాసితులకు అప్పగించింది. ప్రస్తుతం శారదపురంలోని 109 కుటుంబాలు, చిన్నగురువులు 34 కుటుంబాలు, రేగులపాడు 40 కుటుంబాలు, చీపురుపల్లిలో 64 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణాలు చేసేందుకు ముందుకు వచ్చాయి. ప్రస్తుతం కొన్ని కుటుంబాలు గృహ నిర్మాణ పనులు చేపట్టాయి. ఈ ప్రాంతంలో సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యం, పంచాయతీ కార్యాలయం భవనం, అంగన్వాడీ భవనం, పాఠశాల భవనం, ఆలయం, కమ్యూనిటీ భవనం నిర్మించేందుకు ఎపిడబ్ల్యుఆర్ఐడిసి పథకం కింద సుమారు రూ.5 కోట్లు నిధులు కేటాయించారు. పలాస మండలం రామకృష్ణాపురం, మెళియాపుట్టి మండలం దాసుపురం నిర్వాసితుల కాలనీలో యుపి పాఠశాల, అంగన్వాడీ భవనం, కమ్యూనిటీ భవనం, పంచాయతీ కార్యాలయ భవనం పనులు ప్రారంభించి ఏళ్లు కావస్తున్నా అసంపూర్తిగా నిలిచిపోయాయి.

భూములు, రేషన్, పింఛన్లు అక్కడ.... కాలనీ వాసులు ఎక్కడ

నిర్వాసితుల కాలనీలో మౌలిక సదుపాయాలు లేకపోయినా... ఇళ్లు నిర్మించకపోవడంతో నిర్వాసిత కాలనీలో నివసిస్తున్నారు. కానీ, వారి భూములు, తోటలు, రేషన్ కార్డులు పింఛన్లు వారి సొంత గ్రామాల్లో ఉండడంతో నిత్యం ఏ అవసరం వచ్చినా కాలనీ నుంచి సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించి వారి సొంత గ్రామాలకు వెళ్లి పనులు చేయించుకొనే పరిస్థితి నెలకొంది. నిత్యం తమ పంట భూములు చూసుకోలే, అక్కడికి వెళ్లలేక ఏం జరుగుతుందో తెలియక కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు రేషన్ కోసం అంతదూరం ప్రయాణించి తీసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ల కోసం సొంత గ్రామాలకు వెళ్తున్నామని చెబుతున్నారు.

పట్టాలు ఇచ్చారు... రిజిస్ట్రేషన్ లేదు

నిర్వాసితులు తమ భూములు, తోటలు, నివాసగృహాలు సైతం కోల్పోయారు. వారికి ప్రభుత్వం నష్టపరిహారంతో పాటు ఇళ్ల నిర్మాణాలకు పట్టాలు మంజూరు చేసింది. పట్టాలు మంజూరు చేసి ఏళ్లు గడుస్తున్నా నేటికీ లబ్ధిదారుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయలేదు. పట్టాలు ఇచ్చి మూడేళ్లకే తమ తమ పేర్లతో ఎలివేషన్ చేస్తామని అధికారులు చెబుతున్నారు. కానీ, నేటికీ మా పేర్లతో రిజిస్ట్రేషన్ కాలేదని నిర్వాసితులు చెబుతున్నారు. రిజర్వాయరుకు అనుకున్న సమయానికి పూర్తి చేయకపోతే నిర్వాసితులకు అదనంగా నష్టపరిహారం చెల్లించాలని చట్టాల్లో ఉందని, కానీ, ప్రస్తుత పాలకులు, అధికారులు మా పేరుపై రిజిస్ట్రేషన్ చేయడం లేదు సరికదా కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విద్యకు దూరం

నిర్వాసిత కాలనీలో అన్ని అసంపూర్తిగా ఉండటంతో కాలనీలో నివసిస్తున్న విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. కాలనీలో పాఠశాల ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పడంతో తాము కాలనీలో ఇళ్ల నిర్మాణం చేపట్టి నివాసముంటున్నమని ఇక్కడ చూస్తే పాఠశాల కాదు కదా మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మా ప్రాంత వాసులు అంతా కలిసి రెండు ఆటోలను మాట్లాడుకొని కాశీబుగ్గ, కోసంగిపురం, తదితర ప్రభుత్వ పాఠశాలలకు, మరి కొంతమంది ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు అధికారుల మాటలు విని మా పిల్లల భవిష్యత్ తామే చేతులారా పోగొట్టుకుని పరిస్థితి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధ్వానంగా కాలనీ

పలాస మండలం గోపీవల్లభపురం కాలనీ అధ్వానంగా ఉంది. కాలనీలో చిన్నపాటి వర్షం కురిస్తే చాలు బురదతో నిండిపోతుంది. కాలనీలో ఎటువంటి మౌలిక సదుపాయాలు లేవు. కాలనీలో ఇబ్బందులు పడి జీవనం సాగిస్తున్నాం. మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు పదేపదే కోరుతున్నా ఫలితం లేకపోయింది.

- అంబలి అప్పలస్వామి, రేగులపాడు పలాస మండలం

నివసించడం కష్టంగా ఉంది

కాలనీలో ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదు. వీధుల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టలేదు. తాగునీరు సరఫరా లేదు. అంగన్వాడీ కేంద్రం, పాఠశాల లేదు. కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో కాలనీలో ఉంటున్నాం. నివసించడానికి కష్టంగా ఉంది.

- యవ్వారి మహాలక్ష్మి, శారదాపురం, నందిగాం మండలం

రూ.2 కోట్లతో అభివృద్ధి

ఆఫ్‌షోర్ రిజర్వాయరు నిర్వాసిత ఆర్అండ్ ఆర్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.5 కోట్లు నిధులు మంజూరు చేశాం. అందులో రూ.2 కోట్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టాం. అయితే చేపట్టిన పనులకు సంబంధించి కాంట్రాక్టుకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభం చేస్తాం.

- కె.రామారావు, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎఇ

మౌలిక సదుపాయాలు కల్పించలేదు

మెళియాపుట్టి మండలం చీపురుపల్లి, పలాస మండలం రామకృష్ణాపురం ఆర్అండ్ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదు. వీధి దీపాలు సైతం వేయడం లేదు. రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడుతున్నాం. కాలనీలో నివసించడం కష్టంగా ఉంది. శ్మశాన వాటికకు నిర్దిష్టమైన స్థలం కూడా కేటాయించలేదు. చీపురుపల్లికి చెందిన శివాలయం, గ్రామ దేవతలకు సుమారు 3.50 ఎకరాలు భూములు ఉన్నాయి. ఆ భూములకు నష్టపరిహారం చెల్లించలేదు.

- ఇప్పిలి కృష్ణారావు, రామకృష్ణాపురం

'హైడ్రో పవర్' అనుమతులు రద్దు చేయాలి

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి- పాచిపెంట (విజయనగరం జిల్లా)

అరకు, పాచిపెంట మండలాల సరిహద్దు పంచాయతీలైన గుమ్మికోట, లోతేరు, శతాభి పంచాయతీల్లో సుమారు 60 గ్రామాల్లో నవయుగ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ కంపెనీకి హైడ్రో పవర్ ప్లాంట్ కోసం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని సిపిఎం కార్యదర్శి కొల్లి గంగునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం శతాభి పంచాయతీలో నవయుగ కంపెనీ హైడ్రో పవర్ ప్లాంట్ కోసం నిర్మించిన దిమ్మలను పరిశీలించిన అనంతరం శతాబి సర్పంచ్ సిల్పజన్ని రామయ్య ఆధ్వర్యంలో దిమ్మలను కూలగొట్టారు. ఈ సందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ అధికార కూటమి ప్రభుత్వం గిరిజనులను మోసగించి నవయుగ కంపెనీ 1400 మెగావాట్ల విద్యుత్ తయారు చేసుకోవడానికి గుమ్మకోట, లోతేరు, శతాభి పంచాయతీల్లో 60 గ్రామాల్లో గిరిజన ప్రాంతంలో అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమన్నారు. ఈ ప్రాంతంలో కనీసం గిరిజనులకు ఎటువంటి సమాచారమూ లేకుండా అపరిచిత వ్యక్తులు డ్రోన్లతో సర్వే చేస్తున్నారని, గిరిజనులు లేనిసమయంలో దిమ్మల నిర్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మికోట, లోతేరు, శతాభి పంచాయతీలు ఐదో షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ కనీసం అధికారులు, ప్రభుత్వం చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. ఐదో షెడ్యూల్‌ను ప్రభుత్వం ఎలా ఉల్లంఘిస్తుందో నవయుగ కంపెనీకి ఇచ్చిన అనుమతిలే నిదర్శనమని తెలిపారు. గిరిజన ప్రాంతంలో అనేక సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నాయని, అవన్నీ నాశనమవుతాయని, కాఫీ, సీతాఫలాలు, చింత, జీడి, మిరియాలు, పసుపు, వంటి పంటలు విస్తారంగా పండుతున్నాయన్నారు. ఇటువంటి ప్రకృతి ప్రసాదించిన పంటలు పండుతున్న గిరిజన ప్రాంతాన్ని కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పగించడం దుర్మార్గమని తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షించే గెడ్డలు వాగులు, వంకలు ఉన్నాయని, వాటన్నింటినీ అభివృద్ధి చేసి గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే నవయుగ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ కంపెనీకి ఇచ్చిన హైడ్రో పవర్ ప్లాంట్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అరకు ప్రాంతంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజనులు ఆందోళన చేస్తున్నారని, ఈ ప్రాంతంలోనూ గిరిజనులందర్నీ కదిలించి హైడ్రో పవర్ ప్లాంట్ అనుమతులు రద్దు చేసే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ప్రతినిధి మాదల రాజు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఎస్.శ్రీరామ్ కుమార్, శిల్ప జన్నీ అప్పలస్వామి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్రి శ్రీనివాసరావు, కోరాడ ఈశ్వరరావు, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి సెలక్షన్ జాబితా ప్రకటించాలి

- ఎస్‌టిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి-2025 సెలక్షన్ జాబితాను సబ్జెక్టు వారీ ఎంపికైన అభ్యర్థులను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎటువంటి అనుమానాలకూ తావు లేకుండా మెరిట్ లిస్ట్‌ను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. వివిధ సబ్జెక్టుల్లో ఎంపికైన అభ్యర్థుల వివరాలు, వారి కేటగిరి వారీ ఓపెన్ కేటగిరిలో వివిధ సబ్జెక్టుల కటాఫ్ మార్కులను, రిజర్వేషన్ కేటగిరిలో ఎంపికైన ఉపాధ్యాయుల చివరి కటాఫ్ మార్కులను, స్పోర్ట్స్, వికలాంగుల విభాగంలో ఎంపికైన ఉపాధ్యాయుల రోస్టర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి జిల్లాల వారీ సెలక్షన్ లిస్ట్, కటాఫ్ మార్కులను విడుదల చేయాలన్నారు.

అదాని గంగవరం పోర్టు కాలుష్యంపై ధర్నా

ప్రజాశక్తి- గాజువాక : అదాని గంగవరం పోర్టు కాలుష్యం నివారించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతూ, గాజువాక వై.జంక్షన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ప్రజల ఆదివారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ, గంగవరం పోర్టు కాలుష్యం వల్ల నవాజ్ అపార్ట్‌మెంట్, రామచంద్రనగర్, స్వతంత్రనగర్, రిక్షా కాలనీ, సుందరయ్య కాలనీ, కర్ణవానిపాలెం, దుర్గానగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అనారోగ్యాలపాలై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే చొరవ చూపి, యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు, నవాజ్ అపార్ట్‌మెంట్ వాసులు మాట్లాడుతూ, ఎన్నో ఆశలతో తాము ఫ్లాట్లు కొనుక్కుంటే, పోర్టు కాలుష్యం వల్ల ఉండలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద భారీ వాహనాలు, ఈ రోడ్డు మార్గంలో వెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి 7 గంటలు దాటితే, బయటకు రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలో అనధికారికంగా లారీలు పార్కింగ్ చేయటం వల్ల రాత్రిపూట దొంగతనాలు కూడా జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమస్యలను గతంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, 76వ వార్డు కార్పొరేటర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం మార్గం లేదన్నారు. సిపిఎం నాయకులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ సమస్యను పరిష్కరించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బి.రమణ, లక్ష్మి, కిరీటం, నవాజ్ అపార్ట్‌మెంట్ వాసులు, అశోక్, భార్గవ్ పాల్గొన్నారు.

బీమా భరోసా కరువు..!

- కార్పొరేట్లకు పెద్ద పీట.. సామాన్యుల పట్ల నిర్లక్ష్యం
- ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్న కుటుంబాలు
- ఏడాదిలో మూడు వేల మందికిపైగా మృతి చెందినట్లు అంచనా
- విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పామాయిల్ కార్మికులే 18 మంది
- మేనిఫెస్టోలో పెట్టినా అమలు నోచుకోని చంద్రన్న బీమా పథకం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కార్పొరేట్లకు పెద్దపీట వేస్తూ వందల, వేల ఎకరాల భూములు కట్టబెడుతూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం.. సామాన్యులకు అందించే బీమా పథకాన్ని మాత్రం అమలు చేయని పరిస్థితి నెలకొంది. అధికారంలోకొచ్చి ఏడాది దాటినా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన చంద్రన్న బీమా పథకం అమలుకు నోచుకోలేదు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి గడిచిన ఏడాదిలో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. బీమా సాయం అందే పరిస్థితి లేకపోవడంతో ఆ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో విలవిల్లాడుతున్నాయి. ఇల్లు గడవడమే కష్టంగా మారింది. గత వైసిపి ప్రభుత్వం వైఎస్ఆర్ బీమా పథకాన్ని అమలు చేసింది. సాధారణ మరణం అయితే రూ.లక్ష, ప్రమాద

మరణమైతే రూ.ఐదు లక్షల చొప్పున ఆ కుటుంబానికి బీమా పథకం కింద ఆర్థిక సాయం అందేది. 2021-22లో ఏలూరు జిల్లాలో 1,500 కుటుంబాలకు, 2022-23లో 1,610 కుటుంబాలకు, 2023-24లో 1,149 కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా కింద ఆర్థిక సాయం అందింది. పశ్చిమగోదావరి జిల్లాలో అదే స్థాయిలో బీమా సొమ్ము అందిన పరిస్థితి ఉంది. గత లెక్కల ప్రకారం చూస్తే ఏడాదికి రెండు జిల్లాల్లో మూడు వేల వరకూ మరణాలు సంభవిస్తున్నాయి. సామాన్య కుటుంబాలకు బీమా ఎంతగానో అండగా ఉండేది. 2014-19 మధ్యలో చంద్రన్న బీమా పథకం కింద సాయం అందించిన పరిస్థితి ఉంది. 2024లో జరిగిన ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే చంద్రన్న బీమా పథకం అమల్లోకి తెస్తామని, సాధారణ మరణాలకు రూ.ఐదు లక్షలు, ప్రమాద మరణాలకు రూ.పది లక్షలు ఇస్తామని కూటమి మేనిఫెస్టోలో పెట్టింది. కూటమి అధికారంలోకొచ్చి 15 నెలలు అవుతోంది. ఇప్పటి వరకూ చంద్రన్న బీమా పథకం అమలు చేయలేదు. కార్పొరేట్లకు భూములు కట్టబెట్టడంలో ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ సామాన్య కుటుంబాలకు అండగా ఉండే బీమా పథకం అమలులో మాత్రం లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య కుటుంబాల్లో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి పిల్లలను చదివించుకోలేక మధ్యలోనే చదువును ఆపేస్తున్న పరిస్థితి ఉంది. చంద్రన్న బీమా అమలు చేసి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందిస్తే ఆయా కుటుంబాలకు కొంత ఊరట దక్కే అవకాశం ఉంది. ప్రభుత్వం మాత్రం అటువైపు ఏమాత్రం ఆలోచించకుండా ముందుకు సాగుతోంది. గడిచిన 15 నెలల కాలంలో విద్యుత్ షాక్‌కు గురై ఏలూరు జిల్లాలో 18 మంది పామాయిల్ కార్మికులు చనిపోయారు. ఆయా కుటుంబాలకు కనీస ఆర్థిక సాయం సైతం అందలేదు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి చనిపోవడంతో ఆయా కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. విద్యుత్ సంస్థ నుంచి సైతం వారికి ఎటువంటి సాయమూ అందని దుస్థితి. సామన్యులకు అండగా నిలిచే బీమా పథకం అమలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంపై జనాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయాల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు

ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలు బీమా పథకం అమలు కోసం గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. రాజకీయ నాయకుల వద్దకు వెళ్లి తమకు ఆర్థిక సాయం అందేలా చూడాలని అర్థిస్తున్నారు. ప్రభుత్వం ఇంకా చంద్రన్న బీమా పథకం అమలు చేయలేదని అధికారులు వెనక్కి తిప్పి పంపుతున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ బీమా పథకాన్ని అమలు చేసింది. దీంతో బాధితులు సంబంధిత అధికారుల వద్దకు క్యూ కడుతున్నారు. చంద్రన్న బీమా పథకం వెంటనే అమలు చేసి సామాన్య కుటుంబాలకు అండగా నిలవాలని అంతా కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు సైతం చంద్రన్న బీమా అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జనం కోరుతున్నారు.

మూడు మతాలకు చెందిన గురువులను సత్కరిస్తున్న దృశ్యం

వెల్లివిరిసిన మతసామరస్యం

- భిన్నత్వంలో ఏకత్వం చాటిన జంధ్యాల రఘుబాబు ఉద్యోగ విరమణ ఆత్మీయ సభ

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ సంస్థలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేసిన జంధ్యాల రఘుబాబు ఆదివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమావేశంలో మతసామరస్యం వెల్లివిరిసింది. తనకు విద్య నేర్పిన గురువుల్లో మూడు మతాలకు చెందిన వారిని రఘుబాబు ప్రత్యేకంగా సన్మానించారు. ప్రాథమిక విద్య నేర్పిన ఉపాధ్యాయులు కోటప్ప (హిందువు), ఉద్యోగ ప్రస్థానంలో గురువైన, టైపిస్టులో శిక్షణ ఇచ్చిన ఎస్ఎ రహీం (ముస్లిం), తాను పని చేసిన సంస్థలో న్యాయసలహాలు ఇచ్చిన గురువు, సీనియర్ న్యాయవాది హైకోర్టు అడ్వకేట్ జయరాజు (క్రిస్టియన్)లను పూలమొక్క, శాలువా, తాను రచించిన పుస్తకాలను ఇచ్చి సన్మానించారు.

ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ దేశంలో విద్వేషపూరిత వాతావరణంలో మనం ఉన్నామని, నా గురువులైన భిన్నమతాల వారిని సన్మానించు కొని దేశ భిన్నత్వంలో ఏకత్వం చాటాలని అనుకున్నానన్నారు. ఆయా సంఘాలు, రంగాలు, కుటుంబ సభ్యులు రఘుబాబు ఘనంగా సన్మానించారు.

విరమణ అభిరుచులకు... ఆశయాలకు కాదు - తెలకపల్లి రవి, వక్తలు

విరమణ ఉద్యోగ సంబంధమైన విషయమే తప్ప వ్యక్తుల, సంస్థల ఆశయాలు అభిరుచులు, ఆసక్తులకు కాదని, జంధ్యాల రఘుబాబు భవిష్యత్తులో అభ్యుదయ భావాలతో కూడిన రచనలు చేయాలని పలువురు వక్తలు సూచించారు. మంచితనం మూర్తిభవించిన వ్యక్తి, సాంఘిక, సామాజిక రాజకీయలలో అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సమావేశానికి జెవివి నాయకులు ధనుంజయ అధ్యక్షత నిర్వహించారు. ముందుగా జంధ్యాల రఘుబాబు రచించిన 'అక్షర కాంతులు' సాహిత్య వ్యాసాల పుస్తకాన్ని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు తెలకపల్లి రవి, గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర ఆవిష్కరించారు. రఘుబాబు ఉద్యోగ ప్రస్థానంపై ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలకపల్లి రవి మాట్లాడుతూ జంధ్యాల రఘుబాబు మా అమ్మానాన్న టి.నరసింహయ్య, టిసిలక్ష్మమ్మ దగ్గర మా అన్నదమ్ముల కంటే ఎక్కువగా పెరిగారన్నారు. మా తల్లిదండ్రులు సిపిఎంలో నిరాడంబరంగా ప్రజల కోసం సేవ చేశారని, రఘుబాబు దానిని కొనసాగించారని తెలిపారు. అక్షర కాంతులు పుస్తకాన్ని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగారు మోహన్ సమీక్షిస్తూ మాట్లాడారు.

4న కోకో రైతుల రాష్ట్ర సదస్సు

- గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర కల్పించాలి
- రాష్ట్ర కోకో బోర్డు ఏర్పాటు చేయాలి
- ఎపి కోకో రైతుల సంఘం సమావేశం

ప్రజాశక్తి- పెదవేగి (ఏలూరు జిల్లా)

సెప్టెంబర్ 4వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు పెదవేగి మండలం విజయరాయిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పిఒ) ఏర్పాటుపై కోకో రైతుల రాష్ట్ర అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కోకో రైతులసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ చెప్పారు. ఆదివారం విజయరాయిలోని గాంధీనగర్‌లో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన కోకో రైతుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సదస్సు ఏర్పాట్లపై చర్చించారు. కోకో రైతుల సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 4న విజయరాయిలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న కోకో రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సదస్సుకు రిటైర్డ్ ఐపిఎస్ ఎబి.వెంకటేశ్వరరావు, ఎపి రైతుసంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు, నాబార్డు, ఉద్యాన శాఖాధికారులు, ఇతర ప్రముఖులు హాజరు కానున్నారని వివరించారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వకుండా కంపెనీలు రైతులను మోసగిస్తున్నాయని విమర్శించారు. గత సీజన్‌లో కోకో రైతులు రూ.వందల కోట్లు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు చేసుకుని తమ కోకో గింజలను మార్కెటింగ్ చేసుకునేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని కోకో గింజల కొనుగోలు కంపెనీల మోసాలు అరికట్టాలని కోరారు. అంతర్జాతీయ మార్కెట్ ధర వచ్చేలా ఫార్ములా రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కోకో బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. సదస్సులో కోకో రైతుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేసి కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. సమావేశంలో ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగుల నరసింహారావు, కోనేరు సతీష్‌బాబు, నాయకులు మోరంపూడి సుబ్రహ్మణ్యం, ఆలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE AT MACHILIPANAM
E.P. No. 26 /2025 in A.O.P. No : 414 /2020

Between:
M/s. SHRIRAM FINANCE LIMITED, (Formerly Known as Shriram City Union Finance Limited)
Machilipatnam Branch. ... DHR
AND
Syed Imam (Died) and 9 others ...Jdr's

To,
JDR No.2 : Syed Muneer Basha, S/o. Syed Imam, aged about 39 yrs, R/o. D.No: 26-235A, Buttaipeta, Machilipatnam, Krishna District-521001.
JDR No.3 : Syed Khaja Basha, S/o. Syed Imam, aged about 31yrs, R/o. D.No: 26-236,Buttaipeta, Machilipatnam, Krishna District-521001.
JDR No.4 : Shaik Kurshid, D/o.Syed Imam, aged about 50 yrs. R/o. D.No: 26-236,Buttaipeta, Machilipatnam, Krishna District-521001.
JDR No.5 : Shaik Basheer Unneesa, W/o. Shaik Vheed, aged about 48yrs, R/o. D.No: 26-236, Buttaipeta, Machilipatnam. Krishna District-521001.
JDR No.6 : Syed Mahaboob Basha, S/o. Syed Imam, aged about 46yrs, R/o. D.No: 26-236, Buttaipeta, Machilipatnam, Krishna District-521001.
JDR No.8 : S.Abdul Nazeerunnisa, W/o. Basheed, aged about 43yrs, R/o. D.No: 26-236, Buttaipeta, Machilipatnam, Krishna District-521001.
JDR No.9 : Mohammed Shakeer Unneesa, W/o. Javeed, aged about 36yrs, R/o. D.No:26-236, Buttaipeta, Machilipatnam, Krishna District-521001.
JDR No.10 : Mohammed Kareem Unneesa, W/o. Mobin, aged about 34yrs, R/o. D.No: 26-236, Buttaipeta, Machilipatnam. Krishna District-521001.

Please take notice that the above E.P. had filed for recovery of E.P. amount and the Hon'ble court ordered notice to you and posted the **E.P. to 02.09.2025** for your appearance. So you are hereby requested to appear before the above **Hon'ble court on 02.09.2025 at 10.30 A.M.,** in person or through your advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'bleCourt)
A.V.V.NAGENDRA RAO,
Advocate for DHR
Machilipatnam
9441520401

ది తెనాలి పి అండ్ టి ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, తెనాలి

సర్వసభ్య సమావేశము నోటీసు

తేది : 30-08-2025

ది తెనాలి పి అండ్ టి ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, తెనాలి, 62వ వార్షిక సర్వసభ్య సమావేశము ది : 21-09-2025న ఆదివారం ఉదయం 10-00 గం॥లకు సొసైటీ అధ్యక్షులు ఎం.రవికుమార్ అధ్యక్షతన జరుపబడును.

వేదిక: తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం, ఎన్.జి.ఓ.హోమ్ ప్రక్కన, కొత్తపేట, తెనాలి.

కావున సొసైటీ సభ్యులందరూ సర్వసభ్య సమావేశమునకు హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.

తెనాలి,
30-08-2025

సి.హెచ్.భాగ్యరాజు,
కార్యదర్శి,
సెల్:**8247855517, 08644-229200, 220099**

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం **05.09.2025**న **10:00** గంటలకు **Finkurve Financial Services Limited** లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం **Augmont Gold Loans, #13/1276-1, Kadapa Road, Beside LIC office, Mydukur - 516172.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

MYDUKUR ARVOG F : MYDU-67643.

For More Details, Call: Ramana, Mobile : 9885108728

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద REDEMPTION NOTICE

టు:
శ్రీమతి మట్టా లీలారాణి, భర్త: రఘురామ్ మట్టా, డి.నెం.21-15, రామాలయం దగ్గర మెయిన్ రోడ్, గన్నవరం, బేతుపల్లి, ఖమ్మం-507303. **మరొక చిరునామా:** ఆదిత్య హైట్స్, ప్లాటినం ఎంటిటీ, హెచ్.బ్లాక్, ఫోర్త్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.401, చిన్నఅవుటపల్లి-521258.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, గన్నవరం బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), నదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత: శ్రీమతి మట్టా లీలారాణి, తనఖాదారు వారిని బకాయి మొత్తం **రూ.25,66,010.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల అరవై ఆరు వేల పది రూపాయలు మాత్రమే)** వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2)** క్రింద **28.04.2025 తేదీన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 14.08.2025** న మీ సెక్యూర్డ్ ఆస్తులను నదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ప్రజాశక్తి** (తెలుగు) & **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.15.08.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **27.07.2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 26,40,270.07 (అక్షరాల ఇరవై ఆరు లక్షలు నలభై వేల రెండు వందల డెబ్బై రూపాయలు మరియు ఏడు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 19.08.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

టిఎంసి ఎంపి మహువా మొయిత్రాపై ఎఫ్ఐఆర్

రాయ్‌పూర్ : కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. స్థానిక నివాసి గోపాల్ సమంటో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, శనివారం మానా పోలీస్ స్టేషన్‌లో మొయిత్రాపై బిఎన్ఎస్ (బిఆర్ఎస్) సెక్షన్లు 196, 197ల కింద కేసు నమోదు చేసినట్లు ఒక అధికారి పేర్కొన్నారు. గతవారం పశ్చిమబెంగాల్‌లోని నాడియా జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, అవి రాజ్యాంగవిరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పెండింగ్‌లో 7 వేలకు పైగా అవినీతి కేసులు

- **20 ఏళ్లకుపైగా విచారణలో 379 కేసులు : సివిసి వెల్లడి**

న్యూఢిల్లీ : సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) దర్యాప్తు చేసిన 7,072 అవినీతి కేసులపై విచారణ వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉందని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సివిసి) తెలిపింది. వాటిలో 379 కేసులు 20 ఏళ్లకు పైగా విచారణలో ఉన్నాయని ఆదివారం విడుదలైన తాజా వార్షిక నివేదిక పేర్కొంది. 2024, డిసెంబర్ 31 నాటికి మొత్తం కేసుల్లో 1,506 కేసులు మూడేళ్ల లోపు, 791 కేసులు మూడేళ్ల నుండి ఐదేళ్ల వరకు, 2,115 కేసులు ఐదేళ్ల నుండి పదేళ్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. అవినీతి నిరోధక సంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం.. మొత్తం 2,281 కేసులు పదేళ్లకు పైగా విచారణలో ఉన్నాయని పేర్కొంది.

2024 డిసెంబర్ 31 నాటికి 7,072 కేసులు విచారణ కోసం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. వాటిలో 2,660 కేసులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉండటం ఆందోళన కలిగించే విషయమని సివిసి పేర్కొంది. నివేదిక ప్రకారం.. సిబిఐ, నిందితులు దాఖలు చేసిన 13,100 అప్పీళ్లు / సవరణలు వివిధ హైకోర్టులు, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది.

ఇఒఐలు రద్దు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక శాసన సభ్యుడు, పార్లమెంట్ సభ్యుడు ఇష్టారీతిన ప్రకటనలు చేసి కార్మికుల మనోభావాలను దెబ్బతీయడం దుర్మార్గమన్నారు. పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ఉక్కు నిర్వాసితుల ఉపాధి మాటేంటని ప్రశ్నించారు. అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ధర్నాలో పోరాట కమిటీ నాయకులు గణపతి రెడ్డి, యు.రామస్వామి, పి.శ్రీనివాసరాజు, వైటి.దాస్, జె.రామకృష్ణ, ఉక్కు కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు నమ్మి రమణ, మంత్రి రవి, వంశీకృష్ణ, ఐద్వా, సిఐటియు నాయకులు, స్టీల్‌ప్లాంట్‌లోని వివిధ విభాగాల కార్మికులు, వారి కుటుంబీకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం ముందుకెళ్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రపంచ దేశాల అధినేతలతో ప్రధాని చర్చలు

సమావేశమైన ప్రధాని నరేంద్ర మోడీ, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్

తియాంజిన్ : ప్రపంచ దేశాల అధినేతలతో ప్రధాని నరేంద్రమోడీ ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సు విందు సందర్భంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో చర్చల వివరాలను సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

వియత్నాం ప్రధానితో..

'వియత్నాం ముఖ్యమైన భాగస్వామి, ప్రధాని ఫామ్ మిన్ చిన్‌తో విలువైన చర్చ జరిగింది. రక్షణ, వాణిజ్యం, గ్రీన్ ఎనర్జీతోపాటు మరిన్ని రంగాల్లో వియత్నాంతో సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి భారత్ చాలా ఆసక్తిగా ఉంది' అని మోడీ తెలిపారు.

ఈజిప్టు ప్రధానితో..

ఈజిప్టు ప్రధాని మోస్తఫా మద్బౌలీతో సమావేశమయ్యామని, ఇరు దేశాల మధ్య స్నేహం పురోగతిలో కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని మోడీ పేర్కొన్నారు.

మాల్దీవులు అధ్యక్షులు మొయిజు, నేపాల్ ప్రధానమంత్రి కెపి ఓలితోనూ మోడీ భేటీ అయ్యారు.

ఆర్మేనియన్ ప్రధానితో..

'ఆర్మేనియా ప్రధాన మంత్రి నికోల్ పషిన్యన్‌తో సమావేశంలో అర్థవంతమైన చర్చలు జరిగాయి. ఇరు దేశాల స్నేహం, పరస్పర సహకారం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నాయి. సంబంధాలను మరింత విస్తృతం చేయడంపై దృష్టి పెట్టాం' అని మోడీ తెలిపారు.

తుర్క్‌మెనిస్తాన్ అధ్యక్షుడితో..

తుర్క్‌మెనిస్తాన్ అధ్యక్షులు సెర్దార్ బెర్దిముహమెడోతో విభిన్న అంశాలపై దృక్పథాలను పరస్పరం చర్చించుకున్నట్లు మోడీ తెలిపారు.

లావోస్ పిడిఆర్ అధ్యక్షులుతో..

లావోస్ పిడిఆర్ అధ్యక్షులు థాంగ్లౌన్ సిసౌలిత్‌తో సమావేశమయ్యామని, ఇరు దేశాల మధ్య సన్నిహిత సంబంధాలు చాలా విలువైనవి, ప్రయోజనకరమైనవి అని మోడీ ఎక్స్‌లో తెలిపారు.

మయన్మార్ సీనియర్ జనరల్ మిన్ ఆంగ్ హ్లైంగ్‌తో..

'మయన్మార్ సీనియర్ జనరల్ మిన్ ఆంగ్ హ్లైంగ్‌తో చర్చలు జరిపాను. వాణిజ్యం, కనెక్టివిటీ, ఇంధనం, ఖనిజాల అన్వేషణ, రక్షణ రంగాల్లో సంబంధాలను పెంపొందించుకోవడానికి ఇరు దేశాల మధ్య విస్తృత అవకాశాలు ఉన్నాయి' అని మోడీ ఎక్స్‌లో తెలిపారు.

కజకిస్తాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో..

'కజకిస్తాన్ అధ్యక్షులు టోకయేవ్‌తో సమావేశమయ్యాను. ఇరు దేశాలు ఇంధనం, భద్రత, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాతో సహా అనేక కీలక రంగాల్లో సన్నిహితంగా పనిచేస్తున్నాయని' మోడీ పేర్కొన్నారు.

తజకిస్తాన్ అధ్యక్షుడుతో..

'తజకిస్తాన్ అధ్యక్షుడు ఎమోమాలి రెహమాన్‌తో మాట్లాడాను. ఇరు దేశాల మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు వృద్ధి చెందుతున్నాయి. ఇది అద్భుతమైన సంకేతం' అని తెలిపారు.

బెలారస్ అధ్యక్షులు లుకాషెంకోతో.

'బెలారస్ అధ్యక్షులు అలెగ్జాండర్ లుకాషెంకోతో చర్చించాను. రాబోయే కాలంలో ఇరు దేశాల మధ్య మరిన్ని ప్రయోజనకరమైన అవకాశాల గురించి ఆశాజనకంగా ఉన్నామని' మోడీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా ఇరువురు నాయకులు భేటీ అయిన విషయం తెలిసిందే.

భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ మధ్య గత సంవత్సరం డిసెంబరులో జరిగిన సమావేశాన్ని మోడీ ప్రస్తావించారు. సరిహద్దు నిర్వహణపై రెండు దేశాల ప్రత్యేక ప్రతినిధులు ఒక ఒప్పందానికి వచ్చారని చెప్పారు. సరిహద్దులో నిస్సైనికీకరణ జరిగిన తర్వాత ఇప్పుడు శాంతి, సుస్థిరత నెలకొన్నదని తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాలను స్థిరంగా ఉంచేందుకు తీసుకున్న రెండు ముఖ్యమైన చర్యలను మోడీ వివరించారు. 'కైలాస్ మానస సరోవర్ యాత్ర తిరిగి ప్రారంభమైంది. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు కూడా నడుస్తున్నాయి' అని అన్నారు. విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించడంపై ఆయన ప్రకటన చేయడం ఇదే మొదటిసారి. 'మన సహకారం రెండు దేశాలకూ చెందిన 2.8 బిలియన్ల ప్రజల ప్రయోజనాలతో ముడిపడి ఉంది. మానవాళి సంక్షేమానికి కూడా ఇది దోహదపడుతుంది. ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకుపోవడానికి మేము కట్టుబడి ఉన్నాం' అని ప్రధాని చెప్పారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ కూడా చర్చల్లో భాగస్వాములయ్యారు. ఉగ్రవాదం ప్రపంచ దేశాలకు ముప్పుగా పరిణమించిందని, దానిపై కలసికట్టుగా పోరాడాలని మోడీ సూచించారు. సమావేశం వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మోడీ తెలియజేశారు. సరిహద్దులో శాంతి, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు రెండు దేశాలు అంగీకరించాయని చెప్పారు.

ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వచ్చే సంవత్సరం భారత్‌లో జరిగే బ్రిక్స్ సదస్సుకు హాజరు కావాల్సిందిగా జిన్‌పింగ్‌ను మోడీ ఆహ్వానించారు.

శత్రువులుగా, ముప్పుగా చూసుకోవద్దు : జిన్‌పింగ్

'చైనా, భారత్ దేశాలు ప్రాచీన తూర్పు నాగరికతలు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులు. రెండు దేశాల ప్రజలకు ప్రయోజనం కలిగించడం, వర్ధమాన దేశాల మధ్య ఐక్యతను, పునరుజ్జీవనాన్ని పెంచడం, మానవ సమాజ అభివృద్ధిని ముందుకు నడిపించడం వంటి ముఖ్యమైన బాధ్యతలను అవి నిర్వర్తిస్తున్నాయి. మంచి ఇరుగు పొరుగు స్నేహితులుగా, భాగస్వాములుగా పరస్పర విజయాలు సాధిస్తున్నాయి. డ్రాగన్, ఏనుగుల నృత్యం మాత్రమే భారత్, చైనాలకు సరైన ఎంపిక' అని జిన్‌పింగ్ తెలిపారు.

భారత్, చైనా సంబంధాలకు ఈ ఏడాది 75వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఇరు పక్షాలు ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాలిక కోణం నుంచి చూడాల్సి ఉంటుంది. తియాంజిన్ సదస్సు ద్వారా ఈ సంబంధాలు మరింత బలోపేతమవుతాయి. ద్వైపాక్షిక సంబంధాలలో సుస్థిర, ఆరోగ్యకరమైన అభివృద్ధి జరుగుతుంది. ముందుగా రెండు దేశాలు వ్యూహాత్మక సంప్రదింపులను బలోపేతం చేయాలి. పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవాలి. శత్రువులుగా, ముప్పుగా చూడకుండా రెండు దేశాలు భాగస్వాములుగా మెలగినంత కాలం ద్వైపాక్షిక సంబంధాలు సుసంపన్నం అవుతాయి. పరస్పర ప్రయోజనాల కోసం సహకారాన్ని విస్తరించుకోవాలి. ఒకరి ఆందోళనలను మరొకరు అర్థం చేసుకుంటూ శాంతియుత సహజీవనానికి బాటలు వేయాలి. సరిహద్దు ప్రాంతాలలో శాంతి, సుస్థిరత కోసం కలసికట్టుగా కృషిచేయాలి. సరిహద్దు వివాదం భారత్ – చైనా సంబంధాలను దెబ్బతీసేలా ఉండకూడదు' అని జిన్‌పింగ్ తెలిపినట్లు చైనా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మోడీ, జిన్‌పింగ్ ఆదివారం మధ్యాహ్నం ఒక గంటకు పైగా సమావేశమయ్యారు. వాస్తవానికి 40 నిమిషాల పాటు మాత్రమే సమావేశం జరగాల్సి ఉండగా దానిని పొడిగించారు.

సివిల్స్ అభ్యర్థులకు 'ప్రతిభా సేతు' పోర్టల్

- **మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మెరిట్ జాబితాలో అవకాశం పొందలేకపోయిన ప్రతిభావంతులైన సివిల్స్ అభ్యర్థుల కోసం కేంద్ర ప్రభుత్వం 'ప్రతిభా సేతు' పోర్టల్ ప్రారంభిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ఆదివారం 125వ మన్ కీ బాత్ రేడియో కార్యక్రమంలో మాట్లాడారు. వేలాదిమంది సివిల్స్ ఆశావహ అభ్యర్థుల ప్రతిభకు ఇదొక వారధి లాంటిదని అన్నారు. యుపిఎస్‌సిలో ప్రిలిమ్స్, మెయిన్స్ అన్నీ క్లియర్ చేసినప్పటికీ తుది జాబితాలో అవకాశం చేజార్చుకున్న వారికి రెండో ఛాన్స్ ఇచ్చేందుకు ఈ టాలెంటెడ్ పోర్టల్ ఉపకరిస్తుందని పేర్కొన్నారు. సివిల్స్ అభ్యర్థులకు ఇదొక ఆశా కిరణమని పేర్కొన్నారు. ఇందులో యుపిఎస్‌సిలో వివిధ పరీక్షల్లోని అన్ని దశల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల డేటాను సేవ్ చేస్తుంది. అర్హత గల అభ్యర్థుల వివరాలను ప్రతిభా సేతు పోర్టల్‌లో నమోదు చేస్తారు. తుది మెరిట్ జాబితాలో చోటు సంపాదించలేని వారి వివరాలను ప్రైవేట్ కంపెనీలకు అందుబాటులో ఉంచుతుంది. ఈ పోర్టల్‌లోని సమాచారం ఆధారంగా కార్పొరేట్ కంపెనీలు భారీ జీతాలిచ్చి సివిల్స్ అభ్యర్థులకు కొలువు ఆఫర్ చేస్తాయని ప్రధాని మోడీ వెల్లడించారు. ఇది అవకాశాల వేదిక అని ఆయన అభివర్ణించారు. ఇది కేవలం ఉద్యోగం కోల్పోయిన వారికి మాత్రమే కాకుండా.. తమ టాలెంటుకు తగిన ఉద్యోగం కావాలని ఆశించే వారికి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.

దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలపై ఆయన స్పందించారు. ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తున్నాయన్నారు. అనేక రాష్ట్రాల్లో భారీ వరదల కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయారని, వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారని అన్నారు. ఇటీవల జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో దాల్ సరస్సులో నిర్వహించిన ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో దేశవ్యాప్తంగా 800 మందికి పైగా అథ్లెట్లు పాల్గొన్నారని తెలిపారు. పుల్వామాలో తొలిసారి డే-నైట్ క్రికెట్ మ్యాచ్ జరిగిందన్నారు.

సెప్టెంబర్‌లో మరింత వర్షపాతం

- **ఐఎండి హెచ్చరిక**

న్యూఢిల్లీ : మనదేశంలో సెప్టెంబర్ నెలలో మరింతగా వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం లాంటి సంఘటనలు చోటుచేసుకుంటాయని హెచ్చరించింది. ఆదివారం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ మీడియా సమావేశంలో ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర మాట్లాడుతూ సెప్టెంబర్‌లో కురవనున్న భారీ వర్షాలు ఉత్తరాఖండ్‌లో కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలకు దారితీస్తాయని చెప్పారు.

దక్షిణ హర్యానా, ఢిల్లీ, ఉత్తర రాజస్థాన్‌లో సాధారణ జీవితానికి అంతరాయం కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉత్తరాఖండ్‌లో చాలా నదులు ఆవిర్భవించాయని, భారీ వర్షపాతం వల్ల వాటికి సంభవించే వరదలు దిగువున్న ఉన్న నగరాలు, పట్టణాలను ప్రభావితం చేస్తాయని చెప్పారు.

వాయువ్య భారతంలో అత్యధిక వర్షపాతం

వాయువ్య భారతదేశంలో ఆగస్టులో 265 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 2001 తర్వాత ఈ నెలలో ఇదే అత్యధికమని ఐఎండి తెలిపింది. 1901 తర్వాత 13వ అత్యధిక వర్షపాతమని పేర్కొంది. వర్షాకాలంలో మూడు నెలల్లో ఇప్పటివరకు ఈ ప్రాంతంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. జూన్ 1 నుంచి ఆగస్టు 31 మధ్య వాయువ్య భారత్‌లో మొత్తం 614.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా, ఇది సాధారణం 484.9 మి.మీ కన్నా సుమారు 27శాతం అధికం.

దక్షిణ భారతదేశంలో సాధారణం కంటే 31 శాతం అధిక వర్షపాతం

దక్షిణ భారతదేశంలో ఆగస్టులో 250.6 మి.మీ వర్షపాతం నమోదవగా, సాధారణం కంటే 31శాతం అధికం. ఇది 2001 తర్వాత మూడవ అత్యధిక వర్షపాతం, 1901 తర్వాత ఎనిమిదవ అత్యధిక వర్షపాతం అని ఐఎండి తెలిపింది. జూన్ 1 నుండి ఆగస్ట 31 మధ్య ఈ ప్రాంతంలో మొత్తంగా 607.7 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణ వర్షపాతం 556.2 మి.మీ కన్నా 9.3 శాతం అధికంగా పేర్కొంది. ఆగస్టులో దేశవ్యాప్తంగా 268.1 మి.మీ వర్షపాతం నమోదు కాగా, ఇది సాధారణం కన్నా సుమారు ఐదు శాతం అధికమని ఐఎండి వెల్లడించింది. జూన్ నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల్లో 743.1మి.మీ వర్షపాతం నమోదు కాగా, సాధారణం కన్నా సుమారు ఆరు శాతం అధికమని పేర్కొంది.

'డోగ్' అసమర్థత బయటపెట్టిన ఎస్ఎస్ఎ చీఫ్ డేటా అధికారి రాజీనామా

- **వేధింపుల వల్లే వైదొలగుతున్నట్లు వెల్లడి**

వాషింగ్టన్ : అమెరికాలో డోగ్ విభాగం అధికారులు దేశ కీలక సమాచారాన్ని నిర్వహించడంలో అసమర్థంగా వ్యవహరించారని ఆరోపణలు చేసిన సామాజిక భద్రతా సంస్థ సోషల్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేటర్ (ఎస్ఎస్ఎ) చీఫ్ డేటా అధికారి ఛార్లెస్ బోర్జెస్ వేధింపులు భరించలేక తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. డోగ్ అధికారులు కీలక సమాచారాన్ని ఓ క్లౌడ్ ఖాతాకు అప్‌లోడ్ చేశారని, ఇది పొరబాటున జరిగింది కాదని, దీనివల్ల 30 కోట్ల మందికిపైగా అమెరికన్ల సామాజిక భద్రతా డేటా ప్రమాదంలో పడిందని ఛార్లెస్ ఆరోపించారు.

మారణహోమం ఆపండి

- **వెనిస్ ఫిల్మ్ ఫెస్టివల్ వద్ద భారీ నిరసన ప్రదర్శన**

వెనిస్ (ఇటలీ) : గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణను నిరసిస్తూ వేలాదిమంది ప్రజలు శనివారం వెనిస్ చలనచిత్రోత్సవ వేదిక సమీపంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఇటలీ ఈశాన్య ప్రాంతంలోని వామపక్ష రాజకీయ గ్రూపులు ఈ నిరసన ప్రదర్శనకు నేతృత్వం వహించాయి. గాజాలో నెలకొన్న దుర్భర పరిస్థితులపై చలనచిత్ర పరిశ్రమ దృష్టి సారించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. చలన చిత్రోత్సవానికి హాలీవుడ్ పరిశ్రమలోని హేమాహేమీలు హాజరవుతుండగా ఆ వేదికకు కొన్ని కిలోమీటర్ల దూరంలో సాయంత్రం ప్రదర్శన ప్రారంభమైంది. 'మారణహోమాన్ని ఆపండి' అని రాసివున్న బ్యానర్లు చేబూని వారంతా ఉత్సవం జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. వెనిస్‌లో జరిగే చలనచిత్రోత్సవం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనది. ఇందులో ప్రదర్శించే చిత్రాలు తరచూ ఆస్కార్ అవార్డులకు పోటీ పడతాయి.

'వినోద పరిశ్రమ అనేక మందిని ఆకర్షిస్తుంది. కాబట్టి అందులోని వారు గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దాష్టీకాలను ఎండగట్టాలి' అని 31 సంవత్సరాల కంప్యూటర్ శాస్త్రవేత్త మార్కో సియోటోలా కోరారు. గాజాలో జరుగుతున్న దానిని ప్రతి ఒక్కరూ మారణహోమం అని చెప్పాల్సిన అవసరం లేదని, కానీ ఏదో ఒక వైఖరిని తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇది రాజకీయ పరిస్థితి కాదని, మానవ పరిస్థితి అని ఆయన తెలిపారు. గాజాలో ఏం జరుగుతుందో మనకు తెలుసునని, కానీ దానిని కొనసాగనివ్వడం మంచిది కాదని ఉపాధ్యాయుడు క్లౌడియా పొగ్గీ అభిప్రాయపడ్డారు. ప్రదర్శనలో భాగస్వాములైన వారందరూ పాలస్తీనాకు విముక్తి కల్పించాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

ఇజ్రాయిల్ దుర్మార్గాలపై చర్చించాలంటూ సినీ కళాకారుల బహిరంగ లేఖ

ఇజ్రాయిల్ చర్యలను ఖండించాలని, యుద్ధానికి వ్యతిరేకంగా గట్టిగా గళం విప్పాలని కోరుతూ రెండు వేల మందికి పైగా సినీ కళాకారులు ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. దీనిపై వీనస్ చలనచిత్రోత్సవంలో చర్చ జరగాలని వారు కోరుకుంటున్నారు. మేలో జరిగిన కేన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కూడా ఇలాంటి ప్రయత్నమే చేశారు.

'ఎడ్యుకేట్ గర్ల్స్'కు రామన్ మెగసేసే

అవార్డు సాధించిన తొలి భారత సంస్థ

విద్యార్థినులతో సంస్థ వ్యవస్థాపకురాలు సఫీనా హుస్సేన్

న్యూఢిల్లీ : ప్రతిష్టాత్మక రామన్ మెగసేసే అవార్డు - 2025ను భారత్‌కు చెందిన ఎన్‌జిఒ ఎడ్యుకేట్ గర్ల్స్ గెలుచుకుంది. ఈ అవార్డు సాధించిన తొలి భారత ఎన్‌జిఒగా నిలిచింది. ఈ విషయాన్ని రామన్ మెగసేసే అవార్డు ఫౌండేషన్ (ఆర్ఎంఎఎఫ్) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

మరో ఇద్దరికి కూడా...

పర్యావరణకు కృషి చేస్తున్న మాల్దీవులుకు చెందిన షాహినా అలీ, పేదలు, అణగారిన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న ఫిలిప్పీన్స్‌కు చెందిన ప్లావియానో ఆంటోనియో ఎల్ విల్లానుయేవాలకు కూడా ఈ ఏడాది రామన్ మెగసేసే అవార్డు లభించింది. 67వ రామన్ మెగసేసే అవార్డు ప్రదానోత్సవం నవంబర్ 7న మనీలాలోని మెట్రోపాలిటిన్ థియేటర్‌లో జరగనుంది. ఈ అవార్డు కింద పతకం, ప్రశంసాపత్రం, నగదు బహుమతిని అందుకుంటారు. ఈ అవార్డును అసాధారణమైన ధైర్యం, నిస్వార్థ సేవను ప్రదర్శించే ఆసియాకు చెందిన వ్యక్తులకు, సంస్థలకు ఇస్తారు. ఈ అవార్డును అసియా నోబెల్ బహుమతిగా భావిస్తుంటారు.

ఎడ్యుకేట్ గర్ల్స్ గురించి క్లుప్తంగా...

ఎడ్యుకేట్ గర్ల్స్‌ను 2007లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ గ్రాడ్యుయేట్ అయిన సఫీనా హుస్సేన్ రాజస్థాన్‌లో స్థాపించారు. ప్రస్తుతం దేశంలోని 30 వేలకు పైగా గ్రామాల్లో సేవలను అందిస్తోంది. 20 లక్షల మందికి ఈ సంస్థ విద్యను అందిస్తోంది. 2015లో ఈ సంస్థ డెవలప్‌మెంట్ ఇంపాక్ట్ బాండ్(డిఐబి)ను, ప్రగతి అనే ఓపెన్-స్కూలింగ్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. 15 నుంచి 29 ఏళ్ల వయసు కలిగిన యువతులు తమ విద్యను పూర్తి చేయడానికి, జీవితాంతం అవకాశాలను పొందేందుకు వీలు కల్పిస్తోంది. 300 మంది అభ్యాసకులతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ప్రస్తుతం 31,500 మందికి పైగా యువతులు ఉన్నారు.

భారత్‌కు చారిత్రాత్మక క్షణం: సఫీనా హుస్సేన్

ఎడ్యుకేట్ గర్ల్స్‌కు ఈ అవార్డు లభించడం భారత్‌కు ఒక చారిత్రాత్మక క్షణమని ఆ సంస్థ వ్యవస్థాపకురాలు సఫీనా హుస్సేన్ తెలిపారు. 'విద్య మానవ అభివృద్ధికి దోహదపడే అంశాల్లో ఒకటి.

విద్య ప్రతీ అమ్మాయి ప్రాథమిక, స్వాభావిక హక్కు. ఈ హక్కును అందుకోవడంలో సామాజిక, వ్యవస్థాగత అడ్డంకులను పరిష్కరించడానికి, బాలికలకు సమాన, అందుబాటులో విద్యను ప్రోత్సహించానికి సంస్థ పని చేస్తోంది' అని తెలిపారు.

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 యొక్క సబ్-సెక్షన్ (1) క్రింద)

శ్రీ డి.శ్రీధర్ రెడ్డి రుణదాతల హెచ్చరిక కోసం

	సంబంధిత వివరాలు	
1.	స్వతంత్ర/వ్యక్తిగత హామీదారు పేరు	**శ్రీ డి.శ్రీధర్ రెడ్డి, తండ్రి: వెంకటరామిరెడ్డి**
2.	స్వతంత్ర/వ్యక్తిగత హామీదారు చిరునామా	S-3, బంజారా స్ప్రింగ్స్, మృధుల నగర్, రోడ్డు నెం.10, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034
3.	(మధ్యంతర మారటోరియం ప్రారంభ తేదీ నుండి) ఐబిసి లోని సెక్షన్ 95 క్రింద చేసిన దివాలా తీర్మాన దరఖాస్తు తేది	29-08-2025
4.	వ్యక్తిగత హామీదారుకు వ్యతిరేకముగా దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభ ఉత్తర్వు వివరములు	మంగళగిరిలోని గౌరవప్రదమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఉత్తర్వు ప్రకారం CP(IB)/9/95/AMR/2024 Dated: 29/08/2025
5.	క్లెయిమ్‌లు దాఖలు చేయుటకు ఆఖరి తేది:	22-09-2025
6.	తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**మన్నవ దివాకర శర్మ,** రిజిస్టర్డ్ నెం. IBBI/IPA-001/IP-P01192/2018-2019/11917
7.	బోర్డు వద్ద నమోదైన విధముగా తీర్మాన నిపుణుల చిరునామా మరియు ఇ-మెయిల్	5-4-11, 2/3, బ్రాడీపేట, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. ఇ-మెయిల్: mdsarma2003@yahoo.com
8.	తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు కొరకు చిరునామా మరియు ఇ-మెయిల్	5-4-11, 2/3, బ్రాడీపేట, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. ఇ-మెయిల్: pgsreedharreddy@gmail.com
9.	సంబంధిత క్లెయిమ్ ఫారముల లభ్యత	ఫారం బి (రుణదాత ద్వారా రుజువుతో కూడిన క్లెయిమ్) https://www.ibbi.gov.in/home/downloads వెబ్‌లింక్ అందుబాటులో ఉంది

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా గౌరవనీయులైన జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ అమరావతి బెంచ్, వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించిందని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. **శ్రీ డి.శ్రీధర్ రెడ్డి, తండ్రి: వెంకటరామిరెడ్డి 29-08-2025**న ASR ఇంజినీరింగ్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (CIN: U45200AP2005PLC048258) కు విస్తరించిన వ్యక్తిగత హామీ కోసం కెనరా బ్యాంక్ దాఖలు చేసిన ఐబిసి 2016 యొక్క సెక్షన్ 95 గా పేర్కొన్నారు.
శ్రీ డి.శ్రీధర్ రెడ్డి, తండ్రి: వెంకటరామిరెడ్డి యొక్క క్రెడిటర్లు ఎంట్రీ నెం.8లో తెలిపిన చిరునామాలో రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు రుజువుతో తమ క్లెయిమ్‌లను **22-09-2025** న లేదా ఆలోగా దాఖలు చేయవలసిందిగా కోరబడుతున్నారు. క్రెడిటార్లు ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా అందజేయడం ద్వారా తమ క్లెయిములను దాఖలు చేయవచ్చును.
గమనిక: తప్పుడు సమాచారం లేదా అసంబద్ధ నిరూపణలతో దాఖలు చేసినచో క్లెయిములు ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్-2016 యొక్క ఏదైనా ఇతర వర్తించే చట్టాల ననుసరించి జరిమానాలు విధించబడును.

సం/- మన్నవ దివాకర శర్మ
తేది : 01-09-2025 కార్పొరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు కోసం రిజల్యూషన్ ప్రొఫెషనల్
ప్రదేశం : గుంటూరు Registration number: IBBI/IPA-001/IP-P01192/2018-2019/11917
AFA 31-12-2025 వరకు చెల్లుతుంది

ప్రతిపాదనల వద్దే ఆగిన 'బుడమేరు'

మొదటి పేజీ తరువాయి)

చేయాల్సివుందన్నారు. ఇందుకోసం రూ.1,500 కోట్లు ఖర్చు చేయాల్సివుంటుందన్నారు. అలాగే ఆక్రమణల తొలగింపు కూడా ప్రధానమైన అంశమన్నారు. బుడమేరు పరిసరాల్లో సుమారు 3,100 ఆక్రమణలున్నాయని, వీటిలో అత్యధికం నివాస సముదాయాలేనని తెలిపారు. వీటి తొలగించి పునరావసం కల్పించేందుకు ఒక్కో యూనిట్‌కు రూ.20 లక్షలు అవసరం అవుతాయని పేర్కొన్నారు. వీటితో పాటు ఎనికేపాడు అండర్ టన్నెల్ సామర్థ్యాన్ని కూడా పెంచాల్సివుందన్నారు. అయితే మొదట ఆక్రమణల జోలికి వెళ్లకుండానే..బుడమేరు డ్రెయిన్‌ను విస్తరింపజేసి పటిష్టం చేయడంపైనే తాము ప్రధానంగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.

పది రోజుల విలయం

సరిగ్గా ఏడాది క్రిందట సుమారు పది రోజులు ఒకవైపు బుడమేరు ముంపు, రెండోవైపు కృష్ణానదికి 11 లక్షల క్యూసెక్కుల వరద విజయవాడను ముంచెత్తాయి. సింగ్‌నగర్ ప్రాంతం నుండి డ్రెయిన్ల ద్వారా విజయవాడ వన్‌టౌన్ పంజాసెంటర్‌కు ముంపు చేరుకుంది. విజయవాడ చరిత్రలో కృష్ణానది నీరు భవానీపురం, పాలఫ్యాక్టరీ, నైజాంగేటు మీదుగా పంజా సెంటర్‌కు రావడం అదే తొలిసారి అని పెద్దలు చెబుతారు. ఈ విపత్తులో సుమారు మూడు లక్షల మంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం 2.76 లక్షల మంది ముంపులో ఉన్నారని ప్రకటించింది. 2,13,456 ఇళ్లు నీటమునిగాయనీ తెలిపింది. వందలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. పలువురు మరణించారు. ఖననానికి తీసుకెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో మొదటి అంతస్తు వరకూ నీరు చేరింది. ఇంట్లో నుండి ఒక్క వస్తువు కూడా బయటకు తెచ్చుకునే పరిస్థితి లేదు. రోజుల పసిబిడ్డను బతికించుకోవడానికి బాలింతగా ఉన్న భార్యను వదిలి భర్త ముంపు నుండి బయటకు రావాల్సి వచ్చింది. నందమూరినగర్, రాజరాజేశ్వరీపేట, జక్కంపూడి, పాయకాపురం, కండ్రిక, వాంబేకాలనీ, ఉడాకాలనీ, వన్‌టౌన్ పరిధిలో ఊర్మిలానగర్, కబేళా, భవానీపురం తదితర ప్రాంతాల్లో చాలాచోట్ల పది అడుగులకు మించి నీరు నిలిచిపోయింది. రాజరాజేశ్వరీపేటలో మొదటి అంతస్తు వరకూ నీరు చేరింది. వించిపేట, మహంతిపురం ముంపులో చిక్కుకున్నాయి.

భారీగా నష్టం

బుడమేరు ముంపు వల్ల రెండు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. సుమారు రూ.10 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక ఇచ్చింది. ముఖ్యంగా బుడమేరు సామర్థ్యానికి తగిన విధంగా డైవర్షన్ ఛానల్ గట్లు బలోపేతం చేయలేదని, రెగ్యులేటర్ నుండి రామకృష్ణాపురం దగ్గర ఛానలైజ్ అయ్యే వరకూ మధ్యలో ఉన్న ప్రవాహ ప్రాంతాన్ని ఆక్రమించేశారని, దిగువన కొల్లేరులో చెరువులు నీటి ప్రవాహాన్ని అడ్డుకున్నాయని అప్పట్లో ప్రభుత్వాధినేతలు తెలిపారు. ఎనికేపాడు యుటితోనూ ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు. ఇవన్నీ సమస్య ఉత్పన్నమయిన తరువాత చేసిన సర్వేలు, నివేదికలు. కాని పరిష్కారాలు చెప్పడం వరకే వుంది తప్ప ఆచరణకు మాత్రం నోచుకోలేదు.

భయపెడుతున్న గోదావరి

(మొదటి పేజీ తరువాయి)

చూడలేదని, నిత్యావసరాలు అందించలేదని వీరాయిగూడెం గ్రామానికి చెందిన కంగాల గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. చింతూరు వద్ద శబరి నీటిమట్టం 39.74 అడుగులు ఉంది. ఈ మండలంలోని సూటూరు - ముకునూరు, చింతూరు-చుట్టూరు, నిమ్మలగూడెం-కొయగురు రోడ్లు నీట మునిగాయి. విఆర్.పురం మండలం శ్రీరామగిరి, చొక్కనపల్లి ముంపు బాధితులను సిపిఎం నాయకులు పరామర్శించి, వారి కష్టాలను తెలుసుకున్నారు.

ధవళేశ్వరం వద్ద కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద కూడా నెమ్మదిగా నీటిమట్టం పెరుగుతోంది. ఆదివారం రాత్రి ఎనిమిది గంటలకు 12.90 అడుగుల నీటిమట్టం నమోదైంది. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. బ్యారేజీ 175 గేట్లను పైకిలేపి 11,48,905 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. గోదావరి ఉధృతితో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో కాజ్‌వే నీట మునిగింది. వరద ప్రవాహం పెరగడంతో సఖినేటిపల్లి-నరసాపురం మధ్య బోటు, పంటు ప్రయాణాలను అధికారులు నిలిపేశారు.

పంటలు నీట మునక

ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో వరద పెరుగుతోంది. వేలేరుపాడు మండలంలో రుద్రంకోట, తాట్కూరుగొమ్ము, రేపాకగొమ్ము, కన్నాయిగుట్ట తదితర గ్రామాల్లో వరి, పత్తి చేలు నీట మునగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుద్రంకోట నుంచి రేపాకగొమ్ము, వేలేరుపాడు నుంచి కోయిదా వెళ్లే మార్గంలో కాజ్‌వేలు మునగడంతో రాకపోకలు స్తంభించాయి. ఎద్దువాగు కాజ్‌వే మునగడంతో కొత్తూరు, బోళ్లపల్లి, నాళ్లవరం, ఎడవల్లి, చిగురుమామిడి, కోయిదా, కట్కూరు తదితర 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసరమైన వారు బోట్లపై రాకపోకలు సాగిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లోని ప్రాజెక్టుల్లో సామర్థ్యానికి మించి ఉన్న నీటిని వదులుతుండటంతో గోదావరికి మరో రెండు రోజులపాటు వరద ఉధృతి కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు.

ముంపు బారిన లంక గ్రామాలు

పశ్చిమగోదావరి జిల్లాలో వశిష్ట గోదావరికి వరద తాకిడి మరింత పెరిగింది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి పెద్ద ఎత్తున వరద నీరు సముద్రంలోకి వదులుతుండటంతో వశిష్ట గోదావరి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. లంక గ్రామాల్లోని పంటలు నీట మునిగాయి. ఆచంట మండలంలో పుచ్చలంక, నకిడిలంక, రాయిలంకలు ముంపు బారిన పడ్డాయి. అయోధ్య లంకలో పల్లపు ప్రాంతాల్లోకి వరద నీరు చేరుతోంది. యలమంచిలి మండలంలోని లంక గ్రామాలైన కనకాయలంక, పెదలంక, బాడవ, యలమంచిలి లంక, లక్ష్మీపాలెం, గంగడపాలెం, అబ్బిరాజుపాలెం, దొడ్డిపట్ల, బూరుగుపల్లి, కంచుస్తంభంపాలెం గ్రామాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 యొక్క సబ్-సెక్షన్ (1) క్రింద)

శ్రీ డి.వెంకట రామిరెడ్డి రుణదాతల హెచ్చరిక కోసం

	సంబంధిత వివరాలు	
1.	స్వతంత్ర/వ్యక్తిగత హామీదారు పేరు	**శ్రీ డి.వెంకటరామిరెడ్డి, తండ్రి: వెంకట్ రెడ్డి**
2.	స్వతంత్ర/వ్యక్తిగత హామీదారు చిరునామా	ఫ్లాట్ నెం.27, విద్యుత్ నగర్, న్యూ టౌన్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515004
3.	(మధ్యంతర మారటోరియం ప్రారంభ తేదీ నుండి) ఐబిసి లోని సెక్షన్ 95 క్రింద చేసిన దివాలా తీర్మాన దరఖాస్తు తేది	29-08-2025
4.	వ్యక్తిగత హామీదారుకు వ్యతిరేకముగా దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభ ఉత్తర్వు వివరములు	మంగళగిరిలోని గౌరవప్రదమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఉత్తర్వు ప్రకారం CP(IB)/7/95/AMR/2024 Dated: 29/08/2025
5.	క్లెయిమ్‌లు దాఖలు చేయుటకు ఆఖరి తేది:	22-09-2025
6.	తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**మన్నవ దివాకర శర్మ,** రిజిస్టర్డ్ నెం. IBBI/IPA-001/IP-P01192/2018-2019/11917
7.	బోర్డు వద్ద నమోదైన విధముగా తీర్మాన నిపుణుల చిరునామా మరియు ఇ-మెయిల్	5-4-11, 2/3, బ్రాడీపేట, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. ఇ-మెయిల్: mdsarma2003@yahoo.com
8.	తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు కొరకు చిరునామా మరియు ఇ-మెయిల్	5-4-11, 2/3, బ్రాడీపేట, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. ఇ-మెయిల్: pgvenkataramireddy@gmail.com
9.	సంబంధిత క్లెయిమ్ ఫారముల లభ్యత	ఫారం బి (రుణదాత ద్వారా రుజువుతో కూడిన క్లెయిమ్) https://www.ibbi.gov.in/home/downloads వెబ్‌లింక్ అందుబాటులో ఉంది

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా గౌరవనీయులైన జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ అమరావతి బెంచ్, వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించిందని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. **శ్రీ డి.వెంకటరామిరెడ్డి, తండ్రి: వెంకట్ రెడ్డి 29-08-2025**న ASR **ఇంజినీరింగ్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (CIN: U45200AP2005PLC048258)** కు విస్తరించిన వ్యక్తిగత హామీ కోసం కెనరా బ్యాంక్ దాఖలు చేసిన ఐబిసి 2016 యొక్క సెక్షన్ 95 గా పేర్కొన్నారు.
శ్రీ డి.వెంకటరామిరెడ్డి, తండ్రి: వెంకట్ రెడ్డి యొక్క క్రెడిటర్లు ఎంట్రీ నెం.8లో తెలిపిన చిరునామాలో రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు రుజువుతో తమ క్లెయిమ్‌లను **22-09-2025** న లేదా ఆలోగా దాఖలు చేయవలసిందిగా కోరబడుతున్నారు. క్రెడిటార్లు ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా అందజేయడం ద్వారా తమ క్లెయిములను దాఖలు చేయవచ్చును.
గమనిక: తప్పుడు సమాచారం లేదా అసంబద్ధ నిరూపణలతో దాఖలు చేసినచో క్లెయిములు ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్-2016 యొక్క ఏదైనా ఇతర వర్తించే చట్టాల ననుసరించి జరిమానాలు విధించబడును.

సం/- మన్నవ దివాకర శర్మ
తేది : 01-09-2025 కార్పొరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు కోసం రిజల్యూషన్ ప్రొఫెషనల్
ప్రదేశం : గుంటూరు Registration number: IBBI/IPA-001/IP-P01192/2018-2019/11917
AFA 31-12-2025 వరకు చెల్లుతుంది

జీవన సారథం

ఏమీ లేనప్పుడు ఓపిక,
అన్నీ ఉన్నప్పుడు ప్రవర్తన..
మనిషి వ్యక్తిత్వాన్ని
పెంచుతాయి.

మీ కోసం

పప్పులు, రవ్వ ముక్కిపోకుండా
ఉండాలంటే
వాటిని దోరగా వేయించి
చల్లారాక డబ్బాల్లో నిల్వ
చేసుకోవాలి.

JEEVANA జీవన the family

చిలుకమ్మ

అనగనగా అడవిలోనా
అందమైన చిలకమ్మ
ముక్కేమో ఎర్రనా
మేనేమో పచ్చనా

ఆహారము కోసమై
ఆత్రంగా బయలుదేరె

దారిలోన ఉడుతమ్మ
వాగులోన మునిగెనమ్మ

అది చూసిన చిలకమ్మ
కంగారూ పడెనమ్మ

ఉడుతమ్మకు ఆపదని
మదిలోనే తలచినది

చుట్టూరా చూసినది
వాగు చెంత వాలినది

చిటారు కొమ్మనొకటి
వాలుగా వేసింది

వాగులోని ఉడుతమ్మ
ఒడ్డు అంచుకు చేరెను

ఉడుతమ్మ బయటపడగా
ఆనందంతో మురిసెను

చిలకమ్మకు కృతజ్ఞతలు
మనసారా తెలిపెను

చిలుకమ్మా తోడ కలిసి
చిందులేస్తూ తిరిగెను

- ముక్కామల
జానకీరామ్,
నల్లగొండ.

సీతాకోక చిలుక

సీతాకోకచిలుకను నేను
రంగు రంగుల రాణిని నేను
చెంగు చెంగున ఎగురుతా నేను
పువ్వులపై వాలుతాను నేను
గడ్డి నేలలు, చిత్తడి భూములే నా ఇల్లు
తోటలెన్నో తిరిగి తిరిగివచ్చా నేను
చాల దూరం వలసపోయా నేను
సుందర ప్రదేశాలెన్నో చూశా నేను
ప్రకృతిలో భాగము నేను
అందమైన సీతాకోకచిలుకను నేను
స్వేచ్ఛగా తిరుగుతాను నేను
సంతోషాన్ని పంచుతాను నేను
నన్ను పట్టి చంపకండి మీరు

- అస్మిన్,
ఇంటర్మీడియట్,
జగదేవ్ పేట, జగిత్యాల జిల్లా.

నేను గీసిన బొమ్మ

నిమ్మ. చాణుక్య,
జెడ్‌పిహెచ్ స్కూలు,
లావేరు మండలం,
శ్రీకాకుళం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బహుముఖ నైపుణ్యంతో బోధిస్తారు ...

'చీమను చూసి క్రమశిక్షణ... భూమిని చూసి ఓర్పు... చెట్టును చూసి ఎదుగుదల... ఉపాధ్యాయుడిని చూసి సుగుణాలు నేర్చుకో...' అని అంటారు పెద్దలు. ఇది అక్షరాల నిజం చేస్తున్నారామె. విద్యార్థి కేంద్రంగా బోధన జరిపిస్తూ, తరగతి గదిలో ఎంతమంది ఉంటే అంతమందీ ఉత్తీర్ణత సాధించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారామె. డ్రాపౌట్స్ లేకుండా పాటుపడుతూ, బాలికా విద్యకు నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో ఆల్‌రౌండ్ అభివృద్ధి జరగాల్సిందేనంటూ ప్రధానోపాధ్యాయురాలిగా ఆమె అందుకవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నారు. చదువే కాదు.. సంస్కారం, సమాజం పట్ల బాధ్యత, ఆరోగ్యం, పర్యావరణం, ప్రాపంచిక విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూ బాలికలు ఉన్నత విద్యకు వెళ్లేలా నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. ఆమె మాదాబత్తుల తిరుమల శ్రీదేవి. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2025కు ఎంపికైన ఆమె సెప్టెంబర్ 5న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోబోతున్నారు.



విశాఖపట్టణం జిల్లా భీమిలి మండలం భీమునిపట్నంలోని పండిత నెహ్రూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఆమె పుట్టింది మండల కేంద్రమైన తగరపువలసలో. ఒకటి నుంచి పదో తరగతి వరకూ భీమునిపట్నంలోనూ, బిఎస్సీ హోం సైన్స్ (రూరల్)ను ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనూ, బిఇడి, మాస్టర్ డిగ్రీని ఆంధ్రా యూనివర్శిటీలో పూర్తిచేశారు. 2001 డిఎస్సీ ద్వారా ఫిబ్రవరి 23, 2001న స్కూల్ అసిస్టెంట్ (బయాలజీ)గా విశాఖపట్టణంలోని ఎంవిడిఎం హైస్కూల్‌లో విధుల్లో చేరారు. అక్కడి నుంచి బదిలీపై విశాఖపట్టణంలోని కెడిపిఎం హైస్కూలుకు 2022 డిసెంబర్ 22న వచ్చారు. అనంతరం అక్కడే ప్రధానోపాధ్యాయురాలిగా ఉద్యోగోన్నతి పొందారు. ప్రస్తుతం భీమునిపట్నం పండిత నెహ్రూ జివిఎంసి హైస్కూలులో పనిచేస్తున్నారు.

జాయ్‌ఫుల్ లెర్నింగ్...

సైన్స్ టీచర్‌గా పనిచేసిన ప్రతి పాఠశాలలోనూ జాయ్‌ఫుల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. విద్యార్థులతో సన్నిహితంగా మెలుగుతూ టీచరుగానే కాకుండా శ్రేయోభిలాషిలా మెలుగుతారు. పాఠ్య, పాఠ్యేతర అంశాలను బోధనోపకరణాలతో బోధిస్తారు. పాఠం చెప్పటమే కాకుండా సందేహాల నివృత్తికి ప్రతిఒక్కరికీ అవకాశం ఇస్తారు. చదువులో వెనుకబడిన వారిని అలానే వదిలేయకుండా తన తరగతి గదిలో ఉన్న వారంతా తనకు సమానమే అనే భావనతో మెలుగుతారు. తద్వారా పిల్లలకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉంటోంది. సందేహాలను నివృత్తి చేసుకోవటానికి, ప్రశ్నలు అడగటానికి, ఎలాంటి సందేహాన్నైనా చెప్పటానికి ప్రాధాన్యత ఇస్తారు. అందరూ బృంద చర్చల్లోనూ, విడిగానూ ఎంతో సంతోషణాత్మకంగా పాల్గొంటుంటారు.

బోధనంతా టెక్నాలజీతోనే...

ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టిల గైడ్‌లెన్స్‌కు అనుగుణంగా ఐసిటి పద్ధతిలో విద్యాబోధనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. తను పనిచేసే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు హోం వర్కులను టీచర్లకు ఈ మెయిల్ ద్వారా పంపుతారు. పరీక్షలు ఆన్‌లైన్‌లో రాస్తారు. తోటి విద్యార్థులతో సమాచారం ఇచ్చి పుచ్చుకోవాలన్నా ఇంటర్నెట్ ద్వారానే చేస్తారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లతో ఇది సాధ్యమయ్యేలా ఆమె కృషిచేస్తున్నారు. ఒత్తిడిలేని విద్యాబోధనకు 'జాయ్ ఫుల్ లెర్నింగ్'ను ప్రోత్సహిస్తున్నారు.

ఆదర్శప్రాయం

దేశంలోని పలు స్మార్ట్ సిటీల నుంచి సిటీ కమిషనర్లు, పలు కంపెనీల సిఇఒలు ఈ పాఠశాలలో జరుగుతున్న ఇ-తరగతులను వచ్చి స్వయంగా పరిశీలించి వెళ్లారు. ఇంటర్నెట్ వినియోగం ద్వారా డాక్యుమెంటరీ రూపకల్పన చేసి దానిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోధనలు చేస్తున్నారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ దినోత్సవాలు, ఇతర జాతీయ నాయకుల వర్ధంతి, జయంతుల కార్యక్రమాలకు ఐఎఎస్ అధికారులను ఆహ్వానిస్తూ సందేశాలు ఇచ్చేలా చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణలోనూ ...

అడవులను నరకటం ఆపేయాలనీ, ప్లాస్టిక్ వాడకం వద్దనీ, జ్యూట్ బ్యాగులు మేలంటూ పలు అవగాహనా ర్యాలీలు సైతం నిర్వహించారు. పర్యావరణానికి విఘాతం కల్గించే జల, వాయి కాలుష్యాలు-వాటి తీవ్ర పరిణామాలను తెలియజేసేలా తమ పాఠశాల ఆధ్వర్యంలో గతంలో విశాఖ పట్టణంలోని బీచ్‌రోడ్డులో మూడురోజుల పాటు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు అంశాలు, నమూనాలు, చార్టులను వేలాది మంది నగర ప్రజలు తిలకించి విద్యార్థుల విజ్ఞానాన్ని అభినందించారు. ఇవేకాకుండా ఉష్ణతాపానికి కారణాలు, అకాల వరదలు, వర్షాలు, తుఫాన్లు, వడగాల్పులకు కారణాలను తెలియజేస్తూ రూపొందించిన చార్టులు కూడా ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భవిష్యత్తు తరాలు ఎదుర్కొనబోయే ఉపద్రవాల గురించి విద్యార్థులు తెలియజేసిన అంశాలు ఆలోచింపజేసేలా ఉన్నాయని అభినందించారు.

వ్యర్థాలతో బుల్లిరోబోలు

ఇళ్లల్లో నిరుపయోగంగా ఉంటే చిన్నపాటి ఆడుకునే కార్లు, వాచ్‌లలోని బ్యాటరీలు, ఇతర ఇనుప పనిముట్లు ఉపయోగించి ఉపాధ్యాయుని శ్రీదేవి ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో పిల్లలు తయారుచేసిన చిట్టిరోబోలు కూడా బాగా ఆకట్టుకుంటున్నాయి. బుడి బుడి అడుగులతో రోబో నడుస్తుండటంతోపాటుగా హలో హలో అంటూ చేస్తున్న పిలుపులు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

అవార్డులు

- జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు (స్కూల్ ఎడ్యుకేషన్)
- రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు (సావిత్రీభాయిపూలే- రాష్ట్రప్రభుత్వం ద్వారా)
- రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుని అవార్డు (స్కూల్ ఎడ్యుకేషన్)
- గ్లోబల్ ఎస్‌డిజి గ్లోబల్ ఉమెన్ ఐకానిక్ అవార్డు (ఐఇఎల్‌టిఎ ఇండియా)
- ఎక్సెంప్లరీ చేంజ్ మేకర్ అవార్డు -జివిఎంసి
- మెరిటోరియస్ అవార్డు (నూరుశాతం ఫలితాల సాధనకు)

- యడవల్లి శ్రీనివాసరావు

సమాజ హితం కోరుతూ...

పర్యావరణ పరిరక్షణలో భాగంగా అడవులు, చెట్లను కాపాడాలని పలు ఆర్టికల్స్, కవితలు రాశా. అనాథాశ్రమాల్లోని పిల్లలకు అల్పాహారం, పుస్తకాలు వంటివి పంపిణీ చేస్తున్నాం. బాలిక విద్య ఆవశ్యకతను తల్లిదండ్రులు గుర్తించేలా అవగాహనా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. క్యాన్సర్‌పై అవగాహనా ర్యాలీలు, పింక్ రన్‌లను నిర్వహించాం. డాక్టర్లతో ఆరోగ్యం, ఆహారం, యోగాపై అవగాహనతో పాటుగా లైఫ్‌స్కిల్స్ నేర్పిస్తున్నాం. ఆలిండియా రేడియోలో పోషకాహార విషయాలపై తరచుగా ప్రసంగాలు ఇస్తున్నా. మహిళలు, కౌమార దశలోని బాలికలు, యువతులు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా సందేశాలు ఇచ్చా. స్వచ్ఛంద సంస్థలతో కలిసి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.

- మాదాబత్తుల తిరుమల శ్రీదేవి
ప్రధానోపాధ్యాయురాలు, పండిత నెహ్రూ జివిఎంసి హైస్కూలు, భీమునిపట్నం

థియేటర్లు కళకళలాడేనా?

గతేడాది లాగానే ఈ ఏడాది కూడా పెద్ద సినిమాలు సందడి తక్కువగా ఉంది. భారీ బడ్జెట్లు.. పెద్ద హీరోల సినిమాలు చాలా తక్కువగానే వచ్చాయి. సంక్రాంతికి వచ్చిన సినిమాల్లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఫ్యామిలీ ఆడియన్సును బాగా ఆకట్టుకుంది. క్లాస్, మాస్ ప్రేక్షకులు 'డాకు మహారాజ్'ను ఆదరించారు. గేమ్‌ఛేంజర్ బాక్సాఫీసు వద్ద బోల్తాకొట్టింది. ఆ తర్వాత వచ్చిన 'తండేల్' రికార్డు విజయాన్ని సొంతం చేసుకుంది. 'హిట్' సిరీస్‌లో హిట్ 3 కూడా ఆకట్టుకుంది. పవన్‌కళ్యాణ్ సినిమా 'హరి హర వీరమల్లు'లో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆగస్టులో తారక్, హృతిక్‌రోషన్ నటించిన వార్ 2, రజనీకాంత్ నటించిన 'కూలీ' సినిమాలు ప్రేక్షకాదరణ పొందాయి. ఇప్పటివరకూ చూస్తే మొత్తంగా ఐదారు సినిమాలకు మినహా మిగతా కాలమంతా థియేటర్లు వెలవెలబోయాయి.

టాలీవుడ్‌లో ఆగస్టు 4 నుంచి 21 వరకూ వేతన ఒప్పందం కోసం కార్మికులు బంద్ పాటించిన విషయం తెలిసిందే. 19 రోజుల పోరాటానికి 30 శాతానికిగాను 22.5 శాతం అగ్రిమెంట్‌ను పొందారు. 22 నుంచి షూటింగ్‌లు యధాతథంగా కొనసాగుతున్నాయి. వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న సినిమాలను రాబోయే దసరా, దీపావళి, క్రిస్మస్, వచ్చే సంక్రాంతిని దృష్టిలో పెట్టుకుని శరవేగంగా పూర్తి చేసేందుకు కృషిచేస్తున్నారు. కార్మికులు కూడా వేతనాలు పెరిగిన సంతోషంతో మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నారు.

దేశంలో మొత్తం మొత్తం 6,877 థియేటర్లు ఉండగా ఆంధ్రాలో అత్యధికంగా 1097, తమిళనాడులో 943, కర్నాటకలో 719, మహారాష్ట్రలో 703, తెలంగాణాలో 485 థియేటర్లు ఉన్నాయి. హిందీ తర్వాత తెలుగు సినిమాలే ఎక్కువ ఆదాయాన్ని పొందుతున్నాయి.

తెలుగు తర్వాత తమిళనాడు చిత్ర పరిశ్రమ ఉంది. పాన్ ఇండియా తరహాలో సినిమాలు తీస్తుండటంతో అవి ఎక్కడైనా థియేటర్లలో విడుదల చేసుకునే అవకాశాలున్నాయి. అందుకే అనేక భాషా సినిమాలను డబ్బింగ్ చేసి ప్రాంతీయ భాషల్లో విడుదల చేస్తున్నారు. ఇలా చూస్తే గతేడాది చాలావరకూ డబ్బింగ్ సినిమాలు తెలుగులో విరివిగా వచ్చాయి.

పవన్ కోసం బాలయ్య త్యాగం

ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). పవన్ రాజకీయంగా బిజీగా ఉండడంతో ఈ సినిమా చిత్రీకరణ కూడా వాయిదా పడుతూ వచ్చి ఇటీవలే ముగిసింది. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందింది. పవన్‌కు జోడీగా ప్రియాంకా మోహన్ నటించారు. ప్రతినాయకుడిగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ కనపడనున్నారు. దసరా కానుకగా ఈ చిత్రం ఈనెల 25న విడుదల కానుంది. ఈమేరకు 'ఫైరింగ్ వరల్డ్ 25 సెప్టెంబరు 25' అంటూ చిత్ర యూనిట్ ఓ పోస్టర్ విడుదల చేసింది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, సాంగ్స్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి. పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' సినిమా ఫ్లాప్ మూవీగా నిలిచింది. దసరాకు పవన్ 'ఓజీ', బాలకృష్ణ 'అఖండ-2' సినిమాలు మొదట్లో పోటీ పడ్డాయి. ఆ తర్వాత బాలకృష్ణ సినిమాను వాయిదా వేస్తూ చిత్ర నిర్మాణ సంస్థ 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రకటించింది. మరింత విఎఫ్‌ఎక్స్, రీ రికార్డింగ్ మెరుగులు దిద్దేందుకే మరింత సమయం అవసరమని పేర్కొన్నా పవన్ కోసమే ఇలా చేశారనేది ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. 'హరిహర వీరమల్లు' సినిమాతో డిజాస్టర్‌ను ఎదుర్కొన్న పవన్ 'ఓజీ'పైనే ఆశలు పెంచుకున్నారు. బాలకృష్ణ-బోయపాటి కాంబోలో వచ్చిన 'అఖండ' 2021లో బాక్సాఫీసును షేక్ చేసింది. ఈ మూవీకి సీక్వెల్‌గా అఖండ-2ను తెరకెక్కించటంతో భారీగా అంచనాలున్నాయి. అందుకే పవన్ కోరిక మేరకు బాలకృష్ణ సినిమాను చిత్ర యూనిట్ వాయిదా వేసిందనే ఊహాగానాలు వస్తున్నాయి. 'ఓజీ', 'అఖండ 2' సినిమాలు ఒకే రోజు విడుదల అవుతాయని మొదట్లో ఆయా చిత్రాల నిర్మాతలు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా 'అఖండ-2' వాయిదాతో 'ఓజీ' చిత్ర యూనిట్ సంతోషంగా ఉంది. అఖండ- 2 చిత్రాన్ని బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని, 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. బాలకృష్ణకు జోడీగా సంయుక్త నటించారు.

వీఎఫ్ఎక్స్ వర్క్‌లో పెద్ద సినిమాలు

అగ్రతారల సినిమాలు విడుదలయ్యాయంటే... ఒకట్రెండు వారాలపాటు బాక్సాఫీస్ వద్ద హవా కొనసాగుతోంది. ఆ తర్వాత కానీ కొత్త సినిమాలు విడుదలకు ముందుకు రావు. బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో చిరంజీవి నటించిన 'విశ్వంభర' చిత్రం వచ్చే సంక్రాంతికి వస్తుందని భావించినా వేసవిలో ఏప్రిల్‌కి వాయిదా పడింది. 2.30 గంటల సినిమాలో సుమారు రెండు గంటల వరకూ గ్రాఫిక్స్ ఉంటాయని సమాచారం. చిరంజీవి కథానాయకుడిగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా పేర్గాంచిన అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న 'మన శంకర వరప్రసాద్' (పండక్కి వస్తున్నాడు-సబ్‌టైటిల్) సినిమా వచ్చే సంక్రాంతికి విడుదల కానుంది. అఖండ -2 సినిమా సంక్రాంతి బరిలో నిలిచే అవకాశం ఉంది. విఎఫ్‌ఎక్స్, రీ రికార్డింగ్ పనులతోపాటుగా మొత్తం పోస్ట్ ప్రొడక్షన్స్ పనుల కోసమే ఈ సినిమాను వాయిదా వేసినట్లుగా నిర్మాతలు ప్రకటించారు. సంక్రాంతి బరిలో మొదటి నుంచి రేసులో ఉన్న సినిమా ప్రభాస్ నటించిన 'దిరాజాసాబ్'. ఈ ఫ్యాంటసీ హారర్ కామెడీ యాక్షన్ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, నిధీ అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలు. జనవరి 9న విడుదల చేస్తామని నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఇప్పటికే ప్రకటించారు. ఇంకా రవితేజ 'మాస్ జాతర', రామ్‌చరణ్ 'పెద్ది', పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమాలు షూటింగ్‌లో ఉన్నాయి. తేజ సజ్జా 'మిరాయ్' రష్మికా మందన్నా 'గర్ల్‌ఫ్రెండ్', సినిమా ఈనెల ఐదో తేదీన విడుదల కానున్నాయి.

హాకీలో ఇండియా ముందంజ

3-2తో జపాన్‌పై గెలుపు

రాజ్‌గిర్ (బిహార్) : ఆసియా కప్ హాకీలో టీమ్ ఇండియా సూపర్-4 దశకు చేరుకుంది. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. రెండో మ్యాచ్‌లో జపాన్‌పై 3-2తో మెరుపు విజయం సాధించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు సార్లు గోల్స్ కొట్టగా.. మన్‌దీప్ సింగ్ నాల్గో నిమిషంలోనే గోల్‌తో ఖాతా తెరిచాడు. పెనాల్టీ కార్నర్‌లను హర్మన్‌ప్రీత్ సింగ్ చక్కగా సద్వినియోగం చేసుకున్నాడు. కవాబె జపాన్ తరపున రెండు గోల్స్ కొట్టినా..ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. రెండు మ్యాచుల్లో రెండు విజయాలు సాధించిన ఆరు పాయింట్లు ఖాతాలో వేసుకున్న భారత్ గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచింది. గ్రూప్‌లో టాప్-2లో నిలిచిన జట్లు మాత్రమే సూపర్4 దశకు అర్హత సాధిస్తాయి. గ్రూప్ దశ ఆఖరు మ్యాచ్‌లో నేడు కజకిస్తాన్‌తో భారత్ తలపడనుంది.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు 24 మంది ఎంపిక

హైదరాబాద్ : జాతీయ క్యాడెట్ అండర్-17 ఫెన్సింగ్ పోటీలకు తెలంగాణ నుంచి 24 మంది ఫెన్సర్లు ఎంపికయ్యారు. బాచుపల్లిలోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ క్యాంప్‌లో నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్‌లో 88 మంది ఫెన్సర్లు పోటీపడ్డారు. ట్రయల్స్‌లో ఎంపికైన 24 మంది ఫెన్సర్లు ఈ నెల 8 నుంచి 13 వరకు ఉత్తరాఖండ్‌లో జరుగనున్న జాతీయ పోటీల్లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించనున్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన ఫెన్సర్లను మమత వైద్య సంస్థ అధికారి ప్రణీత్ రెడ్డి, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ ధీరజ్ రెడ్డి, రాష్ట్ర ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు సందీప్ జాదవ్ అభినందించారు.

యమగూచికి టైటిల్

ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్

పారిస్ (ఫ్రాన్స్) : 2021, 2022లో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన జపాన్ షట్లర్ అకానె యమగూచి 2025 వరల్డ్ టైటిల్‌తో ముచ్చటగా మూడోసారి చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో చెన్ యుఫెయ్ (చైనా)పై 21-9, 21-13తో యయగూచి ఏకపక్ష విజయం సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మలేషియా జోడీ చెన్, వీ విజేతలుగా నిలిచారు.

ఫిట్‌నెస్ ఉద్యమంలా 'సైక్లింగ్'

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

సైక్లింగ్ ర్యాలీ ఆరంభిస్తూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి శ్రీహరి, చైర్మెన్ శివసేనా

ప్రజాశక్తి - హైదరాబాద్ :

ఆరోగ్యవంతమైన సమాజం కోసం 'సైక్లింగ్ ఆన్ సండేస్' కార్యక్రమాన్ని ఫిట్‌నెస్ ఉద్యమంలా నిర్వహించాలని, ఆరోగ్యం కోసం ప్రతి రోజు అర గంట కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సైక్లింగ్ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ చైర్మెన్ శివసేనా రెడ్డితో కలిసి జిష్ణుదేవ్ వర్మ సైక్లింగ్ ర్యాలీని జెండా ఊపి ఆరంభించారు. గచ్చిబౌలి స్టేడియ నుంచి కేబుల్ బ్రిడ్జ్ వరకు ఉత్సాహంగా సాగిన సైక్లింగ్ ర్యాలీలో సుమారు 1000 మంది సైక్లిస్టులు పాల్గొన్నారు. తెలంగాణ క్రీడాకారులు సాధించిన విజయాలు, స్పోర్ట్స్ అథారిటీ ప్రగతిని సూచించే 'స్పోర్ట్స్ పల్స్' మాస పత్రికను ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68